ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ శనివారం, 18 మే 2024 సంపుటి: 17 సంచిక: 67 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:52 AM , సూర్యాస్తమయం : 06:39 PM.దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

ప్రతిపక్ష నేతల ప్రసంగాల్లో అభ్యంతరకర పదాలు

ఎన్నికల ప్రసంగం నుంచి తొలగించిన ప్రసారభారతి

న్యూఢిల్లీ,మే17: ప్రతిపక్ష నేతల ప్రసంగాల్లోని పదాలను దూరదర్శన్, ఆకాశవాణిలు తొలగించాయి. సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు జి.దేవరాజన్ ప్రసంగాల్లోని కొన్ని పదాలను ఇవి తొలగించాయి. మిగతా 2లో..

ఎమ్మెల్సీ దండె విఠల్‌కు ఊరట

హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ,మే17: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దండె విఠల్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఎమ్మెల్సీగా ఆయన ఎన్నికల చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అత్యున్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను జులైకి వాయిదా వేసింది. ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున 2022లో మిగతా 2లో..

నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

ఆగస్ట్ 15లోపు రైతుల రుణమాఫీ ..

రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా కార్యాచరణ

రుణమాఫీ, విభజన అంశాలపై చర్చ

సచివాలయంలో సిఎం రేవంత్ అధ్యక్షతన సమావేశం

హైదరాబాద్,మే17: కొద్ది రోజుల విరామం తరవాత తెలంగాణ మంత్రి వర్గం శనివారం సమావేశం అవుతోంది. పార్లమెంట్ ఎన్నిక లనేపథ్యంలో ప్రభుత్వ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. కోడ్ కారణంగా ఏ పనీ చేయలేక పోయారు. ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు సిఎం రేవంత్, మంత్రులు సచివాలయం నుంచి తమ విధులను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో శనివారం రాష్ట్ర కేబినేట్ సమావేశం జరుగనుంది. ఇందులో ప్రధానంగా రైతుల రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. రాష్ట్ర పునర్విభజన జరిగి పదేండ్లు పూర్తి కానుండటంతో పునర్విభజన చట్టానికి సంబంధించి పెండింగ్‌లో మిగతా 2లో..

మేం హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నాం

ఇండియా కూటమి బలహీనతే మా బలం

రామాలయాన్ని బుల్‌డోజర్లతో కూలుస్తామంటున్నారు

అలాంటి వారికి ఓటర్లు బుద్ధిచెప్పాలి

బుల్‌డోజర్ల ఉపయోగం యోగి నుంచి తెలుసుకోవాలి

యూపి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

లక్నో,మే17: రాయబరేలి ప్రజలు ప్రధానిని ఎన్నుకుంటారంటూ కాంగ్రెస్ నేత ఒకరు చెప్పడాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం 'హ్యాట్రిక్' సాధించి తీరుతుందని అన్నారు.
ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారని అన్నారు. 'ఇండియా' కూటమి నేతలు ఒక్కొక్కరే జారుకుంటున్నారని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ రాజకుమారుడు అఖిలేష్ యాదవ్ ఒక కొత్త ఆంటీ (మమతా బెనర్జీ) మిగతా 2లో..

ఈడే స్వాధీనం చేసుకున్న డబ్బుపై మోడీ కీలక వ్యాఖ్యలు

పేదలకు పంచేలా ఆలోచన చేస్తున్నామని వెల్లడి

న్యూఢిల్లీ,మే17: దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం ఏడు దశల్లో పోలింగ్ జరగనుండగా.. ఇప్పటి వరకు నాలుగు మిగతా 2లో..

అంతర్జాతీయ స్థాయికి కోహెడ మార్కెట్ అభివృద్ధి

ఖమ్మం మార్కెట్ అభివృద్ధికి ప్రణాళికలు

మార్కెట్ యార్డులపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు

జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం

టెస్కో ద్వారా శానిటరీ నాప్‌కిన్‌ల తయారీకి చర్యలు

ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశాలు

హైదరాబాద్,మే17: తెలంగాణకు తలమానికంగా నిలవనున్న కొహెడ పండ్ల మార్కెట్ నుంచి అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగేలా చర్యలు తీసుకోనున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దీనిని అంతర్జాతీయ స్థాయి మార్కెట్‌గా అభివృద్ధి చేస్తామని అన్నారు. అధికారులతో ఆయన సమావేశమై మాట్లాడారు. అన్ని మౌళిక సదుపాయాలతో కొహెడ మార్కెట్ యార్డుని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం మిగతా 2లో..

అమేథీ నుంచే రాజకీయ ఓనమాలు

తనకు ఈ ప్రాంతంతో విడదీయరాని అనుబంధం

అమేథీతోనే ఉన్నాను.. ఉంటాను కూడా

ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఉద్వేగం

రాయబరేలితో అనుబంధం విడదీయలేనిది

ఇందిర నుంచి మమ్ములను ఆదరించారు

నాలాగే ఇప్పుడు రాహుల్‌ను కూడా ఆదరించండి

మీ ప్రేమకు సదా రుణపడి ఉంటాం

బరేలి ప్రచారంలో సోనియా పిలుపు

అమేథీ, రాయబరేలీల్లో గెలుస్తున్నాం

కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ ధీమా

అమేథీ,మే17: కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అమేథీపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అమేథీ నుంచే తాను రాజకీయాలు నేర్చుకున్నానని, తాను వారితోనే ఉన్నానని, ఉంటానని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీలో కాంగ్రెస్, ఇండియా కూటమి అభ్యర్థి కేఎల్ శర్మ తరపున శుక్రవారంనాడు ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. రాహుల్‌తో పాటు అఖిలేష్ కూడా ప్రచారానికి హాజరయ్యారు. ఐదో విడత పోలింగ్‌లో భాగంగా మే 20న అమేథీలో పోలింగ్ జరుగనుంది. రాహుల్ తన ప్రసంగంలో 42 ఏళ్ల క్రితం తన తండ్రి రాజీవ్ గాంధీతో కలిసి అమేథీకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాల గురించి తాను ఏది నేర్చుకున్నా అది ఇక్కడి (అమేథీ) నుంచే నేర్చుకున్నానని, ప్రజలే తనకు నేర్పారని చెప్పారు. తాను తొలిసారి అమేథికి వచ్చిన సమయంలో అప్పుడు రోడ్లు కానీ, మిగతా 12లో..

ప్రజలు లబ్ధిపొందేలా రియల్ ప్రోత్సాహకాలు

హరిత భవనాల నిర్మాణాలకు మరింత ఆదరణ

గ్రీన్ బిల్డింగ్ ప్రాపర్టీ షో ప్రారంభంలో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,మే17: ప్రతి పౌరుడు లబ్ది పొందేలా తమ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు ఉంటాయని తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దీర్ఘకాలిక వ్యూహాలతో ముందుకెళ్తున్నామని చెప్పారు. నిర్మాణ రంగంలో హరిత భవనాలు పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతా యన్నారు. నగరంలోని హైటెక్స్‌లో గ్రీన్ బిల్డింగ్ ప్రాపర్టీ షోను మరో మంత్రి మిగతా 2లో..

గ్రూప్-4 ఉద్యోగాల భర్తీ..

త్వరలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ టీఎస్‌పీఎస్సీ వెల్లడి

హైదరాబాద్,మే17: గ్రూప్-4 ఉద్యోగాల భర్తీకి సంబంధించి త్వరలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. జనరల్ ర్యాంకింగ్ జాబితాను ఈ ఏడాది ఫిబ్రవరి 9వ తేదీన టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. జనరల్ అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో, పీడబ్ల్యూడీ అభ్యర్థులను 1:5 నిష్పత్తిలో పిలవనున్నారు. కమ్యూనిటీ, నాన్ క్రిమి లేయర్(బీసీలకు), పీడబ్ల్యూడీ సర్టిఫికెట్స్, స్టడీ లేదా రెసిడెన్స్ సర్టిఫికెట్స్(క్లాస్ 1 నుంచి ఏడు వరకు), రిజర్వేషన్ కలిగి ఉంటే దానికి సంబంధించి డాక్యుమెంట్లు, ఏజ్ రిలాక్సేషన్, క్వాలిఫికేషన్ సర్టిఫికెట్లు రెడీగా ఉంచుకోవాలని టీఎస్‌పీఎస్సీ సూచించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో వీటిలో ఏ డాక్యుమెంట్ సమర్పించకపోయినా ఆ అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేసింది.

స్థానిక సమరంపై నేతల వ్యూహం

వర్గపోరు లేకుండా కాంగ్రెస్ కసరత్తు

ఉమ్మడి జిల్లాలో 1,740 జీపీలు, 72 మండలాలు

వరంగల్,మే17: పంచాయతీ వార్డులు మొదలు జడ్పీ చైర్మన్ స్థానం వరకు ఇప్పుడున్న రిజర్వేషన్లే యథావిధిగా కొనసాగనున్నాయి. అయితే, అసెంబ్లీ ఎన్నికల టైంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా కొన్ని మండలాలు ప్రకటించింది. వీటి విషయంలో కాంగ్రెస్ సర్కార్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఇవి మినహా ఇతర స్థానాల రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు ఉండదు. నేరుగా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి, వారం, పదిరోజు ల్లో ఎన్నికల ప్రచారం, నామినేషన్ల పక్రియ ముగించాలని భావిస్తోంది. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించి, కొద్ది రోజుల తేడాతో సర్పంచ్‌ఎన్నికలు నిర్వహిస్తే రాజకీయంగా ఎలాంటి సమస్యలు ఉండవని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని అధికారులు చెబుతున్నారు. ద్నీని వల్ల మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడమే కాకుండా వలసొచ్చిన మిగతా 2లో..

పార్లమెంట్ఎన్నికల పోలింగ్ ముగియడంతో ఇక అందరి దృష్టి స్థానిక సమరంపై పడింది. జూన్‌లో ఎంపీ ఎన్నికల ఫలితాలు వచ్చాక స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎన్నికల మెటీరియల్, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,740 గ్రామ పంచాయతీలు, 72 మండలాలు ఉన్నాయి. ఇప్పుడున్న రిజర్వేషన్ల ప్రకారంగానే ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. కొత్త చట్టం ప్రకారం రెండు టర్ముల వరకు ఒకటే రిజర్వేషన్లు ఖరారు చేశారు. మొదటి టర్ముకు సంబంధించి ఫిబ్రవరిలో పంచాయతీల పాలన ముగియగా, జూలైలో జిల్లా పరిషత్ల పాలకవర్గాల పదవీ కాలం ముగుస్తుంది. కాబట్టి జూన్‌లో ఎన్నికల నోటిఫికేషన్ రానుంది.

కవితపై రాజకీయ దురుద్దేశ్యంతో కేసులు

కవిత ధైర్యంగా ఉన్నారన్న ప్రవీణ్ కుమార్

తీహార్ జైలులో కవితతో భేటీ

న్యూఢిల్లీ,మే17: లిక్కర్ స్కామ్‌లో అరెస్టై జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో బీఆర్ఎస్ నేతలు ములాఖత్ అయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్ పది గంటలకు తీహార్ జైలుకు వెళ్లి ఆమెతో మాట్లాడారు. జైలులో కవితతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్...' కవిత చాలా ధైర్యంగా ఉన్నారు. నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటాననే నమ్మకంతో ఉన్నారు. రాజకీయ దురుద్దేశంతో పెట్టిన కేసులని లాయర్‌కి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ అరెస్టు చేసిరంటేనే ఎంత దారుణంగా ఉన్నారో మిగతా 12లో..

తెలంగాణ వ్యాప్తంగా పీజీఈసెట్ పరీక్ష వాయిదా

జూన్ 10నుంచి తిరిగి నిర్వహణ

హైదరాబాద్,మే17: తెలంగాణ వ్యాప్తంగా పీజీఈసెట్ పరీక్షను వాయిదా వేయాలని జేఎన్టీయూహెచ్ నిర్ణయించింది. జూన్ 6 నుంచి 9 వరకు జరగాల్సిన టీఎస్ పీజీఈసెట్ పరీక్షలను జూన్ 10 నుంచి 13 వరకు నిర్వహించనున్నట్లు కన్వీనర్ అరుణ కుమారి తెలిపారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్, ఛూఖాఅ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నేపథ్యంలో షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేసినట్లు పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం విద్యార్థులు ఉన్నత విద్యామండలి వెబ్ సైట్‌ని సందర్శించాలని తెలిపింది. పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సు చేయడానికి ప్రభుత్వం నిర్వహించే ఎంట్రన్స్ ఎగ్జామ్ పీజీఈ సెట్. అభ్యర్థులు బీఈ, బీటెక్, బీఆర్క్, బీఎ÷-లానింగ్, బీఫార్మసీ, బీఎస్సీ ఉత్తీర్ణులై వారు అర్హులు.

సంపాదకీయం

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై తేల్చాల్సిందే

ఇంతకాలం కాశ్మీర్‌లో అణచివేత గురించి మాట్లాడిని నేతలు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో జరుగుతున్న ఆందోళనల గురించి మాట్లాడడం లేదు. 370 ఆర్టికల్ రద్దు చేయగానే గగ్గోలు పెట్టిన నేతలు పివోకె విషయంలో నోరు మెదపడం లేదు. నోట్లో విషం పెట్టుకున్న ఫరూక్ అబ్దుల్లా, మెమబూబా ముఫ్తీలు కూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే వీరంతా పాక్ పన్నాగాలను ఆహ్వానించేవారు. వీరంతా పాక్ చర్యలను సమర్థించేవారు. ఆక్రమిత కాశ్మీర్లో దౌర్జన్యకాండ పెరిగిపోతోంది. అక్కడి ప్రజలు తట్టుకోలేక రోడ్లమీదకు వస్తున్నారు. మేం భారత్‌తోనే ఉంటామని ఎలుగెత్తి చాటుతున్నారు. పాక్‌లో ప్రభుత్వం మారినా పరిస్థితి మారలేదనడానికి ఇది నిదర్శనం. ఇకపోతే కాశ్మీర్‌లో ఇంతకాలం రక్తపుటేరులు పారేవి. దేశంలో బాంబు దాడులు సహజంగా సాగేవి. కానీ 370 ఆర్టికల్ రద్దు తరవాత, కాశ్మీర్ అంతర్భాగం అయ్యాక అలాంటి హింస తగ్గింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో గత పాలకులు ఏనాడూ పట్టబట్టలేదు. ఎన్నో యుద్ధాల్లో పాక్ ఓడిపోయి మనముందు సలాం చేసినా పివోకెను వమనం వెనక్కి తీసుకోవాలన్న ఆలోచన రాలేదు. ఇంతజరుగుతున్నా కనీసం స్పందించని మాజీముఖ్యమంత్రులు ఫరూఖ్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీలు గతంలో మాత్రం కాశ్మీర్ ఫైల్స్‌పై అక్కసు వెళ్లగక్కారు. గతంలో ఎన్నో కిరాతకాలకు ప్రతిరూపంగా తీసిని సినిమా అది. ఇది నిజమన్న సంగతి ఈ ఇద్దరు సిఎంలకు బాగా తెలుసు. కాశ్మీర్‌లో ప్రత్యేక హోదాను అడ్డంపెట్టుకుని అక్కడ రాచరికం అనుభవించిన నేతలు వీరు. అయినా వీరిలో మార్పురాలేదనడానికి తాజా వారి స్పందనలే నిదర్శనం. కాశ్మీర్‌లో ఇప్పటికే 75శాతం పండిట్లను ఊచకోత కోసారు. ఉన్నవారు ఊరు విడిచి వెళ్లిపోయారు. దేశంలో ఎక్కడో ఓ చోట తలదాచుకుంటున్నారు. అయినా వారికి న్యాయం చేయాలన్న జ్ఞానం ఈ నేతలకు లేదు. కాశ్మీర్‌లో శాంతియుత పరిస్థితులు నెలకొనడం అత్యావశ్యకం. అక్కడి అమాయక ప్రజలు ఉగ్రమూకల కారణంగా జీవితాలు కోల్పోరాదు. వారు ఏ మతం వారైనా సామాన్యులే అన్న విషయం గుర్తించాలి. అందుకే ఇక కాశ్మీర్ విషయంలో తేలాల్సింది పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య మాత్రమే. దీనిని అంతర్జాతయ సమస్యను చేయడం ద్వారా పాక్ పీచమణచాలి. కాశ్మీర్‌పై నానాయాగీ చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటూ భారత్‌ను చికాకు పెట్టే పాక్ కుతంత్రాలకు దీటుగా జవాబివ్వాలి. పాక్ ఆక్రమిత కాశ్మీరీలు కూడా అక్కడ అణచివేతకు పోరాడుతున్నారు. తమను భారత్ కాశ్మీర్‌లో కలపాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజలు స్వచ్ఛందగా అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులకు కృషి చేస్తూనే ఆక్రమిత కాశ్మీర్ స్వాధీనానికి అడుగులు వేయాలి. అలాగే దేశం యావత్తూ కేంద్రం తీసుకుంటున్న చర్యలు స్వాగతించాలి. కశ్మీర్ అంశంపై భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ స్వరాన్ని పెంచి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లక్ష్యంగా నినదించాలి. నిజానికి తమ అజెండా ఇక పాక్ ఆక్రమిత కాశ్మీర్ అని చెప్పడం ద్వారా సమస్యపై పాక్‌కు సవాల్ విసిరారు. ఇంతకాలం కాశ్మీర్ సమస్యను అడ్డుగా పెట్టి అరాచకం చేస్తున్న పాక్‌కు పివోకే ఆందోళనలు కనువిప్పు కలిగించాలి. ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని ఆపనంత కాలం పాకిస్థాన్‌తో చర్చలు అసాధ్యమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పదేపదే స్పష్టం చేసి పాక్ కుతంత్రాలను ప్రపంచానికి తెలియచేసారు. ఒకవేళ పాక్‌తో చర్చలు జరపాల్సి వస్తే అవి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) పైనే ఉంటాయని తేల్చి చెప్పాలి. ఇది కాక మరో అంశంపై సంప్రదింపులు ఉండబోవని కుండబద్దలు కొట్టాలి. ఉగ్రవాదం ద్వారా భారత్‌ను అస్థిరపరిచి విచ్ఛిన్నం చేయాలని పాక్ కుట్ర పన్నుతోందని ప్రపంచం యావత్తూ గుర్తించిన నేపథ్యంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఎజెండాగా పనిచేయాలి. 370' రద్దు తర్వాత ఇప్పుడు పీవోకే ప్రజలు భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. పాక్ అక్రమ కబ్జా నుంచి పీవోకేకి విముక్తి కల్పించి, భారత్‌లో అంతర్భాగంగా మార్చాలన్న వారి కలను సాకారం చేయాలి. పీవోకే రాజధాని ముజఫరాబాద్‌ను మనం స్వేచ్ఛగా సందర్శించే రోజు రావాలని కోరుకుందాం. ఇదే క్రమంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజల అణచివేతపై పోరాడాలి. అలాగే మన కాశ్మీర్‌లో అశాంతి రాజేస్తున్న ఉగ్రమూకలను చీల్చి చెండాడాలి. ఇదిలా ఉండగా.. జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదులను ఏకాకులను చేస్తున్నామని, దీంతో వారికి ప్రజలను తప్పదోవ పట్టించే అవకాశం లేకుండా పోయిందని పోలీస్ అధికారులు అంటున్నారు. రాష్ట్రంలో సానుకూల దృక్పథంతో అభివృద్ధి జరుగుతోందని, ప్రజలు కూడా దీనిని అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. పరిస్థితులు ఏమాత్రం చేయి దాటిపోకుండా భద్రతా బలగాలు కృషి చేస్తున్నాయన్నారు. ఇంత జరుగుతున్నా పాక్ తన ప్రేలాపనలు ఆపడం లేదు. మొత్తంగా కశ్మీర్‌లో పరిస్థితులను చక్కది ద్దేందుకు గత నాలుగున్నరేళ్లుగా కేంద్రం తీసుకున్న చర్యలు విఫలం అయ్యేలా స్థానిక నేతలు, పాక్ ప్రేరేపిత సంస్థలు పనిచేస్తూ వచ్చాయి. తాజాగా మాజీ సిఎంల వ్యాఖ్యలు కూడా ఇందుకు నిదర్శనంగా చూడాలి.పాక్ ప్రత్యక్ష,పరోక్ష చర్యలతో కాశ్మీర్ శాంతిని అడ్డుకుంటోంది.ఈ దశలో ఇక గట్టి నిర్ణయంతో ముందుకు సాగడమే మంచిది. పాక్ తీరును నమ్మడానికి లేదు. అందుకే ఇక ఈ సమస్యను తీవ్రంగానే గుర్తించి ఇదే అవకాశంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌లో అంతర్భాగంగా చేసే యత్నాలు ఆరంభిం చాలి. మరోమారు కాశ్మీర్‌లో వేలుపెట్టకుండా పాక్‌కు గట్టి బుద్ధి చెప్పాలి. అలాగే కాశ్మీర్‌లో ఉగ్రమూకల ఏరివేతను మరింత సవాల్‌గా తీసుకోవాలి. అక్కడ ఉగ్రవాదులు కాలుపెట్టకుండా కఠినంగా వ్యవహరించాలి. ఉగ్రమూకలకు అండగా నిలుస్తున్న వారు ఎంతటి వారైనా బుద్ధి చెప్పాలి. స్థానికమప్రజల అండ లేకుండా చేయాలి. నాయకులైతే కోర్టు బోనులో నిలబెట్టాలి. మరింత ఉధృతంగా ఉగ్రవాదుల ఏరివేత ప్రారంభించాలి. వారికి ఆశ్రయం కల్పిస్తున్న వారిని గుర్తించి వారిని కూడా ఏరిపడే యాలి. పండిట్లు లేదా సామాన్య ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలి. వారికి అండగా నిలవాలి. అవసర మైన మేరకు భద్రత కల్పించాలి. అందుకు సంకల్పం తీసుకుని ముందుకు సాగాలి. ఈ విషయంలో రాజకీయాలను పట్టించుకోక పోవడం ఉచితం.

ప్రజలు లబ్ధిపొందేలా రియల్ ప్రోత్సాహకాలు

మొదటిపేజీ తరువాయి..

ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. 40 శాతం విద్యుత్‌ను నిర్మాణరంగం వినియోగిస్తోంది. కర్బన ఉద్గారాలు సైతం వెలువడుతున్నాయి. హరిత భవనాల గురించి కొనుగోలు దారులకు నిర్మాణ సంస్థలు అవగాహన కల్పించాలి. 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వీటి నిర్మాణం ప్రారంభమైంది. ప్లాస్టిక్ వినియోగంపై కేంద్రంలోని అప్పటి మన్మోహన్‌సింగ్ సర్కారు కఠిన చట్టాలను తీసుకొచ్చింది. గతంలో పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ఆకస్మిక తనిఖీలు చేశాను. కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. మా ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. ఐటీ రంగంలో రూ.వేలకోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. దీనివల్ల ఉద్యోగాలతో పాటు పరోక్షంగా ఎన్నో అవకాశాలు లభిస్తాయి. సులభతర వాణిజ్య విధానానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పెట్టుబడిదారులు, నిర్మాణ సంస్థలు, స్థిరాస్తి రంగానికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని శ్రీధర్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయికి కోహెడ మార్కెట్ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

చేసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో మార్కెటింగ్, గిడ్డంగుల సంస్థ గోదాములపై సౌరశక్తి ప్యానెల్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలి. తరచూ సంభవిస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతులు పంట నష్టపోకుండా ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం టెస్కో సంస్థ ద్వారా రాష్ట్రంలో 'శానిటరీ నాప్‌కిన్' తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలి. అలాగే, బుగ్గపాడు మెగా టెక్స్‌టైల్ పార్కులో వచ్చే నెలలలో పరిశ్రమల ప్రారంభోత్సవం దిశగా చర్యలు తీసుకోవాలని తుమ్మల అధికారులకు దిశానిర్దేశం చేశారు. టెస్కో ద్వారా రాష్ట్రంలో శానిటరీ నాప్ కిన్ తయారీ యూనిట్ల ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సచివాలయంలో తుమ్మల నాగేశ్వరరావు తన శాఖలపై పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, టీ.ఎస్.ఐ.ఐ.సి ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, జౌళిశాఖ సంచాలకులు అలుగు వర్షిణి, హార్టికల్చర్ సంచాలకులు అశోక్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీబాయితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. అకాల వర్షాల వలన రైతులు పంట నష్టపోకుండా ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్కెటింగ్ , గిడ్డంగుల సంస్థ గోదాములపైన సోలార్ ప్యానెల్స్ ను ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. కొహెడ పండ్ల మార్కెట్ నుండి అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగేలా అన్ని మౌళికసదుపాయాల తో అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అన్నారు. బుగ్గపాడు మెగా టెక్స్ టైల్ పార్కులో వచ్చేనెలలో పరిశ్రమల ప్రారంభోత్సవం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణకు తలమానికంగా నిలుస్తున్న కొహెడ పండ్ల మార్కెట్ నుంచి అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగేలా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కొహెడ మార్కెట్ యార్డుని అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మార్కెట్ అభివృద్ధికి సబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును సైతం అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశాలు మంత్రి నాగేశ్వర రావు జారీ చేశారు. దానితో పాటుగా రాష్ట్రంలో మార్కెటింగ్, గిడ్డంగుల సంస్థ గోదాములపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెస్కో సంస్థ ద్వారా రాష్ట్రంలో శానిటరీ నాప్‌కిన్ల తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

స్థానిక సమరంపై నేతల వ్యూహం

మొదటిపేజీ తరువాయి..

నేతలతో వర్గపోరు తలెత్తకుండా ఉంటుందని జిల్లా మంత్రులు అభిప్రాయపడుతున్నారు. కష్టపడ్డ నేతలకే లోకల్‌బాడీ ఎన్నికల్లో ప్రియార్టీ ఇచ్చేందుకు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఇప్పటికే బంపర్‌ఆఫర్ ప్రకటించారు. ఎంపీ ఎన్నికల్లో మెజార్టీ సాధించి పెట్టిన స్థానిక లీడర్లకే ప్రాధాన్యత ఇస్తామన్నారు. పైగా వాళ్ల ఎన్నికల ఖర్చు కూడా తానే భరిస్తానని హామీ ఇచ్చారు.

దీంతో ఎంపీ ఎన్నికల్లో జడ్పీ చైర్మన్, జడ్పీటీసీ, సర్పంచ్ పదవులపై ఆశలు పెట్టుకున్న వారంతా ఎంపీ ఎన్నికల్లో కష్టపడ్డారు. నల్గొండ నియోజకవర్గంలోని తిప్పర్తి మండలంలో 80 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఇక్కడి నుంచే ప్రస్తుత జడ్పీటీసీ పాశం రాంరెడ్డి వచ్చేసారి జడ్పీ చైర్మన్ సీటు ఆశిస్తున్నారు.

దీనిలో భాగంగానే తిప్పర్తి క్లాక్ టవర్ జంక్షన్‌అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు కూడా మంజూరు చేయించారు. అదే విధంగా కనగల్మండల జంక్షన్ అభివృద్ధికి మరో రూ.5 కోట్లు మంత్రి కోమటిరెడ్డి మంజూరు చేయించారు. ఇలా లోకల్బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేకుండా ఉండేందుకే ఇప్పటి నుంచే అభివృద్ధి పనులపైనే ఫోకస్ పెట్టారు. ఎంపీ ఎన్నికల్లో డబుల్ డిజిట్ స్థానాలు కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది. అదే జోష్తో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే మళ్లీ ఐదేళ్ల వరకు ఎన్నికలు ఉండవని భావిస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి మున్సిపాలిటీ, సహకార సంఘాల ఎన్నికలు కూడా పూర్తవుతాయి. అంతకంటే ముందే జరిగే గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్ ఎన్నికలను కాంగ్రెస్ పక్కాగా ప్లాన్ చేస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్ఎన్నికల టైంలో బీఆర్ఎస్ నుంచి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరారు. వీళ్లలో చాలా మంది పాత కాంగ్రెస్ లీడర్లతోపాటు కొత్తగా బీఆర్ఎస్ నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులూ ఉన్నారు.

వలసనేతలు, కరుడుగట్టిన కాంగ్రెస్ లీడర్ల మధ్య స్థానిక ఎన్నికల్లో విభేదాలు తలెత్తకుండా ఇప్పటినుంచే జాగ్రత్త పడుతున్నారు. పంచాయతీ, జడ్పీ ఎన్నికలకు కలిపి ఒకటే సారి ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తే ప్రత్యర్థులకు ఛాన్స్ ఉండదని, పైగా లోకల్‌బాడీలను హస్తగతం చేసుకునేందుకు మార్గం సులువుగా ఉంటుందని కాంగ్రెస్ భావిస్తోంది.

నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఉన్నవి, తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినేట్‌లో చర్చించనున్నారు. . ఉద్యోగులు, ఆస్తులు, అప్పుల విభజనపై నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్.. ఇప్పటికే అధికారులను ఆదేశించారు. రెండు రాష్ట్రాల సయోధ్యతో ఉద్యోగుల బదిలీ సమస్యను పరిష్కరించాలన్నారు సీఎం రేవంత్. క్లిష్టమైన అంశాలపై రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా కార్యాచరణ ఉండాలని అనుకుంటున్నారు. దీనికి సంబంధించి కేబినెట్ లో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. అలాగే ఆగస్ట్ 15లోపు రైతుల రుణమాఫీ చేసి తీరాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన నిధుల సమీకరణపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. తెలంగాణలో దాదాపు 40 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు. రూ. 2 లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీని కోసం రూ. 34 వేల కోట్ల వరకు నిధులు అవసరం అవుతాయని అంచనా. రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తాయన్న దానిపై రేవంత్‌కు క్లారిటీ ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అనుకుంటున్నారు. ఆ దిశగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ధాన్యం కొనుగోళ్ల పురోగతిని సమీక్షించి, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపై చర్చ జరుగనుంది. రాష్ట్ర ఆదాయం పెంచుకునే దిశగా వనరుల సమీకరణ, ఆదాయ పెంపు ప్రత్యామ్నాయాలపై కేబినేట్ లో చర్చిస్తారు. కుంగిపోయిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల రిపేర్లకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను సమర్పించింది. నివేదికలోని సిఫారసులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జూన్ నుంచి కొత్త విద్యాసంవత్సరం ఆరంభమవుతుంది. స్కూల్, కాలేజీల ప్రారంభానికి ముందే అవసరమైన సన్నాహక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. విద్యార్థుల నమోదు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ల పంపిణీ తదితర అంశాలను చర్చించనున్నారు. అలాగే కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణపైనా చర్చించే అవకాశం ఉంది. గత ప్రభుత్వం హయాంలో ఈ విషయంలో అస్సలు పట్టించుకోలేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వంద రోజుల పాలన అనంతరం ఎన్నికల కోడ్ వచ్చింది. ఈ వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలను హడావుడిగా అమలు చేశారు. ఆ పథకాల అమలు తీరుపైనా కేబినెట్ లో చర్చించే అవకాశాలు ఉన్నాయి. లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకునేందుకు చర్చించనున్నారు. అలాగే నెరవేర్చాల్సిన హామీలు.. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు.. లోక్ సభ ఎన్నికల పోలింగ్ సరళిపైనా మంత్రులతో .. కేబినెట్ భేటీ అనంతరం రేవంత్ చర్చించే అవకాశం ఉంది.

ప్రతిపక్ష నేతల ప్రసంగాల్లో అభ్యంతరకర పదాలు

మొదటిపేజీ తరువాయి..

'మత నియంతృత్వం, క్రూరమైన చట్టాలు, ముస్లింలు' వంటి పదాలను వారి ప్రసంగాల నుండి తీసివేశారు. ఢిల్లీలోని దూరదర్శన్ స్టూడియోలో సీతారాం ఏచూరి ఇచ్చిన టెలివిజన్ ప్రసంగం నుండి రెండు పదాలను తొలగించగా, 'దివాలా' ప్రభుత్వం పదాన్ని 'వైఫల్య' ప్రభుత్వంగా మార్చారు. కాగా, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు జి.దేవరాజన్ ప్రసంగంలో నుండి 'ముస్లింలు' అనే పదాన్ని తొలగించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఆకాశవాణి, దూరదర్శన్‌లలో కేటాయించిన ప్రసార సమయంలో చేసిన ప్రసంగాలలో ఈ చర్య తీసుకోబడింది. అదే సమయంలో ఎన్నికల సంఘం ప్రవర్తనా నియమావళి ప్రకారం చర్యలు తీసుకున్నామని, ఇంతకుముందు కూడా ఇలాంటి చర్యలు చేపట్టామని ప్రసార భారతి అధికారులు వివరించారు. ఈ చర్యపై వివిధ వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఎమ్మెల్సీ దండె విఠల్‌కు ఊరట

మొదటిపేజీ తరువాయి..

దండె విఠల్ ఎన్నికయ్యారు. అయితే ఫోర్జరీ సంతకాలతో తన పేరిట నామినేషన్ ఉపసంహరణ పత్రాలు సమర్పించారని కాంగ్రెస్ అభ్యర్థి పాతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సుదీర్ఘ వాదనల అనంతరం దండె విఠల్ ఎన్నికల చెల్లదని హైకోర్టు ప్రకటించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దండె విఠల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ మేరకు స్టే విధించింది.

ఈడీ స్వాధీనం చేసుకున్న డబ్బుపై మోడీ కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

దశల పోలింగ్ ముగిసింది. మరోసారి అధికారాన్ని సొంత చేసుకునేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోంది. ఎన్నికల వేళ దర్యాప్తు సంస్థల పేర్లు తరచూ వినబడుతుంటాయి. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎప్పుడు లేనంతగా, దేశంలో ఈడీ దాడులు అధికమయ్యాయి. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందంటూ విపక్షాలు తరచూ ఆరోపణలు చేస్తునే ఉన్నాయి. వారికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ గట్టిగా బదులిచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఈడీ నిరుపయోగంగా ఉండిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే సమర్థంగా పనిచేయడం ప్రారంభించిందని తెలిపారు. ఈ సందర్భంగా అవినీతి కేసుల్లో ఈడీ స్వాధీనం చేసుకుంటున్న డబ్బుపై ప్రధాని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దాన్ని పేదలకు తిరిగి పంచే అవకాశాలను అన్వేషిస్తున్నట్లు వెల్లడించారు. 'గత ప్రభుత్వాల హయాంలో కొందరు వ్యక్తులు అధికార బలంతో తమ పదవులను దుర్వినియోగం చేసి పేదల సొమ్మును దోచుకున్నారు. ఆ డబ్బంతా తిరిగి వారికి చెందాలని కోరుకుంటున్నా. ఇందుకోసం న్యాయబృందం సలహా కోరుతాం. చట్టపరంగా మార్పులు చేయాల్సి వస్తే దానికీ వెనుకాడబోం. దర్యాప్తు సంస్థ స్వాధీనం చేసుకున్న సొత్తును ఏం చేయాలో సలహా ఇవ్వాలని ఇప్పటికే న్యాయవ్యవస్థను కోరా' అని ప్రధాని వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 400 సీట్లు సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ అంశంపై ప్రధాని మరోసారి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 400 సీట్లు సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ లక్ష్యాన్ని పెట్టుకోవడానికి ప్రజలే కారణమన్నారు. మునుపెన్నడూ లేనంతగా బీజేపీని ప్రజలు ఆదరిస్తున్నారని.. వాళ్లే తమలో విశ్వాసం నింపారని పేర్కొన్నారు.

మేం హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నాం

మొదటిపేజీ తరువాయి..

గొడుగు కింద చేరారు. ఆ కొత్త ఆంటీ పశ్చిమబెంగాల్‌లో ఉంది. మీకు బయట నుంచి మద్దతు ఇస్తామని ఆ కొత్త ఆంటీ ఇండియా కూటమికి చెబుతోందని మోదీ

వ్యాఖ్యానించారు. దేశాన్ని మెరుగుపరచేందుకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఒకవైపు, దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఇండియా కూటమి ఒకవైపు ఉందని, ఎన్నికలు నడుస్తున్న కొద్దీ ఇండియా కూటమి నేతలు ఒక్కొక్కరే కూటమి నుంచి జారిపోరుతున్నారని చెప్పారు. కేంద్రంలో రాబోయే కొత్త ప్రభుత్వంలో పేదలు, యువకులు, మహిళలు, రైతుల కోసం ఎన్నో పెద్దపెద్ద నిర్ణయాలు తీసుకోనున్నామని మోదీ చెప్పారు. జాతీయ ప్రయోజనాలకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే అంకితమైందని చెప్పారు. ఇండియా కూటమి నేతలు ప్రధానులవుతామంటూ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తాను 'హ్యాట్రిక్' కొట్టేందుకు, సమాజంలోని అన్నివర్గాల కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 500 ఏళ్ల తర్వాత రామాలయం కల సాకారమైందంటే దానికి ప్రజల ఓటు బలమే అందుకు కారణమని అన్నారు. రామమందిరంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తోసిరాజనేందుకు, మందిరంపై బుల్‌డోజర్ నడిపేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నట్టు తమకు తెలిసిందని, న్యాయబద్ధంగా బుల్డోజర్ నడిపించడం ఎలాగో యోగి ఆదిత్యనాథ్ నుంచి కాంగ్రెస్ వాళ్లు తెలుసుకోవాలని సూచించారు. ఇండియా బ్లాక్‌కు ప్రజలు ఓటు వేసి అధికారం ఇస్తే, ఎస్సీ, ఎస్టీ, ఆదివాదీ, ఓబీసీల రిజర్వేషన్లను లాక్కొని తమ ఓటర్లకు ఇవ్వడం ద్వారా బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతుందని హెచ్చరించారు. ప్రధానమంత్రి యూపీలోని ఫతేపూర్, హమీర్‌పూర్‌లోనూ శనివారంనాడు బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు.

వరుసగా రెండోరోజూ లాభాల్లో మార్కెట్లు.. సెన్సెక్స్ 253 పాయింట్లు లాభపడి 73917కు చేరిక

ముంబై,మే17: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 253 పాయింట్లు లాభపడి 73917 వద్ద, నిఫ్టీ 62 పాయింట్లు లాభపడి 22466 పాయింట్ల వద్దకు చేరుకుంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 139 పాయింట్లు వృద్ధి చెంది 48,116 వద్ద ఉండగా, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ ఏకంగా 452 పాయింట్లు పెరిగి 51,605 పాయింట్ల వద్ద స్థిరపడింది. అయితే ప్రపంచం, దేశం

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు

రామకృష్ణాపూర్, మే17, (ప్రజాజ్యోతి): ఉద్యోగులు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు అన్నారు.మిషన్ లైఫ్ కార్యక్రమంలో

భాగంగా శుక్రవారం ఆర్కేపి ఓసిపి లో హరిత ర్యాలీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాలు తమ యొక్క జీవనశైలిని మార్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్కేపీ ఓసీపీ మేనేజర్ సుధీర్, ఏఐటీయుసీ యూనియన్ ఆర్కెపి బ్రాంచ్ సెక్రటరీ ఏ ఆంజనేయులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎంసీపీఐయూ పార్టీ లో మళ్ళీ చేరిన వెంకటేష్

బెల్లంపల్లి మే 17 ప్రజా జ్యోతి

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎం సీ పీ యూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మళ్ళీ తిరిగి స్వంత గూటికి వెళ్లారు.శుక్రవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎం సీ పీ ఐ యూ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ,పార్టీ రాష్ట్ర

కార్యదర్శి సబ్బని సాంబయ్య సమక్షంలో వెంకటేశ్ ఎం సీ పీ ఐ యూ పార్టీ లో చేరారు.ఆయనకు సాంబయ్య పార్టీ కండువాకప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విప్లవ పార్టీలను వాక్యం చేసేందుకు తమ పార్టీ కృషి చేస్తుందన్నారు దేశంలో రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎం సిపిఐ పార్టీ పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 23 జిల్లాల్లో పార్టీ కమిటీలు ఉన్నాయని దేశంలో 29 రాష్ట్రాల్లో 18 రాష్ట్రాల్లో తమ పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సీ పీ ఐ యూ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బనిరాజేంద్ర ప్రసాద్,జిల్లా మహిళా అధ్యక్షురాలు దుర్గం లక్ష్మి,నాయకులు కామెర పద్మ, కామెర రాజ రాము తదితరులు పాల్గొన్నారు.

విలేకరిని బెదిరించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి

తెలంగాణ బీసీ హక్కుల పరి రక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకట పోశెట్టి డిమాండ్

నిర్మల్ మే 17 (ప్రజా జ్యోతి) సారంగాపూర్ మండల నవతెలంగాణ, పత్రిక విలేకరి లక్ష్మి నారాయణ ను

బెదిరించిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకెట పోశెట్టి డిమాండు చేశారు. అక్రమ చెరువులో మట్టి తరలింపు పై యధా విదంగా మట్టి దందా అనే శీర్షిక రాస్తే అక్రమ తవ్వకాలు పాల్బడిన మాజి కో అప్సన్ సభ్యుడు షేక్ అహ్మద్ అనే వ్యక్తి పై చట్టపరమైన, చర్యలు తీసుకోవాలి, లేని ఎడల జర్న లిస్ట్ సంఘాలతో కలిసి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు, చేస్తామని సుంకేట పో శెట్టి అన్నారు.

సోన్ మండలం పేకాట దారులపై దాడులు

రూ 53200./- నగదు రూపంలో స్వాధీనం

ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మే 17

నిర్మల్ జిల్లా సోన్ మండలం లో జిల్లా ఎస్పీ డా జి జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి గంగారెడ్డి సూచనలతో సోన్ ఎస్ ఐ రవీందర్ నేతృత్వంలో పేకాటదారులపై దాడులు నిర్వహించారు మండలంలో ఎక్కువగా నిషేధ పేకాట ఆడుతున్నారని ఎస్ ఐ లీడర్షిప్ లో కొంతమంది జిల్లా ఫోర్స్ తో ఒక టీం ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా న్యూ వెల్మల్ శివారులో మామిడి తోటలో 11 మంది పేకాట ఆడుతున్న వారిని చాకచక్యంగా పట్టుకొని 53,200 స్వాధీనం చేసుకున్నారు ఇదే టీం సాయంత్రం ఐదు గంటలకు బొప్పారం శివారులో 8 మంది పేకాట ఆడుతున్న వారిని పట్టుకుని 12000 నగదు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా డి.ఎస్.పి గంగారెడ్డి మరియు సిఐ నవీన్ టీం ను వారి పనితీరును అభినందించారు

వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

బెల్లంపల్లి మే 17 ప్రజా జ్యోతి మే 17 ప్రజా జ్యోతి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.

శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి, చాకెపెల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బెల్లంపల్లి ఆర్ డి ఓ, ఇన్చార్జ్ జిల్లా పౌరసరఫరాల అధికారి హరికృష్ణ, బెల్లంపల్లి తహశిల్దార్ కె.వై. ప్రసాద్లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 136, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 89, మెప్మా ఆధ్వర్యంలో 10, డి.సి.ఎం.ఎస్. ఆధ్వర్యంలో 51 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు సమయంలో రైతుల సంబంధిత వివరాలు, విక్రయించిన ధాన్యం వివరాలను ట్యాబ్లలో నమోదు చేయాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ ఇతరత్రా మౌళిక సదుపాయాలు కల్పించాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం తరలించేందుకు అవసరమైన గన్నీ సంచులు సరిపడా అందుబాటులో ఉన్నాయని, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం తడవకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన వరిధాన్యంను ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు కేటాయించిన మేరకు తరలించే విధంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలను ఆదుకోవడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైంది

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ మే 17 (ప్రజా జ్యోతి): అన్నదాతలను ఆదుకోవడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైందని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే. కనీసం కల్లంలో ఉన్న ధాన్యాన్ని కొనలేని పరిస్థితిలో రాష్ట్ర సర్కారు ఉందని ఆరోపించారు. నెల రోజులుగా ఎండకు, వానకు వడ్లు తడిసి, రైతులు ఆందోళన చెందుతున్నా.. కనీసం వ్యవసాయ, సివిల్ సప్లయ్ శాఖ

మంత్రులు చొరవ తీసుకోకపోవడం బాధాకరం. ధాన్యం కొనుగోలులో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమయ్యారు, మిల్లర్లతో అన్నదాతలకు అన్యాయం చేస్తున్నారు. మంత్రులు, అధికారులు, మిల్లర్ల మధ్య పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారుతున్నాయి. రైతుల ప్రయోజనాలను పక్కన పెట్టి, మిల్లర్లకు, అధికారులకు దోచిపెట్టేందుకే సర్కారు చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. త్వరలోనే పంట కొనుగోలులో గోల్ మాల్ పై ఆధారాలను భయటపెడతం. ఎండాకాలంలో పండిన పంటను అమ్ముకోలేక, ఇప్పుడు వానాకాలం పంట సాగు కు పనులు మొదలు పెట్టలేక రైతులు ఆగమాగం అవుతున్నారు. ఇప్పటికే రుణమాఫీ ఇవ్వలేదు, పంట నష్ట పరిహారం ఇవ్వలేదు, వరి పంట బోనస్ ఇవ్వలేదు, వానాకాలం రైతు భరోసా ఇవ్వలేదు. కౌలు రైతులకు సాయం చేయలేదు. కనీసం ఇచ్చిన హామీ మేరకు పంట బోనస్ ఇవ్వలేని బోగస్ సర్కార్, రేవంత్ రెడ్డి ప్రభుత్వం. తాలు పేరుతో, తేమ శాతం పేరుతో ఒక్కో వడ్ల బస్తాకు 3 నుంచి 4 కిలోల వరకు దోచుకుంటున్నారు. ఇలా కోట్లలో అన్నదాతల నుంచి దోచుకోవడానికి, అధికారులు, మిల్లర్లతో మంత్రులే మంత్రాంగం నడుపుతున్నట్లు కనిపిస్తోంది. సమస్యను సివిల్ సప్లయ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. అన్నదాతలకు అండగా బీజేపీ నిలబడుతుంది, పోరాటం చేస్తుంది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచి, ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి. కొనుగోలు చేసిన ధాన్యానికి సంభందించి డబ్బులు రైతులు ఖాతాలలో జమ చేయాలి.ఇప్పటి వరకు 30 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి చేశామని సర్కారు, దొంగ లెక్కలు చెబుతోంది. ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు అలాగే వున్నాయి. ధాన్యం దగ్గర కాపలా కాస్తూ జగిత్యాలలో మొన్న వర్షానికి తాత, మనవడు ఇద్దరు మృతి చెందారు.ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, ఎండిన ధాన్యంతో పాటు తడిసిన ధాన్యంను. ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. లేకుంటే అన్నదాతలకు అండగా క్షేత్ర స్థాయిలో ఆందోళనకు దిగుతాం. మాతోనే కాంగ్రెస్ ఎమ్మెల్యే లు టచ్ లో ఉన్నారు. ఎంత మంది బీజేపీ లోకి వస్తారో త్వరలోనే బయటపెడతాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందో తెలియదు. అలాంటి కాంగ్రెస్ తో మేమెందుకు టచ్ లో ఉంటాం. మేము కాంగ్రెస్ తో టచ్ లో ఉన్నామని కాంగ్రెస్ నేతలు చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇక ఎన్నికల సమయం లో రైతు బంధు అందరికీ ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి, ఇప్పుడు మాట మారుస్తున్నారు.5ఎకరాలకే పరిమితం చేస్తామని చిట్ చాట్ లో చెబుతున్నారు. రేవంత్ రెడ్డి సినిమా డైలాగులు చెప్పడంకాదు. అవినీతి కి పాల్పడిన మిల్లర్ లపై చర్యలు తీసుకోవాలి.

అమ్మఆదర్శ పాఠశాల పనులన్నీ నిర్ణిత గడువులో పూర్తి చేయాలి

వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మే 17 నిర్మల్ జిల్లా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన

పనులన్నీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం నిర్మల్ గ్రామీణ మండలంలోని కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యత ప్రమాణాలు పాటించి జూన్ 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లకు నీటి సరఫరా, స్లాబ్ ల మరమ్మతులు, ప్రహరీ గోడల మరమ్మత్తులు, వంటి పనులను చేపట్టాలని సూచించారు. పనులు పూర్తి కావడానికి ముందు పూర్తయిన తర్వాత ఫోటోలతో కూడిన వివరాల నివేదికలను పంపాలని ఆదేశించారు. పనుల నిర్వహణకు గ్రామంలో గల మహిళా సంఘాల సహకారం తీసుకోవాలని సూచించారు. ఇన్చార్జిగా కేటాయించబడిన అధికారి పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు.

అనంతరం నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి కొనుగోలు ప్రక్రియ నిరంతరం కొనసాగాలని అధికారులను ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని తెలిపారు. అకాల వర్షాలు కురుస్తున్నందున వరి ధాన్యాలు తడవకుండా ఉండేందుకు రైతులకు సరిపడినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యపు సంచుల కొరత రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వారి ధాన్యపు వివరాలను కచ్చితంగా ట్యాబ్ ఎంట్రీ చేయాలని ఆదేశించారు. వరి కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, అవసరమైతే లారీలు, కూలీల సంఖ్యను పెంచాలని తెలిపారు. వరి కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు మాత్రమే రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. ప్యాడీ క్లీనింగ్ మిషన్ల ధాన్యాన్ని శుభ్రపరిచే విధంగా అధికారులు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఆ తర్వాత... లక్ష్మణ చందా మండలంలోని పిచర గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5 లోపు పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేపట్టబోయే పనులు నాణ్యంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసారు.

ఈ కార్యక్రమాలలో డి ఈ ఓ రవీందర్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీఎం శ్రీకళ, జిల్లా సహకార శాఖ అధికారి నర్సయ్య, ఎంపిడిఓ లు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అఖండ హరినామ కీర్తన (సప్త) లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే

ఇచ్చోడ రూరల్ మే 17,(ప్రజా జ్యోతి) ఆధ్యాత్మికత లో పాల్గొనడం వల్ల ప్రశాంతత లభిస్తుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని స్థానిక



విఠలేశ్వర ఆలయంలో గత వారం రోజు లుగా జరుగుతున్న అఖండ హరినామ సప్త ముగింపు కా ర్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజలు ఆధ్యాత్మిక కార్య క్రమల్లో పాల్గొనడం వల్ల మాన సిక ప్రశాంతత లభిస్తుంది అని అన్నారు. ప్రజలు భక్తి మార్గం లో పయనించి ముందుకు సా గాలి అని అన్నారు. వీరితో పాటు బోథ్ మండల నాయకు లు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు. అనంత రం ఆలయం ఆవరణలో షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశా రు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల అధ్యక్షుడు నిమ్మల ప్రీతం రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ లోక శీరీష్ రెడ్డి, మౌళి తదితరు లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ బి రాహుల్

బెల్లంపల్లి మే 17 ప్రజా జ్యోతి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి లోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలంలోని 2 ఇంక్లైన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోతెగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,

చంద్రవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్యతో కలిసి ఆకస్మికంగా పర్యటించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభంలోగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, మూత్రశాలలు, సౌచాలయాలు, విద్యుత్ పనులు, నియంత్రిక బోర్డులు, ఫ్యాన్ల ఏర్పాటు ఇతరత్రా పనులతో పాటు బాలికల కొరకు ప్రత్యేక మూత్రశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాలలలో నెలకొన్న చిన్న, పెద్ద మరమ్మత్తు పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మహేశ్వర్రెడ్డి, సహాయ ఇంజనీర్ వినయ్, విద్యాశాఖ సమన్వయకర్తలు చౌదరి సత్యనారాయణమూర్తి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల కష్టాన్ని దోచుకుంటున్న కొనుగోలు కేంద్రాలు

- వడ్ల కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకుల ఘరణా మోసాలు
- పరిమితికి మించి తూకం వేస్తూ రైతులను దోచుకుంటున్న వైనం
- అధికారులే ఆదుకోవాలంటూ రైతుల వేడుకోలు

ప్రజాజ్యోతి మే 17(చెన్నూరు)

మండలంలోని అధికార పార్టీకి చెందిన పలువురు వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఘరణా మోసాలకు తెరలేపుతున్నారు. అధికార పార్టీ అండదండలతో స్థానిక ఎమ్మెల్యే అనుచరులుగా రైతుల పట్ల బెదిరింపులకు

పాల్పడుతూ పరిమితికి మించి తూకం వేస్తూ, అధికంగా వచ్చిన వడ్లను వారి కుటుంబ సభ్యుల ఖాతాలకు మల్లిస్తూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్న వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మూడు రోజుల క్రితం సోమన్ పల్లి గ్రామ పాక్స్ సెంటర్ నిర్వాహకుడు రైతుల వద్ద నుండి వడ్లు కొనుగోలు చేసే క్రమంలో ఒక్కో బస్తాకు పరిమితికి మించి 42కిలోల తూకం వేయడమే కాకుండా సెంటరు నుండి వెళ్లిన మూడు లారీల నుండి దాదాపు 24క్వింటాల కోత విధించి మరొకరి పేరున ఆ వడ్లను మల్లించగా, రైతులు ఇదేంటని ప్రశ్నించగా సెంటరు నిర్వాహకుడు పొంతనలేని సమాధానం చెప్తూ చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఆరు నెలలుగా కడుపు కట్టుకొని కష్టపడి పండించిన పంటను వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చాకచక్యంగా తమని దోచుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పయికైనా సంబంధిత అధికారులు స్పందించి తమ కష్టాన్ని దోచుకుంటున్న వడ్ల కొనుగోలు కేంద్ర నిర్వాహకుడిపై చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని, మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

బీపీ పరీక్షలు నిర్వహించుకుని మందులు వాడాలి: డీఎమ్ హెచ్ఓ శశికళ

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 17 :
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ బస్తీ ధవఖాన,అర్బన్ హెల్త్ సెంటర్ రాంనగర్ లో శుక్రవారం"వరల్డ్ హైపర్ టెన్షన్ డే"ను వార్డు ప్రజల మధ్య జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎంహెచ్ఓ డాక్టర్ శశికళ,డిప్యూటీ డిఎంహెచ్ఓ

డాక్టర్ సిద్ధప్ప,ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ స్రవంతి,డాక్టర్ బి రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ మాట్లాడుతూ,బిపి మందులు వాడుతున్న ప్రతి ఒక్కరు ప్రతి నెల పరీక్షలు నిర్వహించుకుని మందులు వాడాలని,ప్రతిరోజు నడక,వ్యాయామం,ధ్యానం చేస్తూ, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు.ఈనెల 14వ,తారీకు నుండి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో,గ్రామాల యందు ఆశా కార్యకర్తల వారీగా 30 సంవత్సరంలో పైబడిన వారందరికీ టార్గెట్ పాపులేషన్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నారని,అందరూ పరీక్షలు నిర్వహించుకుని,పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.డిప్యూటీ డిఎంహెచ్వో మాట్లాడుతూ,ఎవరికైనా పరీక్షలో అబ్నార్మల్ ఉన్నవారు జిల్లా ఆసుపత్రిలొ ఎన్సిడి క్లినిక్ ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ పరీక్షలు నిర్వహించి పీజీ డాక్టర్లచే పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ స్రవంతి,పివో ఎన్ సి డి డాక్టర్ జి రాజు,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధిక జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్స్ శ్యామ్ సుందర్,డబ్ల్యూ హెచ్ రమేష్ ,అర్బన్ హెల్త్ సెంటర్ సీఓ హనుమంతు,ఏఎన్ఎమ్ లు మార్త,సువర్ణ,ఆశా కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులు,ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 17 :
జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.శుక్రవారం గద్వాల మండల పరిధిలోని బీరెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు తో పాటు జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రైతులు పండించి తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం సేకరించాలన్నారు. రైతులకు అక్కడ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలున్నా రైతులు తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కేంద్రాలకు వచ్చిందని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ధాన్యం గిడ్డంగుల రవాణా,రైతుల సాగు ధ్రువీకరణ పత్రాలు,కొనుగోలు, చెల్లింపు,గన్ని సంచులు,తదితర రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు లత్తిపురం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ నర్సింగరావు,పౌర సరఫరాల శాఖ డీ.ఎం విమల, గద్వాల ఎం.పీ.డీ.వో ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత దూషణలు మానుకొని విధానపరంగా సలహాలు ఇవ్వండి

బీఆర్ఎస్ పరిపాలనలో వనపర్తి మున్సిపాలిటీలో అభివృద్ధి చాటున అవినీతి జూన్ 6 తరువాత ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసితీరుతాం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 17(ప్రజా జ్యోతి):
ప్రతిపక్షం హోదాలో ఉంటూ ప్రభుత్వంకు విధానపరంగా సలహాలు ఇవ్వాలని,వ్యతిగత దూషణలు చేయడం సబబుకాదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ

సమన్వయకర్త లక్కాకుల సతీష్లు హితవు పలికారు.శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సుమారు పది సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన గ్యారెంటీ వడ్ల మద్దతు ధర,బోనస్ కు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని..ప్రతిపక్షం హోదాలో ఉంటూ ప్రభుత్వంకు విధానపరంగా సలహాలు ఇవ్వాలని,వ్యక్తి గత దూషణలు చేయడం సబబుకాదన్నారు.బీఆర్ఎస్ పరిపాలనలో వనపర్తి మున్సిపాలిటీ కార్యాలయంలో అడుగు అడుగున అభివృద్ధి చాటున అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.వనపర్తి అభివృద్ధి పనులలో అవినీతి,డబుల్ బెడ్ రూమ్ పంపిణీలలో అక్రమాలు చోటుచేసుకున్నాయనీ..విచార ణ జరిపి అర్హులకు అందేలా న్యాయం చేస్తామన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావలి అమలులో ఉన్నందున గ్యారెంటీలు అమలుకు నోచుకోలేదని,జూన్6 తరువాత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసి తీరుతామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్. పుట్టపాకల మహేష్,కౌన్సిలర్ లు వెంకటేష్,నక్క రాములు,సత్యం సాగర్,కాంగ్రెస్ నాయకులు ఆరిఫ్,వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి : జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 17 :
ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ నెల 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయన్నారు.మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు,సెకండియర్ పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరుగుతునట్లు తెలిపారు. పరీక్షలలో ఎటువంటి మాస్ కాపీలు

జరగకుండా ప్లేయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని,పోలీస్ శాఖ వారు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలనీ,జిరాక్స్ కేంద్రాలని మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ప్రథమ చికిత్స అందించుటకు ఏ ఎన్ ఎం లను ఏర్పాటు చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ వారికి సూచించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలన్నారు.జిల్లాలో 3,664 మంది విద్యార్థులు 09 పరీక్ష కేంద్రాలలో రాస్తునట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు సిబ్బంది కేంద్రాల్లోకి సెల్ఫోన్లు,ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావొద్దని సూచించారు.
ఈ సమీక్ష సమావేశంలో ఆర్.డి.ఓ రామ్ చందర్, డి.ఎస్.పి కే.సత్యనారాయణ, ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,డిప్యూటి డి.ఎం. హెచ్.ఓ సిద్దప్ప,తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ ఈర్ల నరసింహ ఆశయాలను సాధిద్దాం

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 17(ప్రజా జ్యోతి):
పేద ప్రజల పక్షాన వారి హక్కులు, సమస్యల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కామ్రేడ్ ఈర్ల నరసింహ ఆశయాలను సాధిద్దామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, సిపిఐ వనపర్తి మండల

కార్యదర్శి జే రమేష్ పిలుపునిచ్చారు. దివంగత సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి ఈర్ల నరసింహ ప్రథమ వర్ధంతిని సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ లో చేరి అనంతరం బిజినేపల్లి మండలం వెలుగొండ గ్రామ సర్పంచ్ గా ఎంపీటీసీగా వైస్ ఎంపీపీ గా 38 ఏళ్ళు ప్రజా ప్రతినిధిగా పనిచేశారన్నారు. సిపిఐ సామాన్య కార్యకర్త గా రాజకీయ జీవితం ప్రారంభించి మూడుసార్లు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎదిగారన్నారు. వెలుగొండలో వ్యవసాయ కూలీ పెంపు కోసం, జీతగాళ్ల వేతనాల పెంపు కోసం, జిల్లాలో పేదల కు ఇళ్ల స్థలాలు ,ఇండ్లు, ప్రభుత్వ భూములు, మత్స్య కార్మికుల సంఘాల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ప్రజల సమస్య ఎక్కడ ఉన్న అక్కడ ఆయన కనిపించే వారిని, దళిత, బడుగు ,బలహీన, మైనార్టీ వర్గాలకు కొండంత అండగా ఉండేవారన్నారు. ఎద్దు దాడిలో గాయపడి కాలక్రమైనా అనారోగ్యానికి గురై అసువులభాసారన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి ప్రజలకు తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లటమే నిజమైన నివాళి కాగలదన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా మాజీ అధ్యక్షులు పి. కళావతమ్మ, వనపర్తి మండల కార్యదర్శి జే రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జే నరేష్, నాయకులు కొండన్న, చిన్న వెంకటేష్, విష్ణు, అశోక్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు పకడ్బందీగా చర్యలు

జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 17(ప్రజా జ్యోతి):
పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు.శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లతో అమ్మ ఆదర్శ పాటశాల,ఏకరూప దుస్తులు,పాఠ్యపుస్తకాల పంపిణీ , ధరణి, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం,వరి కొనుగోలు,సి.యం.ఆర్. ధాన్యం అప్పగింత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివరిస్తూ వనపర్తి జిల్లాలో 537 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 183 పాఠశాలలు మన ఊరు మనబడి కార్యక్రమం కింద మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా 317 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు పనులు గుర్తించి మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికన నడుస్తున్నాయని తెలిపారు.పాఠశాలకు అవసరమైన విద్యుత్, తాగు నీరు,మరుగుదొడ్లు,ఇతర మరమ్మతు పనులు గుర్తించి చేపట్టడం జరుగుతుందన్నారు.పాఠశాలకు పునఃప్రారంభం అయ్యేలోగా పనులు పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇచ్చేందుకు గాను ఇప్పటికే అవసరమైన మేరకు బట్ట రావడం జరిగిందని, ఇతర మెటీరియల్ తెప్పించి మహిళా సంఘాల ద్వారా కుట్టించే ప్రక్రియ కొనసాగుతుందన్నారు.జిల్లాలోని 42681 విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించడం జరుగుతుందన్నారు.ఇందులో 22393 మంది అమ్మాయిలు,20288 అబ్బాయిలు ఉన్నట్లు తెలిపారు. ఏకరూప

దుస్తులు పాటశాల ప్రారంభం నాటికి విద్యార్థులకు అందించే విధంగా కార్యాచరణ ప్రణాళిక చేసుకొవడం జరిగిందన్నారు.వరి కొనుగోలు కేంద్రాల పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, రైతులు పండించిన ధాన్యం వర్షాలకు తడిచి నష్టపోకుండా ఎప్పటికప్పుడు సేకరించిన ధాన్యాన్ని తరలించేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మిల్లర్ల ద్వారా సి యం.ఆర్ ధాన్యం అప్పగింత పై పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన అన్ని పనులను సకాలంలో పూర్తి చేయాలి : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 17 :
ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ

పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు,ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్,ముసిని వెంకటేశ్వర్లు తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌళిక వసతుల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాలలను పునః ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని,ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని,వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్టలు చేరాయని,మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్టలు చేరతాయని సిఎస్ తెలిపారు.జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన స్వశక్తి మహిళా సంఘాలకు సభ్యులను గుర్తించి స్కూల్ యూనిఫాంలు కుట్టే ఆర్డర్ అందించాలని సి.ఎస్.కలెక్టర్లకు సూచించారు.పాఠశాలలు పున ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారం లు అందించే విధంగా సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు.ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తుల

సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని,వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు.ఎన్నికల నేపథ్యంలో జూన్ 7 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని,ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు.
ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని,మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని,అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా సత్వరమే కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ మాట్లాడుతూ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కనీస మౌళిక సదుపాయాలైన టాయిలెట్లు,త్రాగు నీరు,చిన్న చిన్న రిపేర్ల పనులు పూర్తి చేస్తున్నామని, చేసిన పనులను నమోదు చేసి సకాలంలో బిల్లులు చెల్లింపులు చేస్తున్నామని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, సకాలంలో రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నామని తెలిపారు.సీఎంఆర్ రైస్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తయిందని, త్వరితగతిన డెలీవరీ పూర్తి చేస్తామని అన్నారు.
ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్,డి ఆర్ డి ఓ నర్సింగ రావు,జిల్లా విద్యాశాఖ అధికారి ఇందిర, పంచాయతీరాజ్ ఈ ఈ విజయ్ కుమార్,పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ విమల తదితరులు పాల్గొన్నారు.

కాలజ్ఞాన తత్వాలు జాతికి అందించిన మహనీయుడు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

331వ ఆరాధన వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే17(ప్రజా జ్యోతి):
విశ్వకర్మల ఆరాధ్యదైవం,కాలజ్ఞాన తత్వాలు జాతికి అందించిన మహనీయుడు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి అన్నారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

331వ ఆరాధన వేడుకల్లో నిరంజన్ రెడ్డి పాల్గొని వారికి పూలమాలలు సమర్పించి ఘనంగా ఆరాధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్ర స్వామి వారు గొప్ప కాలజ్ఞానీ అని భవిష్యత్తు వివరించి లోకకళ్యాణం కోసం కృషి చేశారని అన్నారు.జాతి,కులం మతం ప్రాంతం వర్ణం వంటివి లేవని అందరూ సమానమని అన్నారు.

కార్యకర్తలకు తాను అండగా ఉంటా

వనపర్తి పట్టణం నాగవరం గ్రామానికి చెందిన నాయిబ్రహ్మణ కృష్ణయ్య ఇటీవల మరణించారు.తాను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయినందున మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కృషి మేరకు పార్టీ నుంచి భీమా క్రింద రూ.2లక్షలు మంజూరు చేయించారు.ఇట్టి చెక్కును ఆయన భార్య నాగమ్మకు స్వయంగా నిరంజన్ రెడ్డి అంద జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,నరేష్,సయ్యద్.జమేల్,మోహన్,ప్రేమ్ కుమార్, కృష్ణయ్య, ఆంజనేయులు, ఎన్.రమేష్, జోహేబ్ హుస్సేన్ పాల్గొన్నారు.

కవితా సంపుటిని ఆవిష్కరించిన మాజీ మంత్రి. సింగిరెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 17(ప్రజా జ్యోతి):
కవి వనపట్ల సుబ్బయ్య, సంగిశెట్టి శ్రీనివాస్ లు రచించిన మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తిదాయక కవితా సంపుటిని శుక్రవారం మాజి

మంత్రి.నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి మహానుభావుల చరిత్ర,వారు అనుసరించిన స్ఫూర్తిదాయక విధానాలు వెలుగులోకి తెస్తూ నేటి ప్రజలకు నైతికవిలువలు అందిస్తున్న వనపట్ల సుబ్బయ్య , శ్రీనివాస్ లు అభినందనీయులని అన్నారు.స్వతహాగా తాను పుస్తక పఠనం అలవాటుగా ఉన్నవాని అని, పుస్తక పఠనం వల్ల విజ్ఞానంతో పాటు పదిమందికి ఆదర్శంగా నిలిచే నిర్ణయాలు తీసుకోవడానికి దోహద పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సమాజ విశ్లేషకులు టెలిఫోన్ బలరాం,మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కుమార్,సురేందర్,నరసింహ చిట్యాలరాము,గోపాల్ నాయక్,బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మిడ్జిల్ మే 17 (ప్రజా జ్యోతి బ్యూరో)
రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ మిడ్జిల్ మండల పరిధిలోని రాణి పేట గ్రామంలో ఏర్పాటు చేసిన పి.ఏ.సి.ఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం లో ధాన్యం తూకం,తేమ శాతం పరిశీలించారు. ధాన్యం కొనుగోళు ,రవాణా,ట్యాబ్ ఎంట్రీ గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తడవకుండా టార్పా లిన్ లతో కవర్ చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బంది లేకుండా టోకెన్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, అదే రోజు ధాన్యాన్ని మిల్లు లకు రవాణా చేయాలని ఆదేశించారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేసి, ట్రక్ షీట్ జనరేట్ చేసి మూడు రోజుల్లో రైతులకు చెల్లింపు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ రిజర్వేషన్లపై ఉత్కంఠ..

•సర్పంచ్ ఎన్నికలపై చర్చోప చర్చలు.
•ఆశా వహుల్లో అయోమయం..
•పంచాయతీ ఎన్నికలలో పాత రిజర్వేషన్లు కొనసాగేనా..
•కొత్తవి వచ్చేనా..!

కేసముద్రం, మే 17(ప్రజా జ్యోతి): పంచాయతీ రిజర్వేషన్లపై పల్లెల్లో ఉత్కంఠ నెలకొంటుంది.తెలంగాణ రాష్ట్రంలో 2024 జనవరి 31 తో గ్రామపంచాయతీ పాలకవర్గం పదవి కాలం ముగిసింది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది .దీంతో గ్రామాలలో రిజర్వేషన్లపై తీవ్ర చర్చ కొనసాగుతుంది. పంచాయతీ ఎన్నికలలో పాత రిజర్వేషన్లే కొనసాగిస్తారా...? లేదా కొత్త రిజర్వేషన్లు ప్రకటిస్తారా..? అనే దానిపై పల్లెల్లో తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ఆయా జిల్లా అధికారులు సామాజిక వర్గాలవారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. గత ఎన్నికల రిజర్వేషన్లే రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తారా... లేదా కొత్త రిజర్వేషన్ ప్రకటిస్తారనే దానిపై ఉత్కంఠ గా రాష్ట్ర వ్యాప్తంగా నెలకొంది. సర్పంచ్ ఎన్నికల కోసం సిద్ధమవుతున్న స్థానిక నాయకులు రిజర్వేషన్ గురించి టెన్షన్ పడుతున్నారు .గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్ట సవరణ చేసి రిజర్వేషన్లు 10 సంవత్సరాలుగా మార్చింది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అవి మారుస్తారా.. లేదా పాత రిజర్వేషన్ల ప్రకారమే గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహిస్తారా అనేది ప్రభుత్వం తేల్చాల్సి ఉంది.పాత రిజర్వేషన్ కొనసాగిస్తే ప్రస్తుతమున్న సర్పంచులు చాలామంది మరోసారి రంగులు మార్చుకొని పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా భావిస్తున్నారు .అయితే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడం ప్రభుత్వం తీసుకునే నిర్ణయం పై ఆధారపడి ఉంటుంది. గత పది సంవత్సరాలు కాలంలో 90 శాతం గ్రామాలలో బిఆర్ఎస్ సర్పంచ్ లే ఉన్నారు. ఇటీవల నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరుణంలో రిజర్వేషన్లు మారిస్తే ఇప్పుడు ఉన్న సర్పంచులు మరోసారి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండడంతో వారి ఆశలు గల్లంతయ్యే అవకాశం ఉంది. ఆశ వహుల్లు అయోమయంగా ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థల్లో ప్రజలు స్థానికులను అందుబాటులో ప్రజల మధ్య ఉండే ప్రజా సమస్యలు తీర్చే వ్యక్తులపై దృష్టి సారించి తమ ఓటు స్థానిక సంస్థల్లో వృధా కాకుండా కష్టపడే వ్యక్తులకే గ్రామాన్ని అభివృద్ధి చేసే వ్యక్తులకే స్థానిక సంస్థల్లో గెలిపించే ఆలోచనలో ప్రజలు ఉంటారు. మరి పంచాయతీ ఎన్నికల్లో ఏ పార్టీ జెండా ఎగరవేస్తుందో వేచి చూడాల్సిందే.

బీసీ రిజర్వేషన్లు పెంచకుంట స్థానిక ఎన్నికలు నిర్వహించొద్దు
చిట్యాల వీరన్న: కేసముద్రం మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు.

రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లుగా తెలుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర కులగన చేపట్టాలని నిర్ణయం తీసుకుని అందుకోసం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశారని కులగణన చేపట్టడానికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 26ను విడుదల చేసి రూ. 150 కోట్ల బడ్జెట్ ను కూడా విడుదల చేసింది. కుల గణన లేకుండా బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు రాజకీయంగా నష్టపోతాం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే కుల గణన చేపట్టి బీసీలకు న్యాయం చేయాలి.

అకాల వర్షానికి పిడుగు పడి బర్రె మృతి

పాలకుర్తి మే 17(ప్రజా జ్యోతి) నిన్న కురిసిన అకాల వర్షానికి మం డలంలోని హరిజన కాలనీ గ్రామపంచాయతీ చెందిన ఐలేని దేవేందర్ రావుకు చెందిన బర్రె పిడుగు పడి మృతి చెందినది.గురువారం రాత్రి కురిసిన అకాల వర్షనికి ఆరుబయట కట్టేసిన భార్రే పై పిడుగు పడ డంతో అక్కడికక్కడే మృతి చెందిందని చనిపోయిన బర్రె విలువ సు మారు 70000 ఉంటుందని బాధితుడు దేవేంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మృతి చెందిన బర్రె యజమాని కి నష్ట పరిహారమిచ్చి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్‌ను గెలిపించాలి

తొర్రూరు, మే 17 (ప్రజా జ్యోతి): త్వరలో జరగబోయే ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు కోరారు. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మావిడాల యశస్విని రెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కెసిఆర్ వరి వేస్తే ఉరి అని మాట్లాడారని, ఆనాడు రైతులు వరి పంట పండిస్తే పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు నేడు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే రైతులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతారన్నారు.ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ అవుతుందన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మొద్దన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి,1వ వార్డు కౌన్సిలర్ భూసాని రాము, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు కందాడి అచ్చిరెడ్డి,నల్లమాస సమ్మయ్య, ధరావత్ సోమన్న,నల్లపు రాజు, దీకొండ మధు,సురేందర్,అరవింద్, రాంబాబు,మహబూబ్ రెడ్డి,జలగం వెంకన్న, కుమార్ యాదవ్, చంటి,వెలుగు మహేశ్వరి,తాటికాయలు రాణి, జాటోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

కేసముద్రం,మే 17 (ప్రజా జ్యోతి): కేసముద్రం విలేజ్ లోని శ్రీ గోవింద మాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో వైశాఖ శుద్ధ దశమి సందర్భంగా శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధన మహోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బొల్లోజు నర్సింహచారి , చిట్టోజు రమణాచారి ,తుమ్మనపల్లి జితేందర్ రావు ,యాకయ్య, చారి , బొల్లోజు శ్రీనివాసచారి, బొల్లోజు ఉపేంద్ర చారి, సమీంద్ర చారి, జనార్ధన చారి, అరేందుల కుమారస్వామి, బొల్లోజు వెంకటేశ్వరాచారి , బొల్లోజు ప్రార్థనాచారి , బొల్లోజు రమేష్, భక్తులు మహిళలు రాధిక ,రేణుక, స్వరూప, అనుష, అక్షయ, కరుణ , స్వప్న ,పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి

వాజేడు, ప్రజాజ్యోతి: ఈనెల 27న జరిగే వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి సందర్శించి పోలింగ్ కేంద్రంలోని మౌలిక వసతులను పరిశీలించి ఎన్నికల సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సంబంధించి పకడ్బందీగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల కోసం ఎన్నికల సిబ్బంది మౌలిక వసతులను కల్పించి ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. అనంతరం పోలింగ్ సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. పట్టబద్రుల ఓటర్లు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీకాంత్, డిటి రాహుల్ చంద్ర వర్మ, ఆర్ఐ కుమారస్వామి, గ్రామపంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదు

•రోడ్డెక్కి ధర్నా చేయడం సిగ్గుచేటు.
•కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి
•కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పక్కా అమలు చేస్తుంది
•కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి.

కేసముద్రం ,మే 17 (ప్రజా జ్యోతి): రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అమీనాపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గురువారం నాడు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి మార్కెట్ ముందు రైతులకు ఏదో అన్యాయం జరుగుతున్నట్లుగా ధర్నా చేయడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ నాయకులు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రూపాయలు లక్ష రుణమాఫీ చేస్తానని చేయకపోవడం చాలాసార్లు వర్షాలతో రైతులు పంట నష్టం అయినప్పుడు ఒక పైసా కూడా ఇవ్వని బిఆర్ ఎస్ ప్రభుత్వం కేంద్రంలో బిజెపి రైతుల వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చినప్పుడు దానికి మద్దతుగా పలికిన మీరు నేడు రైతుల గురించి మాట్లాడేది నైతిక విలువలను కోల్పోవడం అని అధికారంలో ఉన్నప్పుడు దొడ్డు రకం వరిని పండించాలని బలవంతంగా రైతులను వ్యవసాయ శాఖతో చెప్పించి వ్యాపారస్తులకు దొడ్డు రకం వరి ధాన్యం విత్తనాలు అమ్మితే కేసులు పెడతామని బెదిరించి నేడు రైతులు దొడ్డు రకం ధాన్యం అయితే దిగుబడి ఎక్కువగా వస్తుంది. సన్నరకం రాదు అని చెప్పిన టిఆర్ఎస్ నాయకులు ఆనాడు రైతుల బాగోగులు గుర్తుకు రాలేదా అని ఎద్దేవా చేశారు .ఏదో చేసినట్టుగా రోడ్డెక్కి సన్నధాన్యానికి దొడ్డు రకం ధాన్యానికి రూ. 500 బోనస్ ఇవ్వాలని మాట్లాడడం రైతులకు రుణమాఫీ చేయాలని విడ్డూరంగా పలకడం సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన విష యం మీకు తెలియదా ...?అని తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలను నెరవేర్చి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లడం జరిగింది దానికి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులది విజయమని తెలిసి టీఆర్ఎస్ నాయకులు ఏమి చేయాలో తెలియక రైతుల కోసం అని మాట్లాడడం అవివేకానికి నిదర్శనమని ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ పక్కా అమలు చేసి రైతుల వెన్నంటి ఉండి రైతు పక్షపాతిగా పరిపాలన చేస్తుందని కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే తగిన బుద్ధి ప్రజలు చెప్తారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, పోతుల రవి ,లింగాల నేతాజీ, మందుల కృష్ణమూర్తి, వేల్పుకొండ ఏలియా, కొనకండి మహేందర్ రెడ్డి ,లకావత్ బాలునాయక్, కొనకంటి యాకయ్య, సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, కొనకంటి వెంకట్ రెడ్డి, కొనగంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం

-హమాలీల కొరతతో నత్త నడకన కాంటాలు
-జిల్లా యంత్రాంగం ఐకెపి సెంటర్లను సందర్శించాలని రైతుల విజ్ఞప్తి

వర్ధన్నపేట మే 17 (ప్రజా జ్యోతి) : ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతుకు అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తడిసిన ధాన్యం ఒకపక్క కాంటాలు ఆలస్యం మరోపక్క హమాలీల కొరతతో ధాన్యం కాంటాలు కాక భారీగా నష్టపోతున్న అన్నదాతలు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట లో కురిసిన అకాల వర్షానికి అన్నదాతల వరి ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి. పట్టణం తోపాటు మండలంలోని ఇల్లంద మార్కెట్ యార్డులో ఐకెపి ఆధ్వర్యంలో చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు రాత్రి కురిసిన వర్షానికి తడిసి ముద్ద అయినాయి వాటి నిర్వహణ పట్ల ఐకెపి సంఘాల బాధ్యులు పట్టించుకోకుండా వదిలేశారు. దీనికి తోడు గత కొన్ని రోజులుగా ఇక్కడ కాంటాలు వేస్తున్న హమాలీలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు అని అన్నదాతలు ఆవేదన వ్య క్తం చేశారు. ముడుపులు ఇచ్చిన వారికే ముందుగా కాంటాలు పెట్టి బస్తాలను మిల్లులకు తరలిస్తున్నారు. మ్యాచింగ్ ఉండి చాలా రోజుల క్రితం ధాన్యం రాశులను మార్కెట్కు తీసుకువచ్చిన పట్టించుకోవడంలేదని కొంత మంది డబ్బులు ఇవ్వడంతో వారి ధాన్యాన్ని పంపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇక వర్ధన్నపేట పట్టణంలో హమాలీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎవరి ధాన్యం రాశులనైనా కంటాలు పెడితే ముడుపులు చెల్లించాల్సిందే. డబ్బులు ఇచ్చిన వారు కాంటాలు పెడతామని లేకుంటే లేదని తేల్చి చెప్పడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హమాలీలపై చర్యలు తీసుకోవాలని వరి ధాన్యం రైతులు డిమాండ్ చేస్తున్నారు. మార్కెట్కు వచ్చిన ధాన్యాలను రైతుల వివరాలను వరుస క్రమంలో తీసుకొని వారికి నెంబర్లు కేటాయించి ఇవ్వాల్సి ఉండగా ఐకెపి నిర్వాహకులు సైతం చేతివాటం ప్రదర్శిస్తూ రైతులను నట్టేట మంచుతున్నారు అని ఆరోపించారు. తద్వారా అకాల వర్షంతో పండించిన పంట నీటి పాలవుతోంది. హమాలీల వేధింపులు ఐకెపి నిర్వాహకుల అలసత్వంతో ధాన్యం రాశులు నీటిలో కొట్టుకుపోతున్నాయి. రాత్రి తడిసిపోవడం ఉదయం ఆరబెట్టడం అన్నదాతలకు నరకయాతనగా మారింది. వెంటనే జిల్లా యంత్రాంగం మార్కెట్ యార్డ్ ఐకెపి సెంటర్లు సందర్శించి రైతులకు న్యాయం చేయాలి తడిసిన వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు

-బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి

వర్ధన్నపేట మే 17 (ప్రజా జ్యోతి): గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని గ్యారెంటీ పథకాలన్నీ అమలు చేస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు. అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న అన్ని హామీలను నెరవేరుస్తామని ప్రజలకు హామీ ఇచ్చి మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు పరచలేక రాష్ట్రాన్ని మరింత అప్పుల్లోకి నెట్టి వేస్తూ ప్రజలపై భారాన్ని మోపుతూ అప్పుల కోసం బ్యాంకుల వద్ద తిరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ లీడర్లు ఇతర పార్టీలను విమర్శించడం సబబు కాదు అని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇండియా కూటమి ఏర్పరచుకొని ఎన్నికల్లో పాల్గొంటున్న కాంగ్రెస్ పార్టీ పంజాబ్ , బెంగాల్లో మిత్రపక్షాలతో సఖ్యత లేక వారిపై పోటీ చేయడం ద్వారా మొత్తం కూటమి ఒకటేనని చెప్పడం ఎలా వీలవుతుంది అని ప్రజలు కాంగ్రెస్ కూటమిని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రాగానే రైతులకు ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ ఊసు ఎత్తకుండా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... సన్న రకం ధాన్యాన్ని పండించిన వారికే బోనస్ ఇస్తామని చెప్పడం హాస్యాస్పదమని ఈ ముచ్చట ఎన్నికల ముందే చెప్పాల్సిందని ప్రజల్ని మోసం చేసి ఓట్లు వేయించుకున్న తర్వాత ఇప్పుడు చెప్పడం విడ్డూరంగా ఉందని మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు 2500 భృతి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఆ పథకం గురించి ఆలోచించకపోవడం విడ్డూరం . రెండు వేల రూపాయల ఉన్న పెన్షన్ 4000 చేస్తామని చెప్పి ప్రజల్ని మోసం చేసి అన్ని రకాలుగా దగా చేస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే స్థానిక సంస్థల్లో దెబ్బతినక తప్పదని ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని అమ్ముడుపోయే నాయకులు ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ బాగుపడదని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకొని ఇతర పార్టీలను విమర్శించడం మానుకొని వారు పార్టీలో జరుగుతున్న లొసుగులను సరిదిద్దుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు మహేందర్ రెడ్డి సలహా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే పోరాటం ఉధృతం చేస్తామని గ్రామాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకుల్ని తిరుగ నీయకుండా ప్రజలతో మమేకమై పోరాడుతామని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

విద్యార్థులకు కొయ్యూర్ ప్రెస్ క్లబ్‌లో సన్మానాలు

ప్రజాజ్యోతి, మల్హర్ రావు,17 మే.: అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 542 ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన మరియు మండలంలో ఐదు జిల్లా పరిషత్ పాఠశాలలు, కాస్టూబ్బా ఆశ్రమ,మోడల్ పాఠశాలల్లో 10వ తరగతిలో టాపర్స్, మండల కేంద్రమైన తాడిచెర్ల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ టాపర్ గా నిలిసిన విద్యార్థులకు ఈనెల 19న ఆదివారం కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా సన్మానం మహనీయుల చరిత్ర పుస్తకాల పంపిణీ అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశాల మేరకు ఉంటుందని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ కాళేశ్వరం జోనల్ యూత్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్,సొసైటీ సభ్యుడు శనిగల లక్ష్మన్ తెలిపారు.

శుక్రవారం మండలంలో ని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభా చూపిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు సొసైటీ తరుపున ఆదివారం రోజున ఉదయం 10 గంటల కు ఘన సన్మానం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రతిభా చాటిన విద్యార్థుల పెరు నమోదు కోసం 9542191155, 9391673460 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి

పాలకుర్తి మే17(ప్రజా జ్యోతి): వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి కసిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బాజాప నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాద్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలుగా నమ్మిన సిద్ధాంతం కోసం నిస్వార్థంగా కృషి చేస్తున్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని గెలిపిస్తే మండలిలో నిరుద్యోగుల పక్షాన, విద్యార్థుల పక్షాన, విద్యారంగం పట్ల కొనసాగుతున్న వివక్ష పై ప్రభుత్వం తో కొట్లాడే అవకాశం ఉంటుంది అని తెలిపారు. మేధావులు, నిరుద్యోగులు, విద్యార్థులు విజ్ఞతతో ఆలోచించి ప్రజల పక్షాన నిలబడి కొట్లాడే ప్రశ్నించే గొంతుక గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, జిల్లా కార్యదర్శులు మోడపల్లి సోమన్న, సాయిని ఝాన్సీ,గడ్డం నరేందర్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, నవీన్ రెడ్డి, వివిధ మండల అధ్యక్షులు పల్లె కుమార్,దుంపల సంపత్, బొచ్చు సురేష్, వడ్లకొండ రవి, బొమ్మనబోయిన సుధాకర్, ఉపేందర్, సత్తెన్న, బూత్ కోఆర్డినేటర్ లు ముంజాల శ్రీనివాస్, అనిల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

2018 డిసెంబర్ 1వ తేదీ నుండి రుణమాఫీ అమలు చేయాలి

* ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ధరణి రైతు సంక్షేమ సంఘం రైతులు

వర్ధన్నపేట/ పర్వతగిరి, మే 17 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొన్నిటిని అమలుపర్చి పార్లమెంటు ఎన్నికలకు వెళ్లిన విషయం తెలిసిందే. అలాగే ఇటీవల సీ.ఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దృష్టి పెడతానని చెప్పడం ద్వారా 2018 డిసెంబర్ 1వ తేదీ నుండి బ్యాంకులో రుణలు తీసుకున్న రైతులకు రుణమాఫీ పథకాన్ని వర్తింపచేయాలని ధరణి రైతు సంక్షేమ సంఘం పర్వతగిరి మండల రైతులు కోరుతున్నారు. ఇటీవల పలు పత్రికల్లో 2019 ఏప్రిల్ 1వ తేదీ నుండి, 2023 డిసెంబర్ 10వ తేదీ లోపు అప్పులు తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తిస్తుందని వచ్చిన దానిపై, కొంత వెసులుబాటు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కీర్తిశేషులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేవలం ముగింపు తేదీ మాత్రమే ప్రకటించి, అంతకుముందు ఉన్న రైతుల పాత బకాయిలు మొత్తము రుణమాఫీ చేశారని, అలాగే అప్పులు చెల్లించిన రైతులకు కూడా ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున బోనస్ కూడా ఇచ్చారని, సీఎం రేవంత్ రెడ్డి రైతుల కోరికను మన్నించి 4 నెలల సమయం వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రైతులకు ఎంత అప్పు తీసుకున్నా కానీ, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ధరణి రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొల్లూరి దేవేందర్, ప్రధాన కార్యదర్శి బక్కి రాజు, ఉపాధ్యక్షుడు బక్కి శ్రీనివాస్ సభ్యులు వర్ధనేని కేశవరావు, కొల్లూరి వెంకటస్వామి, కొల్లూరి మల్లయ్య, ఎండి యాకూబ్, బక్కి యాకయ్య, చిరుకొండ అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణంకు విరాళం అందజేత

హుజూర్ నగర్ మే 17 (ప్రజా జ్యోతి)
శ్రీ మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు నూతనంగా నిర్మాణం గావించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ నిర్మాణం కు

హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ముక్కా నరసింహారావు వారి కుమారులు ముక్కా పృథ్వీ కుమార్(వాసవి సేన అధ్యక్షులు), పునీత్ వారి కుటుంబ సభ్యులు 51,116 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పృథివీ కుమార్ మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి విరాళం అందించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి సేన మహిళా అధ్యక్షురాలు తమ్మన సుజాత, నాగేశ్వరరావు , గిల్లి విద్యాసాగర్, ఓరుగంటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ ప్రారంభించిన జెడ్పిటీసి

నాంపల్లి, మే,17(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్బిఐ బ్యాంకు పక్కన ఆంజనేయం సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్ షాపు ప్రారంభ

కార్యక్రమానికి నాంపల్లి జెడ్పిటిసి ఏవి రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వివిధ రకాలైన పంట పొలాల గింజలు, మందులను రైతులు కొనుగోలు చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, కోట రఘు నందన్, ఈద శేఖర్, దోటీ పరమేష్, కత్తుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

సర్కులర్ నెంబర్ 333ను రద్దు చెయ్యాలి....

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్

కొండమల్లేపల్లి మే 17 ప్రజా జ్యోతి:
కొండమల్లేపల్లి మండలం కొల్ ముంతల్ పహాడ్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశంలో కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ పనులకు నిధులు కుదిస్తూ నేషనల్ మానిటరింగ్ మొబైల్ సిస్టం పద్ధతి ద్వారా కూలీల హాజరు కోసం తెచ్చిన సర్కులర్ నెంబర్ 333 రద్దు

చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు.ఆన్ లైన్ ఫొటోస్ అప్లోడ్ పేరుతో ఉపాధి హామీ పథకం పనికి దూరం చేస్తుందని ఆరోపించారు. పని ప్రదేశంలో ఫోన్ సిగ్నల్స్ లేని దగ్గర ఫొటోస్ అప్లోడ్ కాకుంటే పనిచేసిన కూలీలకు వేతనాలు నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి ప్రభుత్వం ఏర్పడి నాటినుండి నేటి వరకు ఉపాధి కూలీలకు పారా పలుగు, తట్ట ,గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వలేదు పని దగ్గర నీడకు టెంట్లు, మెడికల్ బాక్స్, త్రాగునీరు సౌకర్యం కల్పించడం లేదని వారు అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా రోజు కూలి 600 రూపాయలు 200 రోజులు పని దినాలు కల్పించి మనిషికో ఉపాధి జాబ్ కార్డు ఇవ్వాలని క్యూబిక్ మీటర్లు కొలతలు ఉపాధి పనిలో రద్దుచేసి మొబైల్ సిస్టం పద్ధతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ కూలీలు వాస్కులయాదయ్య ,యాదమ్మశాంతి తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

చౌటుప్పల్ మే 17 (ప్రజా జ్యోతి)
అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండి పాషా డిమాండ్

చేశారు.శుక్రవారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్లో అకాల వర్షం కు తడిసిన ధాన్యం ను సిపిఎం, రైతు సంఘం నాయకులు పరిశీలించారు.
ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండి పాషా, రైతు సంఘం మున్సిపల్ అధ్యక్షుడు ఆకుల దర్మయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి 15 రోజులు గడుస్తున్న కొనుగోలు నిర్వాకులు కాంట పెట్టకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.కొనుగోలు నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే వరి ధాన్యం నీళ్లలో కొట్టుకుపోయిందని ఆరోపించారు.అన్నదాతను ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని పేర్కొన్నారు. తడిసిన వరి ధాన్యం కు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. కోనుగోలు పక్రియను వేగవంతం చేయకుండా నిర్లక్ష్యం చేస్తే జాతీయ రహదారి 65 ని దిబ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిటీ సభ్యుడు కరుణాకర్,ఉష్కాగుల శీను, బత్తుల దాసు, బావుండ్ల పల్లి స్వామి, బత్తుల లక్ష్మయ్య, నెల్లికంటి నరసింహ, బొమ్మ కంటి కృష్ణ, గుణముని రాములు, కలకుంట్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు జూన్ 05 వరకు పూర్తి చేయాలి

పాఠశాలలో పరిశుభ్రత బాధ్యత గ్రామపంచాయతీలదే
రామన్నగూడెం ప్రాథమిక పాఠశాల పనులు ఆకస్మిక తనిఖీ
జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 17(ప్రజాజ్యోతి):
అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేసి జూన్ 5 నాటికల్లా పూర్తి చేసి పిల్లలకు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం జరుగుతున్న పనులు వెగవంతం చేయాలని తెలిపారు. పాఠశాలలో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలన్నారు.పనులను నాణ్యమైన మెటీరియల్ కొనుగోలు చేసి పూర్తి చేయాలన్నారు.పాఠశాలలో ముఖ్యంగా త్రాగునీరు,మరుగుదొడ్లు,ఫ్లోరింగ్,విద్యుత్తు పాఠశాల గదిలోని బ్లాక్ బోర్డుల పనులను త్వరగా పూర్తిచేసి అందజేయాలన్నారు.పాఠశాలలో పారిశుధ్యం పనులు గ్రామపంచాయతీ సిబ్బంది చూడాలని వారిదే బాధ్యతని కలెక్టర్ పేర్కొన్నారు.రామన్నగూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండటం గమనించిన కలెక్టర్ పంచాయతీ సెక్రెటరీ అనిత పై అసహనం వ్యక్తం చేశారు.ప్రహరీ ఒకచోట కూలిపోవడం గమనించిన కలెక్టర్ వెంటనే పనులు పూర్తి చేయాలని కలెక్టర్ టి డబ్ల్యూ ఐ డి సి ఏఈ రమేష్ కు కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఇప్పటివరకు టీఎస్ఈ డబ్ల్యూ ఐ డి సి శాఖ ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు 533 పాఠశాలలు గుర్తించగా 506 పాఠశాలలో గ్రౌండ్ చేయడం

జరిగిందని,ఇప్పటివరకు 165 పనులు పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఏ ఈ రమేష్ కుమార్ గ్రామపంచాయతీ సెక్రటరీ అనిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పును తగ్గిస్తే లక్షల ప్రాణాలు కాపాడొచ్చు

జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి
అసంక్రమిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 17(ప్రజాజ్యోతి):
ఉప్పు వాడకం అధికం కావడం వల్ల అధిక రక్తపోటు,గుండె

జబ్బులు,గుండెపోటు సంభవించే అవకాశం ఎక్కువగా ఉన్నదని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం అన్నారు.సూర్యాపేటలోని వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో వైద్య సిబ్బందికి బీపీ పరీక్షలు నిర్వహించారు.అందులో భాగంగా మాట్లాడుతూ రక్తపోటుని తరచుగా పరీక్షించుకోవాలని,అధిక రక్తపోటు ఉన్నవారు ప్రతిరోజు తగు జాగ్రత్తలు తీసుకోవాలని క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు.రోజుకు ఒక టీ స్పూన్ కంటే ఎక్కువ ఉప్పు తింటే రక్తపోటు పెరుగుతుందని తెలియజేశారు.ఉప్పు వాడకాన్ని తగ్గిస్తే ఏటా లక్షల మంది ప్రాణాలు కోల్పోకుండా కాపాడవచ్చని తెలిపారు.5 గ్రాముల పరిమితి కంటే ఉప్పు తీసుకుంటే అధిక ముక్కు ఉంటుందని ఎక్కువ ఉప్పు కలిగిన ఆహార పదార్థాలు తినడం వల్ల అన్నాశయ క్యాన్సర్,ఊబకాయం,ఆస్టియో పోరోసిస్,మెనియర్స్,మూత్ర పిండాల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదని తెలిపారు.అధిక ఉప్పు వాడకం వల్ల బీపీ పెరిగి మరణాలు సంభవిస్తున్నాయి అని తెలిపారు.తాజా,తక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారం తినడం ద్వారా ఉప్పు వాడకాన్ని తగ్గించొచ్చని సూచించారు.జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ జీవనశైలి వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రోగ్రాం అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కనీసం అరగంట వ్యాయామం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,డాక్టర్ వెంకటరమణ,డాక్టర్ జయ శ్యాంసుందర్,సాంబశివరావు, అంజయ్య,శ్రీనివాస్, యమున,ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

షాపుల యాజమానులకు బెదిరింపు కాల్స్

మరో రెండు గంటల్లో మీ షాప్ పై ఐ టి దాడులు....15వేలు ఇస్తే రాకుండా మేనేజ్ చేస్తా...!
మిర్యాలగూడ లో పలు షాపుల యాజమానులకు ఐటీ ఆఫీస్ నుండి అంటూ బెదిరింపు కాల్స్
సోషల్ మీడియాలో హల్ చల్.. పెదవి విప్పని వ్యాపారులు

మిర్యాలగూడ, మే 17, (ప్రజా జ్యోతి):
హలో.. నేను ఐటీ ఆఫీస్ నుంచి మాట్లాడుతున్న... మరో రెండు గంటల్లో మీ షాప్ పై మా అధికారి తనిఖీలకు వస్తున్నారు... రికార్డులను సిద్ధం చేసుకోండి....లేకపోతే కొంతమంది షాపు వాళ్లు ఐటీ తనిఖీలు లేకుండా ఫార్మాలిటీ ఇస్తున్నారు...మీరు కూడా అలా ఫార్మాలిటీ 15వేలు ఇస్తే... మా సార్ మీ షాపు వద్దకు రాకుండా చూస్తా..... అది మీకు ఇష్టమైతేనే వెంటనే ఫోన్ పే చేయండి.... ఇదీ...గత నాలుగు రోజులుగా మిర్యాలగూడలో కొంతమంది షాపుల యజమానులకు వస్తున్న ఫోన్ కాల్స్...ఈ విషయం పై భయభ్రాంతులకు గురవుతున్న కొందరు షాపు యజమానులు విషయం బయటికి చెప్పక పోయినప్పటికీ.... ఇదే విషయం ఫోన్ కాల్ రికార్డింగ్స్... సోషల్ మీడియాలో హల్ చల్ అవుతుంది. పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణంలో బడా రైస్ మిల్లులతోపాటు, కార్పొరేట్ మాల్స్, కోట్లలో టర్నోవర్ కలిగిన వ్యాపార సంస్థ లు ఉన్నాయి. అనేక వ్యాపార సంస్థలు ప్రభుత్వానికి లెక్కలు చూపని జీరో దందాలు నడుపుతున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు పలు రైస్ మిల్లులపై ఐటి శాఖ అధికారులు రోజుల తరబడి విస్తృతంగా దాడులు నిర్వహించిన సంగతి పాఠకులకు విధితమే. కాగా ఇంతకాలం స్తబ్దుగా ఉన్న తరుణంలో గత నాలుగు రోజులుగా కొన్ని పెద్ద షాపుల యజమానులకు ఐటీ శాఖ కార్యాలయం నుండి చేస్తున్నామంటూ ఒక వ్యక్తి ఫోన్ చేసి రికార్డులు సిద్ధం చేసుకోవాలని,మరో రెండు గంటల్లో దాడులు జరుగుతాయని బెదిరిస్తూనే.. సార్ ను నేను మేనేజ్ చేస్తాను 15 వేల రూపాయలు వెంటనే ఫోన్ పే ద్వారా చెల్లించాలని, ఆ ఫోన్ పే నెంబరు ఐటి శాఖ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ది అంటూ నమ్మ పలుకుతున్నాడు. పైగా మీకు ఇష్టమైతేనే అంటూ చెబుతుండటంతో భయభ్రాంతులకు

గురైన కొందరు ఇప్పటికే 15వేల నగదు చెల్లింపులు జరిపారని, మరికొందరు ఇవి ఫేక్ కాల్స్ గా గుర్తించి మాటలతో మభ్యపెట్టారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అధికారి నంటూ వ్యాపారితో మాట్లాడిన మాటల రికార్డింగ్ ను కొందరు సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపుల్లో పెట్టడం తో ఈ విషయం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

దోపిడికి నిలయాలుగా ఐకెపి కేంద్రాలు

మహిళా సంఘాల పేరుతో రాజకీయ నాయకులే ఐకెపి సెంటర్ల నిర్వహణ
రైతు నెత్తిన శటగోపం పెడుతున్న నిర్వాహకులు
దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించని తీరుగా నిర్వాహకుల వైఖరి
రైతుల నుండి క్వింటాకు 70 రూపాయల వరకు అధికంగా వసూలు

తిరుమలగిరి మే 17 (ప్రజా జ్యోతి) :
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలోని గ్రామాలలో దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించడు అన్న విధంగా తయారైన ఐకెపి కేంద్రాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు జిల్లా మంత్రులు తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే వీరంతా కలిసి ఐకెపి కేంద్రాలతో పాటు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు దానాన్ని తరలిస్తే అక్కడ దోపిడీ మాత్రం జోరుగా

కొనసాగుతుందని రైతులు తెలిపారు రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అమలవుతున్న నేటి వరకు రైతుల ఖాతాలో డబ్బులు జమ కాలేదని కాగా ఐకెపి కేంద్రాల నిర్వాహకులు రైతుల నుండి వారి అమాయకత్వాన్ని నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకుని నిర్వహకులు రైతుల నుండి ధాన్యం కాట వేయడానికి రైతు దగ్గర నుండి ఒక డబ్బా దానితోపాటు అమాలి లారీ తో పాటు పలు పేర్లతో సుమారు ఒక్కొక్క రైతు నుండి కింటాకు 70 రూపాయలు వసూలు చేస్తున్నారని రైతులు నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి అసలే గత వారం రోజులుగా విపరీతంగా వర్షాలు కూడిన జల్లులు పడుతుండడంతో తమ ధాన్యం తడిసి గిట్టుబాటు ధర వస్తుందో రాదో అని రైతులు ఆందోళన చెందుతున్నారని వారి ఆందోళన ఆసరాగా చేసుకున్న నిర్వాహకులు ఇష్టానుసారంగా ప్రతి రైతు దగ్గర నుండి విపరీతంగా డబ్బులు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి గతంలో పలుమార్లు సంబంధిత అధికారులకు తెలిపిన తమకు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని అని రైతులు ఆరోపిస్తున్నారు వారికి వీరికి కొంత మేరకు వాటా ఉన్నట్లు తెలుస్తుందని గతంలో అధికారులు ఎన్నికల బిజీలో ఉండేవారు తమకేమీ పట్టనట్లు వివరిస్తూ ఐకెపి పిఎసిఎస్ నిర్వాహకులతో పాటు లారీ ధాన్యం రవాణా కోసం కేటాయించిన కాంట్రాక్టర్లు రైతులు నుండి ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు రైతులు తెలిపారు ఒకవేళ ఎవరైనా డబ్బులు ఇవ్వని పక్షంలో వారి ధాన్యాన్ని రవాణా చేయకుండా రోజుల తరబడి కల్లాలలోనే ఉంచుతున్నారని ఇప్పటికే వందల క్వింటా ల దాన్యం తూకం వేయడంలో వేరు వేలాది రూపాయల పర్సంటేజ్ తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ఐకెపి కేంద్రాలకు ఆ గ్రామంలో ఉన్న మహిళ సంఘాలు ప్రజాప్రతినిధులు పోటీపడి టెండర్లు వేస్తున్నారని తెలుస్తుంది దీనికి అధికారులు వారు పోయినంత వాటాలతో మిల్లర్లు అధికారులు నిర్వాహకులు రైతన్నలను మోసం చేస్తున్నారని తలాపాపం పిడికెడు అన్న విధంగా రైతుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తూ వాటిల్లో పంచుకున్నట్లు తెలుస్తుంది మిల్లర్లు నిర్వాహకులు అధికారులు కుమ్మక్కై తరుగు పేరుతో ధాన్యాన్ని కొల్లగొడుతున్నారని రైతులు వాపోయారు ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

గోమాతకు ప్రత్యేక పూజలు

హుజూర్ నగర్, మే 17 (ప్రజా జ్యోతి):
మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం

గోమాతకు ఆలయ అర్చకులు ముదుంబై మనోహరాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా శ్రీ గోదా వేణుగోపాల భజన మండలి వారిచే అంగరంగ వైభవంగా భజన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపూజ కు సహకరించిన దాతలు కేసరి దేవేంద్ర చారి, కుక్కల గోపయ్య, మీసాల మట్టయ్య యరగా గోపాలం ఆలయ ఇన్చార్జి కార్య నిర్వహణ అధికారి టి వెంకట చలపతి, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, వై కిరణ్ గౌడ్, వై రమేష్, వై ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు పాల్గొన్నారు.

పల్చం శీను పై దాడికి.. ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదు : సూర్వి నరసింహ గౌడ్

చౌటుప్పల్ మే 17(ప్రజా జ్యోతి)
చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ ఐ నాయకుడు పల్చం శ్రీను పై జరిగిన దాడికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కారణమని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూర్వి నరసింహ గౌడ్ తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్చం శీను పై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. శ్రీను పై దాడికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి ఎటువంటి సంబంధం లేదన్నారు. వ్యక్తిగత గొడవలను పార్టీలకు అంటగట్ట వద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఎవరైనా దాడులకు పాల్పడిన సహించేది లేదన్నారు.శ్రీను పై దాడులకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్ట రిత్యా చర్యలు తీసుకునేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలి: తాటికొండ సీతయ్య

తుంగతుర్తి మే 17 (ప్రజా జ్యోతి)
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. శుక్రవారం

మండల కేంద్రంలో ఓటరు లిస్ట్ ను కార్యకర్తలకు అందజేసి మాట్లాడారు. ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలన్నారు. ఈనెల 19 తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో జరిగే నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశానికి పట్టభద్రులు హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు గౌడ్, మట్టపల్లి వెంకట్, లాకావత్ దశరథ, గోపగాని వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలను పెంచాలి

నిబంధనలకు వ్యతిరేకంగా సిజేరియన్లు చేపడితే కఠిన చర్యలు : డాక్టర్ పాపారావు

చౌటుప్పల్ మే 17 (ప్రజా జ్యోతి):
సాధారణ ప్రసవాలను మరింతగా పెంచేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని యాదాద్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్

పాపారావు అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రం లోని ప్రశాంత్, శ్వేత ప్రియాంక, సిద్ధార్థ ప్రైవేట్ ఆసుపత్రులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్లు సాధారణ ప్రసవాల సంఖ్య పెంచే చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి కారణాలు లేకుండా సిజేరియన్ చేస్తే కట్టిన చర్యలు తీసుకుంటామన్నారు. మెడికల్ కారణాలు ఉన్నట్లయితే రిపోర్ట్ కేసు షిట్ జతపరచాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సిజేరియన్లు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పాపారావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ శిల్పాని,డాక్టర్ యశోద,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సుమన్ కళ్యాణ్ డాక్టర్ కాటం రాజు,డెమో మాధవరెడ్డి, సిహెచ్ఓలు చంద్రశేఖర్,నగేష్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా కోఆర్డినేటర్ ను అభినందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి

తిరుమలగిరి మే 17 (ప్రజా జ్యోతి) :
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించిన రాష్ట్ర టి పి సి సి సోషల్ మీడియా సేవలు ఎంతో

ముఖ్యపాత్ర పోషించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టి పి సి సి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతకుంట్ల హరీష్ ను అభినందించారు కష్టకాలంలో కష్టపడి పార్టీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు

చెరువు శిఖం భూమి పట్టా
అయినందున గ్రామస్తుల రాస్తారోకో

మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 17 మాక్లూర్ మండల పరిధిలోని చిన్నాపూర్ గ్రామ శివారులోని తీర్మాణ్ చెరువు శిఖం భూమి కబ్జాకు గురైందని,శిఖం భూమిలో పట్టా ఎలా వచ్చిందని...?మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఉన్న రోడ్డుపై గ్రామస్తులు రాస్తారోకో చేసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నాటి ప్రభుత్వాలు వ్యవసాయానికి ఆరుగాలం నీటి కష్టాలు రాకుండా ఉండేందుకు చెరువులు,కుంటలు,మాటు కాలువలు ఏర్పాటు చేశాయి.ఈ నేపథ్యంలో చెరువు యొక్క భూమి సర్వే నంబర్ 438/ఊ లో 2 ఎకరాలు, 439 సర్వే నంబర్ లో 1.33 గల భూమిని మామిడి పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమంగా పట్టా చేసుకున్నారు అని అన్నారు.అప్పట్లో మామిడి పల్లి గ్రామానికి చెందిన వి ఆర్ ఓ అక్రమంగా శిఖం భూమిని పట్టాగా మార్చారు అని పేర్కొన్నారు.సదరు వ్యక్తులకు చిన్నపూర్ గ్రామం వాళ్లు అమ్మినట్లు ఎటువంటి ఆధారాలు లేవని,చెరువు భూమి యొక్క సర్వే నంబర్లు రద్దు చేసి, కబ్జాకు గురైన భూములను రక్షించాలని గ్రామస్తులు కోరారు. చెరువు ఆయకట్టు సుమారు 150 ఎకరాలు నీటి వసతి కోల్పోతుందని,మండల తహసీల్దార్ షాబీర్ కు వినతి పత్రం అందించి రాస్తారోకో చేపట్టారు.ఇందులో ఎంపీటీసీ సత్యనారాయణ,వీడిసీ అధ్యక్షులు బిక్షపతి గౌడ్,హాబీబ్,దుర్గయ్య,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని గుర్తిస్తం

చిన్నాపూర్ గ్రామంలోని చెరువు శిఖం భూమి పై పిర్యాదు అందింది,సిబ్బంది తో కలిసి పరిశీలన చేపట్టి ప్రభుత్వ భూమి ఎంత ఉందొ గుర్తించి స్వాధీనం చేసుకుంటాం.బాధ్యులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం.

బీజేపీ ప్రభుత్వంతోనే
మహిళలకు అని రంగాల్లో సముచితస్థానం

– ఆర్మూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మహిళ మోర్చా నాయకురాలు స్వాభావిక గౌడ్

ఆర్మూర్ (ప్రజాజ్యోతి ఆర్.సి)మే17: బిజెపి ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించి గౌరవిస్తుందని ఆర్మూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మహిళ మోర్చా నాయకురాలు స్వాభావిక గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ మహిళా మోర్చా నాయకురాలు స్వభావిక గౌడ్ మాట్లాడుతూ... వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలను గుర్తించి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గౌరవిస్తూరని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు. కొన్ని సహస్రాబ్దులుగా భారతదేశంలో మహిళల పాత్ర అనేక గొప్ప మార్పులకు లోనౌతూ వచ్చిందని, ప్రాచీన కాలంలో పురుషులతో సమాన స్థాయి కలిగివున్న భారతీయ మహిళలు మధ్యయుగంలో అధమ స్థాయికి అణచబడటం, అనేకమంది సంఘ సంస్కర్తలు తిరిగి వారికి సమాన హక్కుల కల్పన కోసం కృషి చేయడం, ఇలా భారతదేశంలో మహిళల చరిత్ర అనేక సంఘటనల సమాహారంగా ఉంది. భారతదేశంలో బిజెపి ప్రభుత్వం దేశ మహిళలకు సమచిత స్థానం కల్పిస్తూ మహిళలకు సమాన హక్కులకు కల్పిస్తుందని,దేశ రాష్ట్రపతి,మంత్రిలు,లోక్‌సభ సభాపతి, ప్రతిపక్ష నాయకురాలు వంటి అత్యున్నత పదవులను మహిళలకు అలంకరించారని గుర్తు చేశారు. భారతదేశపు ఇటీవలి రాష్ట్రపతి కూడా ఒక మహిళే అని మరోసారి గుర్తు చేశారు.రానున్న రోజుల్లో భారత దేశంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని మూడోసారి దేశ ప్రధాని నరేంద్ర మోడీ రావడం దేశ ప్రజలకు అదృష్టం అని అన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు మరింత అన్ని రంగాల్లో సముచిత స్థానాన్ని కల్పిస్తుందని స్థానిక ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి, మహిళలకు, పేదలకు సంక్షేమ ఫలాలు అదే విధంగా చూస్తారని నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పై ఉండాలని ఆమె ప్రజలను కోరారు.

ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

– రైతులు ఎలాంటి అధైర్య పడవద్దు – ధాన్యాన్ని నాణ్యతో పంపాలి
– కొనుగోలు కేంద్రాల నిర్వహణకు పలు సూచనలు
– జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, అదనపు కలెక్టర్ చంద్రమోహన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి 17. నాణ్యతాప్రమాణాలకనుగుణంగా సేకరించిన ధాన్యాన్ని వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం నిజాంసాగర్ మండల కేంద్రంలో, ఆరెపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఎలారెడ్డి లో బాయిల్డ్ రైస్ మిల్లును అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. రైస్ మిల్లులలో గత యాసంగి, వానాకాలానికి సంబందించిన ధాన్యం నిలువలు ఉండడం, స్థలాభావం వల్ల ప్రస్తుత యాసంగి ధాన్యం అన్ లోడ్ చేసుకోవడంలో కాస్త ఆలస్యమవుతున్నదని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. రైస్ మిల్లులలో గత యాసంగి, వానాకాలానికి సంబందించిన ధాన్యం నిలువలు ఉండడం, స్థలాభావం వల్ల ప్రస్తుత యాసంగి ధాన్యం అన్ లోడ్ చేసుకోవడంలో కాస్త ఆలస్యమవుతున్నదని అన్నారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మిల్లులలో స్థలాన్ని సర్దుబాటు చేసుకొని త్వరితగతిన ధాన్యం అన్ లోడ్ చేసుకొని వంద శాతం అకనాలెడ్జ్మెంట్ ఇస్తూ కొనుగోలు కేంద్రాలకు ట్రక్ షీట్ జారీ చేయాలని, తద్వారా సకాలంలో రైతుల ఖాతాలో డబ్బులు జమచేసే అవకాశాముంటుందని అన్నారు. మిల్లుల వద్ద లారీలు వేచి ఉండరాదని, ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుంటూ కొనుగోలు కేంద్రాలకు త్రిప్పి పంపాలన్నారు. నాన్–ఎఫ్.ఆర్.కె. బియ్యాన్ని భారత ఆహార సంస్థకు త్వరగా డెలివరీ చేయాలనీ మిల్లర్లను ఆదేశించారు. అకాల వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉంటూ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే తూకం వేసి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని, ధాన్యపు కుప్పలపై టార్పాలిన్లు కప్పి ఉంచేలా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని, బ్యాగులు సిద్ధం చేసిన వెంటనే లారీలను తెప్పించుకొని లోడింగ్ చేసి పంపాలని, తాత్పర్యం చేయరాదని హెచ్చరించారు. ధాన్యాన్ని ఇతర జిల్లాలకు తరలించుటకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే పది రోజులు కీలకమని అధికారులు బాధ్యాతయుతంగా పనిచేయాలని కోరారు. ఇప్పటి వరకు జిల్లాలో 44,845 మంది రైతుల నుండి 550 కోట్ల విలువ గల రెండున్నర లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 490 కోట్లు రైతుల ఖాతాలో జమచేశామని , 97 శాతం టాబ్ ఎంట్రీ కూడా పూర్తయిందని, త్వరలో మిగతా రైతుల ఖాతాలో డబ్బులు వేస్తామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి ఎద్దడి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

రెంజల్ ప్రజా జ్యోతి మే 17 : గ్రామాలలోని ప్రజలకు త్రాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. రెంజల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వేసవి కాలనీ దృష్టిలో పెట్టుకుని గ్రామాలలోని ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి బోరు మోటార్ల వద్ద నిఘా ఏర్పాటు చేసి నీటి వృధా చేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. టాక్సును పూర్తిస్థాయిలో వసూలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ గౌస్ ఉద్దీన్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మునినాయక్, అధికారులు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఇటుక బట్టి కార్మికులకు
బట్టలు పంపిణీ చేసిన యువకుడు

మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 17 మాక్లూర్ మండలం చీక్లి గ్రామానికీ చెందిన కొంపల్లి సాయి కుమార్ గౌడ్ వల్లాభపుర్ గ్రామ ఇటుక బట్టిలో ఇటుక బట్టి కార్మికులకు బట్టలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా యువకుడు సాయి కుమార్ మాట్లాడుతూ వారు బట్టలు లేకుండా ఉండటాన్ని చూసి వారికి బట్టలు కొనియడం జరిగిందన్నారు.ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కనిస అని మానవత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మహేష్,దుడల సాయి కుమార్,రవి,చింటూ గౌడ్, రంజిత్,ఆసిఫ్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు
చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం

కోటగిరి, మే 17, ప్రజా జ్యోతి. పోతంగల్ మండలంలోని సోమవారం రోజున కర్రోళ్ళ శ్రీనివాస్ ప్రమాదవశాత్తు నిటికుంటలో పడి చనిపోయాడు శ్రీనివాస్ నిరుపేద కుటుంబానికి చెందినవాడు అతనికి బార్య ఇద్దరు చిన్నపిల్లలు వున్నారు నిరుపేద కుటుంబం కావున వాళ్ళ కుటుంబానికి తమవంతు సహాయంగా టి.రాములు అల్లుడు శంకర్ మనమల్లు డి వైష్ణవి, డి రజినేష్ , తమ వంతు సహాయంగా పదివేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు కర్రోల్ల శివుబాయి కి ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వి. లింగప్ప , సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

దోమకొండలో సైబర్ నేరాలపై
అవగాహణ కార్యక్రమం: ఎస్సై చిందం గణేష్

కామారెడ్డి జిల్లా దోమకొండ , 17 మే (ప్రజా జ్యోతి) . దోమకొండ మండల కేంద్రంలోని కెనరా బ్యాంకులో శుక్రవారం సీ టీం, కళాబృందం కామారెడ్డి వారిచే సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై చిందం గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ: కామారెడ్డి ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా సైబర్ నేరాలు, చీటింగ్ , స్త్రీల వేధింపులు తదితర అంశాలపై బ్యాంక్ ఖాతాదారులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేసినట్లయితే సమస్య పరిష్కారం కు కృషి చేస్తామని అన్నారు . సైబర్ నేరాలకు సంబంధిత పోస్టర్ ను బ్యాంకు మేనేజర్ కు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుబ్రహ్మణ్యాచారి, టి సి ఎస్ భూమయ్య, ప్రభాకర్, డబ్ల్యు పి సి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మరణించిన
కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు పంపిణీ

కోటగిరి, మే 17, ప్రజా జ్యోతి. బాన్సువాడ నియోజకవర్గం లోని ప్రమాధవశాత్తు మరణించిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు సంబంధించిన పార్టీ సభ్యత్వ బీమా చెక్కులను శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందజేసిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి , బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామానికి చెందిన జక్కా లక్ష్మణ్ చెక్కును భార్య జక్క కాశవ్వకు, పోతంగల్ మండలం హంగర్గ ఫారం కు చెందిన కాంబ్లె దిలీప్ కుమార్ కు చెందిన చెక్కును భార్య సమతా భాయికి, వర్ని మండలం హమ్నాపూర్ గ్రామానికి చెందిన సట్ట గంగమణి కి చెందిన చెక్కును ఆమె తల్లి సట్ట శివవ్వ కు అందించారు. బాన్సువాడ పట్టణంలోని పోచారం నివాసంలో జరిగి ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం

– కామారెడ్డి రక్తదాతలు తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శం
– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 17. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం పరమల్ల గ్రామంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ (ఐ వి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు తెలియజేశారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదివేలకు పైగా చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని, వేసవికాలం కావడం వలన చిన్నారులకు ప్రతి 15 నుండి 20 రోజులకు కావలసిన రక్తం దొరకకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని వారి ఇబ్బందులను తొలగించడం కోసమే ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ శిబిరానికి యువత పెద్ద సంఖ్యలో విచ్చేసి రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు.మరిన్ని వివరాలకు 9492874006 నెంబర్ కు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,కిరణ్ సలహాదారుడు ఏర్రం చంద్రశేఖర్లు పాల్గొనడం జరిగింది.

నాడు పోరాటం.. నేడు చెరువుకు నిధులు మంజూరు

– నాడు చెరువు గండి, బాధితుల వంటావార్పు..!
– రామారెడ్డి మండల జడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి
– గంగపుత్ర సంఘ సభ్యులు హర్షం వ్యక్తం

కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 17 రామారెడ్డి మండల కేంద్రంలోని రంగ చెరువుకు నిధులు మంజూరు.నాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కి వ్యతిరేకంగా రైతులకు పక్షాన మద్దతుగా నిలబడి అధికారపక్షం పై పోరాటం చేసి, నేడు అధికారంలోకి వచ్చి అదే సమస్యకు పరిష్కారంగా నిధులు మంజూరు. చేయించిన మండల జెడ్పిటిసి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, గత ఏడాది వర్షాకాలంలో రంగ చెరువు అలుగుతేగి నీరు వృధా పోతుంటే ఆనాడు రైతుల పక్షాన అలుపెరుగని పోరాటం చేసి,ఆనాటి అధికార ప్రభుత్వం బిఆర్ఎస్ స్పందించక, చేతులెత్తేసింది. ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రంగ చెరువు మరమ్మతుల కోసం నీటిపారుదల చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసును కలిసి చెరువు మరమ్మత్తుల కొరకు నాలుగు లక్షల రూపాయలు మంజూర య్యాయని, వచ్చే నెల 10వ తేదీ లోపు టెండర్ నోటీస్ ఇచ్చి, వర్షాకాలంలోపు మరమ్మతులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసులు అన్నారు.

గంగపుత్రులు హర్షం వ్యక్తం చేస్తూ...!

గంగపుత్ర సంఘ సభ్యులు రంగ చెరువులో గత సంవత్సరం అలుగుపక్కన గండి పడిన విషయమై ఎన్నోసార్లు నీటిపారుదల శాఖ వారిని సంప్రదించడం జరిగింది. ఇందులో భాగంగా గత సంవత్సరం రామారెడ్డి మండల జడ్పిటిసి చెరువులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టి నిరసన కూడా తెలియజేయడం జరిగింది. దీనికి నీటిపారుదల శాఖ వారు స్పందించి ఆ యొక్క గుంతను పూడ్చడానికి నీటిపారుదల శాఖ సీఈ 4 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దీనికి జూన్ 6న టెండర్ వేయడం జరుగుతుంది. ఇట్టి విషయంలో గగపుత్ర సభ్యులకు వారి జీవనోపాధికి, చెరువు కింది ఆయకట్టు రైతులకు, సహకరించిన రామారెడ్డి మండల జడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి కి గంగపుత్ర సంఘం తరపున, ఆయకట్టు రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వేసవికాలం వాలీబాల్ శిక్షణ శిబిరం

గాంధారి మండలం (ప్రజా జ్యోతి) మే 17 మండల కేంద్రంలోని రాంపూర్ గడ్డ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో వాలీబాల్ శిక్షణ శిబిరం కొనసాగుతుంది. మే 1 వ తేది నుండి ఈనెల 30 వరకు కొనసాగుతున్న ఈ శిక్షణ శిబిరంలో స్థానిక గ్రామాల క్రీడాకారులు వాలీబాల్ క్రీడల్లో శిక్షణ పొందుతున్నారు. జాతీయ స్థాయి కోచ్ లక్ష్మణ్ రాథోడ్ క్రీడాకారులకు శిక్షణతో పాటు మెలుకువలు నేర్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఈ శిక్షణ శిబిరం నిర్వహించడం 15 వ సారి అన్నారు. ఎంతో మంది ఈ శిక్షణ ద్వారా జాతీయ స్థాయి వరకు రాణించారన్నారు. త్వరలో బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ప్రత్యేక క్రీడా పరికరాలు, క్రీడా దుస్తులు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

ఏమరపాటుతో ఉంటే విద్యార్థుల భవిష్యత్‌కే ప్రమాదం

* ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటలీ పరీక్షలు పక్కాంటీ గా నిర్వహించాలి
* జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు

మెదక్ ప్రజాజ్యోతి : ఈనెల 24 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ అడ్వాన్స్స్ సప్లమెంటరీ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయవలసినదిగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ అత్యంత జాగరూకతతో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, ఏ చిన్న పొరపాటు జరిగినా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని అన్నారు.

పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రం లోకి చేరుకోవాలని, ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సమీక్షిస్తూ, మే 24 నుండి జూన్ 3 వరకు జరుగుతాయని,ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరిక్షలకు జిల్లాలో 6,110 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, ఇందులో మొదటి సంవత్సరంలో 3,812 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 2,298 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని అన్నారు.. ఇందుకోసం 22 కేంద్రాలు ఏర్పాటు చేస్తూ ప్రతి కేంద్రంలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, 22 చీఫ్ సూపరింటెండెంట్లు. 22 శాఖాధికారులతో పాటు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, 4 సిట్టింగ్ స్క్వాడ్, 4 కస్టడీ యన్ టీములు ఏర్పాటు చేశామని వీరు పరీక్షల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని అన్నారు.

ప్రశ్న పత్రాల స్టోరేజికి 13 పాయింట్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు పోలీస్ శాఖ ప్రశ్న పత్రాల స్టోరేజి, తరలింపు లో, పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, వైద్య అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ లో అంతరాయం కలుగకుండా చూడాలని విద్యుత్ శాఖాధికారులను ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోనీ స్పీడ్ పోస్ట్ ద్వారా పంపాలని సూచించారు.

పరీక్షా కేంద్రాలలో మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ గాడ్జెస్ వంటివి తీసుకురాకుండా తనిఖీ చేసి సమీపంలోని కలెక్టింగ్ పాయింట్ లో డిపాజిట్ చేయాలనీ, తమ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని ఇంటర్మీడియట్ అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీ డా: రాజేష్, ఆర్.టి.సి మేనేజర్ సుధా , విద్యుత్,పోస్టల్ , తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేంద్రంలో బిజెపి దే అధికారం

మెదక్ ఎంపీ సీటుతో పాటు 400 సీట్లు పక్కా

కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 17: మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు దాదాపు లక్ష మెజారిటీతో గెలుపు ఖాయమని 400 సిట్ల లో మెదక్ కూడా కచ్చితంగా ఉంటది అన్ని కౌడిపల్లి బిజెపి నాయకులు కాజీపేట రాజేందర్, మండల అధ్యక్షుడు కాజీపేట రాకేష్ అన్నారు.శుక్రవారం కౌడిపల్లి కార్యాలయంలో సమావేశంలో వారు మాట్లాడుతూ.. కచ్చితంగా యువత ప్రతి గ్రామం లో మోదీ జి మద్దతు తెలిపారు, రైతులు, మహిళలు మాత్రం లి గల్లీ లో ఎవరు ఉన్నా ఢిల్లీ లో మోదీ జి ప్రభుత్వం ఉండాలి ని గట్టిగ నిర్ణయం తీసుకున్నారు అన్ని చెప్పడం జరిగింది. అదేవిదంగా నరేంద్ర మోదీ జి అండగా ఉన్నా యువత కోసం మోదీ జి 125 రోజులు తన ప్రభుత్వం ప్లాన్ చేసింది అన్ని మొదటి 125రోజులు యువత కోసమే మా ప్రభుత్వం పని చేస్తుంది అన్ని నిన్న జరిగినా ఇంటర్వ్యూ లో మోదీ జి చెప్పడం జరిగింది. అదే విధంగా తెలంగాణ లో కూడా 12సీట్లు గెలిచి 2029 ఎలక్షన్ లో బీజేపీ తెలంగాణ లో ప్రభుత్వం ఏర్పాటు చే స్తాం అన్ని, చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నిరుడి మహిపాల్, , మండల ప్రధాన కార్యదర్శులు కుమార్, లక్ష్మణ్, వెల్మకన్నా బూత్ అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు

పశువైద్యశాలను తనిఖీ చేసిన ఇంచార్జ్ జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య

కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 17 మండల కేంద్రం లోని ప్రాథమిక పశువైద్యశాలను మెదక్ జిల్లా ఇంచార్జ్ పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హాస్పిటల్ లోని పలు రిజిస్టర్ లు, హాస్పిటల్ ను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు సీజనల్ వ్యాధుల పట్ల,అకాల వర్షాల కారణంగా పిడుగులు పడే అవకాశం ఉందని వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద ఉంచకుండ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు,వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య, సిబ్బంది సుజాత తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ ఎంపీగా బీబీ పాటిల్ గెలుపు ఖాయం

* పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి: జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ విజయం ఖాయమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ పేర్కొన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు.. దేశవ్యాప్తంగా బిజెపి కి మంచి ఆదరణ లభిస్తుందని 400 పైగా పార్లమెంట్ స్థానాలు గెలుచుకుంటుందన్నారు.. బీబీ పాటిల్ గెలుపు కోసం కృషిచేసిన బిజెపి కార్యకర్తలు నాయకులు అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు ఎంపిటిసి దామోదర్ మాజీ సర్పంచులు.. సూర్య ప్రకాష్ అశోక్.. శ్రావణ్ కుమార్ మంగళ కృష్ణ ఎర్ర శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ ఎంపీగా బిబీ పాటిల్ గెలుపు ఖాయం

అల్లాదుర్గం మే 17 (ప్రజాజ్యోతి): అల్లాదుర్గం ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపి పార్టీ తెలంగాణలో విజయ డంక మోగించనుందని, అందులో జహీరాబాద్ ఎంపీగా బిబీ పటేల్ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని బిజెపి జిల్లా నాయకులు, బ్రహ్మం, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి లు అన్నారు. అల్లాదుర్గంలో పార్టీ కార్యాలయంలో గురువారం వారు మాట్లాడుతూ దేశాన్ని దైవంగా భావిస్తూ దేశ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ వల్లే దేశం బాగుంటుందని ప్రజలు నమ్మారని, గ్రామ గ్రామాన ప్రజలు బిజెపికి ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. రెండుసార్లు ఎంపీగా పనిచేసిన బీబీ పాటిల్ ఈ ప్రాంతాన్ని, అభివృద్ధి చేశాడని, ఆయన సేవలు, నరేంద్ర మోడీ చరిష్మా, బిజెపి కార్యకర్తల కృషితో జహీరాబాద్ ఎంపీగా బిజెపి పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్తకి, బిజెపి పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సాయిలు గౌడ్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

చిన్నకోడూర్ ,మే 17 (ప్రజాజ్యోతి): రామునిపట్ల గ్రామంలో ఉపాధి హామీ కూలి పనులు సందర్శించిన పంచాయతి కార్యదర్శి కవిత ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లింపు అయ్యేలా చూస్తామన్నారు. వేసవి కాలంలో కూలీలకు గడ్డ.పార చార్జీలు మిగతా అలవెన్స్. పని వద్ద నీడ ప్రథమ చికిత్స పెట్టే తప్పకుండా పని వద్ద ఉండాలని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఠాకూర్ లక్ష్మణ్ సింగ్, ఉపాధి హామీ కూలీలు, పాల్గొన్నారు.

సబ్సిడీపై జీలుగు విత్తనాలు

చిన్నకోడూర్, మే17(ప్రజాజ్యోతి): భూసారాన్ని పెంపొందించి, నేల యొక్క చౌడుదనం తగ్గించే జీలుగు, జనము లాంటి పచ్చిరొట్ట ఎరువులు వాడి రైతులు అధిక లాభాలు పొందాలని ఏవో జయంతి కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన లు తెలిపారు మండలంలోని రైతులు జీలుగు, జనుము విత్తనాలు చిన్నకోడూర్ సెంటర్లో ఉన్నాయన్నారు. 40 కేజీల జీలుగు బ్యాగు 2790 రూపాయల గాను ప్రభుత్వ సబ్సిడీ పోను 1448 చెల్లించి తీసుకోవాలన్నారు. 30 కేజీల జీలుగు బ్యాగు 2790 రూపాయలకు గాను 1116 చెల్లించి తీసుకోవాలన్నారు. రైతు పట్టాదారు పాసు బుక్, ఆధార్ కార్డ్ జిరాక్స్ తన వెంట తీసుకువెళ్లాలన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు

చేర్యాల ప్రజాజ్యోతి : చేర్యాల మండల కేంద్రంలోని జగద్గురువు శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్స వాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం చేర్యాల పట్టణ విశ్వ బ్రాహ్మణ (విశ్వ కర్మ)సంఘమ్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మహ మ్మాయిదేవి, శ్రీశ్రీశ్రీ మద్విరా ట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో దైవ మూర్తులకు పంచామృత అభిషేకం, యజ్ఞం తో పాటుగా పలు కార్యక్రమాలు జరిగాయి. మద్దూరు.తిరుపతి అ య్యగారి ఆధ్వర్యములో స్వామివారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం లో సంఘం గౌరవాధ్యక్షులు ఎం నారాయణ చారి, అధ్య క్షులు.పి ఆంజనేయులు చారి, ప్రధాన కార్యదర్శి ఎమ్. నర్సింహులు చారి కొషాధికారి కాసుల చిన్న శ్రీనివాస్ నాయ కులు ఎం. మల్లేశం, పి. శ్రీహరి, కే. కృష్ణమూర్తి, ఉప్పల ప్రభాకర్, బి. లక్ష్మి నారాయన తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

సిద్దిపేటరూరల్ ప్రజాజ్యోతి: సిద్దిపేట రూరల్ మండలం పెద్దలింగారెడ్డిపల్లి గ్రామంలోని నిరు పేద కుటుంబానికి చెందిన గోక రాజారాం అనారోగ్యం తో మృతి చెందారు. విష యం తెలుసుకున్న ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ శుక్రవారం బాధిత కుటుంబానికి పదివేల వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుంది

కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. మాట ఇచ్చిన విధంగా ఆగస్టు 15 లోపు రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అకాల వర్షాల కురుస్తున్న వేళా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు.వచ్చే వర్షాకాలం పంటకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు చేపట్టారన్నారు. అలాగే రైతులకు అవసరమయ్యే ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నాయకులు కొడారి మల్లారెడ్డి, చెంది సత్యనారాయణ, ఖాతా రాజిరెడ్డి, మార్క చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్

సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేసారు. లింగుపల్లి కొనుగోలు కేంద్రం లో తడిసిన ధాన్యాన్ని శుక్రవారంనాడు పరిశీలించారు. అకాల వర్షం వల్ల చెతికి వచ్చిన పంట తమ కండ్ల ముందె తడసిందని రైతులు అవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చెసి తమను అదుకొవాలని రైతులు విన్నవించారు.ప్రభుత్వం వేంటనే బొనస్ ను చెల్లించి ఎన్నికలలో ఇచ్చిన హమిని నిలబెట్టుకొవాలని శంకర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జోగ్యరి బాల్ నర్సింలు, కిచ్చని బిక్షపతి,పెడ్డలింగన్న గారి రాజు,బడుగు శంకర్, పెడ్డలింగాన్న గారి అమర్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ స్వాధీనం

చేర్యాల మే 17(ప్రజాజ్యోతి): పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితునికి అప్పగించిన చేర్యాల ఎస్ఐ దామోదర్ తెలిపిన వివ రాల ప్రకారం.ధూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన వలబోజు నర్సింహా చారి అనే వ్యక్తి తన సామ్ సంగ్ మొబైల్ ఫోను ను అక్టోబర్ 10 2023న పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశారు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం చేర్యాల పోలీ సులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తి సిపిఐ దూల్మిట్ట మండల కార్యదర్శి వలబోజు నరసింహాచారి కి చేర్యాల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ దామోదర్ అందజేశారు.

సింగల్ స్క్రీన్ సినిమా థియేటర్లకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు ప్రకటించాలి

చిన్న తరహా సినిమా థియేటర్లలో పని చేస్తున్న సిబ్బందిని ఆదుకోవాలి
ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ డీమాండ్

హుస్నాబాద్, మే 17 (ప్రజా జ్యోతి): సింగల్ స్క్రీన్ సినిమా థియేటర్లకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు ప్రకటించాలని, చిన్న తరహా సినిమా థియేటర్లలో పని చేస్తున్న సిబ్బందిని ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సినిమా థియేటర్లలో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, చాలీ చాలని జీతాలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో నేటి నుండి 10రోజుల పాటు సింగల్ స్క్రీన్ సినిమా థియేటర్లను మూసివేస్తున్నట్లు తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ప్రకటన చేసిందని అన్నారు. వాస్తవానికి ఓటీటీ, కార్పొరేట్ మల్టీప్లెక్స్ లు వచ్చిన తరువాత చిన్న తరహా థియేటర్లు మోసివేతకు వచ్చాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని థియేటర్లలో తక్కువ నగదుతో టికెట్లు తీసుకుని సినిమాలను ప్రేక్షకులు వీక్షిస్తున్నారని అయితే మల్టీప్లెక్స్ లు రావడం మూలంగా టికెట్ల రేట్లు అమాంతం పెరిగిపోయిందన్నారు. సామాన్య సినిమా ప్రేక్షకులకు వినోదం దూరం అయ్యే ప్రమాదమున్నదన్నారు. చిన్న తరహా థియేటర్లను బతికించి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని ఉద్ఘాటించారు. అందుకే సినిమా రంగంలో నెలకొన్న సమస్యల పరిస్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని సింగల్ స్క్రీన్ థియేటర్ల కు ప్రోత్సాహక రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సినిమా రంగంలో ఉన్న ప్రతి ఒక్కరు భాగస్వాములై సమస్య పరిష్కారంలో తమ వంతు పాత్రను పోషించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట17 ప్రజా జ్యోతి ; బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.. మండలంలోని వెంకట్రావుపేట లో ఇటీవల బెస్త ప్రభుదాస్ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.. కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించి రూ.4 వేల ఆర్థిక సహాయం చేశారు.చిన్న తనంలోనే ప్రభుదాస్ తనువు చాలించడం బాధాకరమన్నారు.పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిగారి శివయ్య, నాయకులు సుతారి రాములు, బండారు స్వామి గౌడ్, కంకనాల స్వామి, ఎంగలి రాములు, బెజ్జనమైన కనకరాజు, బెస్త భిక్షపతి, రాజు, స్వామి, లక్ష్మన్, సురేష్,నాగులపల్లి నరేష్, కనకయ్య, నవీన్, నరేందర్, సత్తయ్య, శేఖర్, గణేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అన్నను చంపిన తమ్ముడికి జీవిత ఖైదీ

అల్లాదుర్గం మే 17 (ప్రజాజ్యోతి): అల్లాదుర్గం సొంత అన్నను రాయితో కొట్టి చంపిన తమ్ముడికి జీవిత కాల కార గార శిక్ష విధించినట్లు డిస్టిక్ కోర్ట్ మెజిస్ట్రేట్ లక్ష్మి శారద శుక్రవారం తీర్పునిచ్చారు. మండల పరిధిలోని సిల్వర్ గ్రామానికి చెందిన నాయకుని విట్టల్ గత సంవత్సరం 2023 మేలో డబ్బుల విషయమై గొడవపడి, అన్న జగన్ పై బండరాయితో బలంగా కొట్టడంతో జగన్ మృతి చెందాడు. దీనిపై అల్లాదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారించిన న్యాయమూర్తి విట్టల్ కు జీవితకాల శిక్షతోపాటు 20 వేల రూపాయల జరమాన విధించినట్లు ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

మృతిని కుటుంబానికి పరామర్శ

డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

కంగ్టి, మే17(ప్రజాజ్యోతి) సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలోని చాప్టా(కే) గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సంజీవరావు పాటిల్ హఠాత్తుగా గుండెనొప్పి రావడంతో మృతి చెందారు. శుక్రవారం డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ రావు పాటిల్, బిరదర్ మాణిక్, కారణం శ్రీనివాస్, కురుమ నగప్ప, హన్మంతు, నవ్వత్, మాణిక్, జరెప్ప తదితరులు పాల్గొన్నారు.

భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

రాయపోల్ మే 17 (ప్రజా జ్యోతి): కన్యకా పరమేశ్వరి మాత జయంతిని పురస్కరించుకొని అద్దాల మందిరం వద్ద అమ్మవారి చిత్రాన్ని వడ్లను ఉపయోగించి 2రొజులు శ్రమించి అత్యాద్భుతంగా కన్యకా పరమేశ్వరి చిత్రాన్ని అపురూపంగా రూపొందించి ప్రత్యేక పూజలు జరిపి రామకోటి కార్యాలయం లో ఆవిష్కరించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుణ్ణి సేవించుకోడానికి అనేక మార్గాలు ఉన్నాయన్నారు. నాలో ఉన్న ఆధ్యాత్మిక కలకు పదునుపెట్టి ఆ పరమాత్ముని చిత్రాలు ఎన్నో చిత్రించానన్నాడు. శాశ్వతమైన భగవన్నామాన్ని ప్రతి ఒక్కరు స్మరించాలన్నారు. కన్యకా పరమేశ్వరి జీవిత చరిత్రను ప్రతిఒక్కరుంతెలుసుకోవాలన్నారు. వైశ్యుల కుల దైవం కన్యకా పరమేశ్వరి మాత అన్నారు.

ఇండస్ కేమ్ జిప్సం కంపెనీలో అగ్నిప్రమాదం

-రూ 1కోటికిపైగా ఆస్తి నష్టం జరిగినట్లు నిర్వాహకుల వెల్లడి
-మంటలను ఆర్పివేసిన అగ్నిమాపక దళం
-ఘటన స్థలానికి చేరుకున్న కరణ్ కోట్ పోలీసులు
-దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి

తాండూర్ మే 17 ప్రజా జ్యోతి:
తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామ చివార్లో కొనసాగుతున్న ఇండస్కెమ్ జిప్సం కంపెనీలో అగ్నిప్రమాదం సంభవించింది. ఇట్టి

విషయాన్ని అక్కడి నిర్వాహకులు కరణ్ కోట్ పోలీసులతో పాటు తాండూర్ లోని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లు ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేసినట్లు చెప్పారు . అలాగే కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తన సిబ్బందితో వెళ్లి కంపెనీలో జరిగిన అగ్ని ప్రమాదానికి గల కారణాల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి, కంపెనీ నిర్వాహకులు మాట్లాడుతూ కంపెనీలో అర్ధ రాత్రి సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడించారు. సుమారు కంపెనీలో రూ 1కోటికి పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. ఇట్టి విషయంపై ప్రభుత్వం స్పందించి కంపెనీ నిర్వాహకులను ఆదుకోవాలని కోరారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి

– జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్ ప్రతినిధి, మే 17(ప్రజా జ్యోతి): అమ్మ ఆదర్శ పాఠశాలలో మే 30లోగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని వికారాబాద్ జిల్లా ఆదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొంపల్లి ఆదర్శ పాఠశాలలో చేపడుతున్న పనులను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి జరుగుతున్న పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జూన్ మాసంలో పాఠశాలలు తెరుచుకునే నాటికి జరుగుతున్న అన్ని పనులు పూర్తి చేయాలన్నారు.

పనులు అన్నింటిని మే 30లోగా పూర్తి చేసినందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. చేపడుతున్న పనుల్లో ఎలాంటి నాణ్యత లోపం లేకుండా జరగాలని తెలిపారు. ఆదర్శ పాఠశాలల్లో కలర్ వేయడం, టాయిలెట్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. అదనపు కలెక్టర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ జాకీర్ హుస్సేన్ లు ఉన్నారు.

బీసీలకు మంత్రి పదవులు, నామినేటెడ్ పదవుల కేటాయింపులో న్యాయం చేయండి

- కామారెడ్డి సభలో ప్రకటించిన బిసి డిక్లరేషన్ ను అమలు చేయండి...
- స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలి
- ముకుంద నాగేశ్వర్, టీజేపీసీ చైర్మన్, వికారాబాద్ జిల్లా.

పరిగి, మే 17 : (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ బీసీలకు అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాకే ఎన్నికలను నిర్వహించాలని వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గ విస్తరణలో భాగంగా 18 మంది మంత్రులకు అవకాశమున్న

తెలంగాణ మంత్రి మండలిలో బీసీలకు జనాభా ప్రాతిపదికన 54 శాతం కాకపోయినా 42 శాతం అనగా కనీసం ఏడుగురు బీసీ మంత్రులు ఉండే విధంగా చర్యలు చేపట్టి సామాజిక తెలంగాణ సాధనకు బాటలు వేయాలని ముకుంద నాగేశ్వర్ శుక్రవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ పేర్కొన్నారు.
తెలంగాణ రాష్ట్రంలో పాత 10 జిల్లాల ప్రాతిపదికన మంత్రి పదవులు ఇవ్వడానికి జిల్లాలో బీసీ ఎమ్మెల్యేలు లేని పక్షంలో బీసీలను ఎమ్మెల్సీ గా ఎన్నుకొని మంత్రి పదవి ఇచ్చి సామాజిక న్యాయం పాటించాల్సిందిగా కోరారు. ముఖ్యంగా అత్యధిక జనాభా ఉన్న పూర్వ రంగారెడ్డి జిల్లాలో 2004 తర్వాత ఇప్పటివరకు బీసీలకు రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి పదవి ఇవ్వలేదు కావున మీ పార్టీకి సంబంధించిన బీసీ అభ్యర్థిని ఎమ్మెల్సీ గా ఎన్నుకొని మంత్రి పదవి ఇచ్చి బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిందిగా, అలాగే రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులు మార్కెట్ కమిటీ చైర్మన్ లలో కూడా బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని కోరుతున్నట్లు ముకుంద నాగేశ్వర్ తెలిపారు.

బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఒకటవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

– జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మే 17(ప్రజా జ్యోతి): బెస్ట్ అవైలేబుల్ పథకం కింద ఇంగ్లీష్ మాధ్యమం లో చదువుకునేందుకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లాలో చదువుచున్న ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థుల కొరకు 2024-25 విధ్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలేబుల్ పథకం క్రింద ఇంగ్లీష్ మీడియం 1వ తరగతి (డే స్కాలర్), 5వ తరగతి (రెసిడెన్షియల్) విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 88 సీట్లు 1వ తరగతిలో (డే స్కాలర్), 91 సీట్లు 5వ తరగతి లో (రెసిడెన్షియల్) సీట్లు అందుబాటులో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు ఈ సదవకాశమును సద్వినియోగము చేసుకోవాలని తెలిపారు.

ఏప్రిల్ 1, 2024 నాటికి తల్లిదండ్రుల వార్షిక ఆదాయము లక్షా 50 వేల రూపాయల లోపు గ్రామీణ ప్రాంతములలో నివసించే వారికి అదేవిధంగా పట్టణ ప్రాంతములలో నివసించే వారికి 2 లక్షల రూపాయల లోపు వార్షిక ఆదాయం కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. కుల, ఆదాయ, (మీ సేవా) ద్వారా పొందిన ధృవీకరణ పత్రములు సమర్పించాలన్నారు. రేషన్ కార్డు, జనన ధృవీకరణ పత్రము ఆధార్ కార్డు (ఉన్నట్లయితే) 2 పాస్ పోర్ట్ సైజు ఫొటోలతో కార్యాలయ పని దినాలలో జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని షెడ్యూల్డ్ కులాల అభివృధి అధికారి కార్యాలయములో మే 18 నుండి దరఖాస్తులు పొందాలని అన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 7 సాయంత్రం ఐదు గంటల లోపు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.
ఈ పథకమునకు దరఖాస్తు చేసుకొనే విద్యార్థినీ, విద్యార్థుల కుటుంబ సభ్యులలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు గాని గతములో బెస్ట్ అవైలేబుల్ స్కీం క్రింద గాని చదువుచున్న వారైతే ఇప్పుడు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశము లేదని తెలిపారు. ఆలస్యంగా వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని ఆయన తెలిపారు. 1వ తరగతి యందు దరఖాస్తు చేసుకొనుటకు జూన్ 1, 2018 నుండి మే 31, 2019 మధ్యలో జన్మించిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. పూర్తి వివరాల కొరకు 9908690240 నెంబర్ ను సంప్రదించాల్సిందిగా కలెక్టర్ పేర్కొన్నారు.

ఆదర్శ పాఠశాలల్లో పనులు పూర్తిచేసేందుకు చర్యలు

– జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్ ప్రతినిధి, మే 17(ప్రజా జ్యోతి): జిల్లాలోని ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం వరి ధాన్యం సేకరణ, ఆదర్శ పాఠశాలలో చేపడుతున్న పనులు, ముఖ్యమంత్రి ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, ధరణిలో వచ్చిన అర్జీల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై ఉన్నతాధికారులతో కలిసి ప్రిన్సిపల్ సెక్రెటరీ శాంత కుమారి జిల్లా కలెక్టర్ లతో సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, జిల్లా మేనేజర్ సుగుణ బాయి, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డిసిఓ ఈశ్వరయ్య , డిఎల్ పి ఓ సంధ్యారాణి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని పాఠశాలల్లో చేపడుతున్న పనులను క్షేత్ర స్థాయిలో పర్యటించి నాణ్యత లోపం లేకుండా పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నమన్నామని అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ వివరించారు. విద్యార్థి, విద్యార్థుల ఏకరూప దుస్తులు(యూనిఫాంలు) తయారు పూర్తి దశకు చేరుకున్నాయని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్లు రావుల శర్మ, లింగ్యా నాయక్ లు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... ధరణి, ముఖ్యమంత్రి ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణిలో బాగంగా జిల్లాకు 768 దరఖాస్తులు వచ్చాయని, 722 దరఖాస్తుల

పరిష్కార నిమిత్తం సంబంధిత శాఖలకు సమర్పించడం జరిగిందని , మిగతా అర్జీలు వివిధ దశలో వున్నాయని తెలిపారు. సంబంధింత శాఖలకు వచ్చిన దరఖాస్తులను పోర్టల్లో అప్డేట్ చేయాలన్నారు. సంబంధిత వివరాల కాపీలను కలెక్టర్ కు సమర్పించాలని సూచించారు.
జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని సేకరిస్తున్నట్లు వారు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు వారు వివరించారు.

స్మార్ట్ ప్లస్, ఓటిటి సేవలు ప్రారంభించిన డిటిహెచ్

హైదరాబాద్, మే 17 (ప్రజా జ్యోతి) :
ప్రముఖ డిటిహెచ్ ప్రొవైడర్ డిష్ టీవీ 'డిష్ టీవీ స్మార్ట్ ప్లస్'

పేరుతో వినూత్న ఆఫర్‌ను నటి శ్రద్ధా దాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిందని డిష్ టివి ఇండియా లిమిటెడ్ సీఈఓ మనోజ్ దోభాల్ శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ప్లస్ సేవ ద్వారా డిష్ టివి, డిటూహెచ్ కస్టమర్‌లు, కొత్త లేదా ఇప్పటికే ఉన్న సబ్‌స్క్రైబర్‌లు వారు ఎంచుకున్న టీవీ సబ్‌స్క్రిప్షన్ ప్యాక్‌తో పాటు ప్రముఖ ఓటిటి యాప్‌లను వీక్షించవచ్చన్నారు. ఈ సర్వీస్ ఎకోసిస్టమ్ వాచో ఓటిటి సూపర్ యాప్, సెట్-టాప్ బాక్స్‌లు, స్మార్ట్ ఆండ్రాయిడ్ ఎస్టీబీల వంటి స్మార్ట్ పరికరాలను ఉపయోగించి, లొకేషన్ లేదా టైమ్‌తో సంబంధం లేకుండా ఏదైనా స్క్రీన్‌పై వినోదాన్ని సులభతరం చేస్తుందన్నారు. డిష్ టీవీ ప్రముఖ టీవీ, మొబైల్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులతో కూడా భాగస్వామిగా ఉండి, ఈ డివైజుల్లో తమ సేవలను సజావుగా పొందుపరచడానికి, మొత్తం వినియోగదారు అనుభవాన్ని మెరుగు పరుస్తుందన్నారు. డిష్ టీవీ ఇండియా లిమిటెడ్ బిజినెస్ హెడ్ సుగతో బెనర్జీ మాట్లాడుతూ డిష్ టీవీ తన కస్టమర్లందరికీ లీనియర్ టీవీ సబ్‌స్క్రిప్షన్‌లతో పాటు అంతర్నిర్మిత ఓటిటి సేవలను అందించడం ద్వారా పరిశ్రమలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇది జనాదరణ పొందిన యాప్‌ల శ్రేణి నుండి ఎంచుకోవడానికి సౌలభ్యంతో కస్టమర్‌లకు అధికారం ఇస్తుంది. 'డిష్ టీవీ స్మార్ట్ ప్లస్' సేవ సంపూర్ణ వినోద పర్యావరణ వ్యవస్థను అందిస్తుంది, 'ఎనీ స్క్రీన్‌లో, ఎక్కడైనా' ప్రాప్యతను నిర్ధారించడానికి కంటెంట్, పరికరాలు, ప్రమోషన్‌లను అందిస్తోందన్నారు.

కాంగ్రెస్ గెలుపులో సోషల్ మీడియా పాత్ర కీలకం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ సిఎం ముఖాముఖి

చేవెళ్ల మే 17(ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ గెలుపు లో సోషల్ మీడియా పాత్ర కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్, స్టేట్ కోఆర్డినేటర్ నవీన్ ప్రీతం

ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జులు జిల్లా ఇన్చార్జిలతో నగరంలోని మాదాపూర్ దశల్ప హోటల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ గెలుపులో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా వెన్నెముక లాంటిది అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సోషల్ మీడియా వారియర్స్ కృషి అభినందనీయమని అన్నారు. అలాగే ఎంపీ ఎన్నికల్లో కూడా సోషల్ మీడియా వారియర్స్ కష్టపడి పని చేశారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ బిజెపి పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో సోషల్ మీడియా వారియర్స్ విజయవంతం అయ్యారన్నారు. రాబోవు రోజుల్లో సోషల్ మీడియా కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గ సోషల్ మీడియా రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ దివాకర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ బురాన్ సురేష్, దినేష్ లతో మండలాలు గ్రామాలలో సోషల్ మీడియా కార్యకర్తల పనితీరును వారు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియా కార్యకర్తలకు సీఎం తో ముఖాముఖి ఏర్పాటు చేయడంతో కార్యకర్తల్లో ఉత్సవం రెట్టింపు అయింది. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సోషల్ మీడియా వారియర్స్ ఎప్పుడు సిద్ధంగా ఉంటామని వారు తెలిపారు. ఈ

కార్యక్రమంలో సోషల్ మీడియా కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీకి మరో ఎదురు దెబ్బ

కాంగ్రెస్ లో చేరిన బోడుప్పల్ 28వ డివిజన్ కార్పొరేటర్ చీరాల నరసింహ

మేడిపల్లి మే17 ప్రజాజ్యోతి
బోడుప్పల్ కార్పొరేషన్ లో మేయర్ పీఠంపై అవిశ్వాసం పెట్టబోతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి 28వ డివిజన్ కార్పొరేటర్ చీరాల నరసింహ కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. మాజీ ఏమ్మెల్యే

మలిపెద్ది సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర జంగయ్య యాదవ్ సమక్షంలో చీరాల నరసింహను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

మౌలాలిలో మురికి కుంటను తలపిస్తున్న కాలనీల రోడ్లు

బురద, డ్రైనేజీ నీటితో అపరిశుభ్రంగా అంతర్గత వీధులు.. చర్యలేవి?

మౌలాలి, మే 17 (ప్రజా జ్యోతి): గురువారం కురిసిన భారీ వర్షానికి మౌలాలి పరిధిలోని పలం కాలనీలలో వరద ,డ్రైనేజీ నీరు రోడ్లపై చేరి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. రోడ్లపైన వర్షపు నీరు,ఇళ్ళలో చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొ న్నారు. డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ తో పాటు దిగువనున్న చందాబాగ్, అదే

విధంగా లోతట్టు ప్రాంతాలైన భరత్ నగర్, షఫీనగర్ తదితర ప్రాంతాల్లో వీధులన్నీ బురదమయ మైనాయి. ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరద ,డ్రైనేజీ నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో డ్రైనేజీలు బ్లాక్ అయి రోడ్లపై మురుగు నీరు పొంగింది. పురాతన కాలం నాటి డ్రైనేజీలు, అవుట్లెట్ నిర్మాణంలో లోపం వల్ల కొద్దిపాటి వర్షానికే కాలనీ రోడ్లన్నీ జలమయమై డ్రైనేజీలు ఉప్పొంగాయి. గురువారం కురిసిన భారీ వర్షం వల్ల ఈ ప్రాంతం మురికి

కుంటలు తలపించింది. కనీసం వర్షం పడిన తరు వాత శుక్రవారమైనా అధికారులు తమ ప్రాంతంలో పర్యటించి సిబ్బంది చేత వరద, బురద నీరు తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేయక పోవడం శోచనీయమని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క పూట కొద్దిపాటి వర్షానికే ఇలా డ్రైన్ పొంగి ఇళ్లలో నీరు చేరితే, వచ్చే వర్షాకాలంలో ఎడతెరపి లేకుండా పెద్ద వానలు కురిస్తే తమ పరిస్థితి ఏంటని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా పెరుగుతున్న ఇళ్ళు, అపార్ట్ మెంట్ లలోని జనాభా అవసరాలకు తగిన విధంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర చాలని, లేదంటే రాబోయే వర్షాకాలంలో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని స్థానికులు వాపోయారు.

కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్ లో సత్తా చాటిన కస్తూరి క్రిష్ణ తేజ్

–మలేషియాలోని కుమిటేలో బంగారు. పథకం కటాలో కాంస్య పతకం గెలుపు

అచ్చంపేట మే 17 ప్రజా జ్యోతి
కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్ లో హైదరాబాద్ కర్మన్ ఘాట్ లోని దిల్ సుఖ్ నగర్ పబ్లిక్ స్కూల్ పాటశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి కస్తూరి క్రిష్ణ తేజ్ సత్తా చాటారు 20వ అంతర్జాతీయ ఒకినావా గోజుర్యు ఇపోసిటీ కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్-2024 పోటీలు మే 10.11.12 తేదీలో మలేషియా ఇపోసిటీలోని పెరాక్ అరెనా స్టేడియంలో జరిగాయని ఈ పోటీలో విద్యార్థులు ఛాంపియన్ షిప్ గెలుచుకున్నారనీ ముఖ్యంగా 16 సంవత్సరాలలోపు 50 కేజీల విభాగంలో నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన కస్తూరి రవి.జ్యోతి ల కుమారుడు కస్తూరి క్రిష్ణ తేజ్ కుమిటే లో బంగారు. కటాలో కాంస్య పతకం గెలుచుకున్నాడాని షోభుకై అకాడమీ కరాటే చీఫ్ మాస్టర్ కే సామ్యూల్ తెలిపారు అనంతరం వారి తల్లితండ్రులు మాట్లాడుతూ కొడుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది కారాటే లో బంగారు పథకం సాధించడం తమకు ఎంతో గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు క్రిష్ణతేజ్ మొదటి నుంచి చదువుతో పాటు క్రీడలో చురుకుగా పాల్గొనేవాడని తల్లితండ్రులు ఉపాధ్యాయుల పట్ల గౌరవంతో ఉండేవాడని పలువురు కొనియాడారు క్రిష్ణతేజ్ విజయం వెనుక కటోర శ్రమతో పాటు అతని తల్లితండ్రులు. కోచ్. పాటశాల యాజమాన్యం ముఖ్యపాత్ర పోసించాయని తెలిపారు రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి దేశానికి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తంచేశారు

అమ్మాయిలు అన్ని రంగాల్లో

అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఒక అమ్మాయిని చదివించడం వల్ల ఒక కుటుంబం బాగుపడుతుంది
- ఇంటిలో అన్ని అంశాలలో సైతం ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చూడాలి
- ఎన్టిపిసి కాకతీయ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గర్ల్ ఎంపవర్మెంట్ మిషన్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -17: అమ్మాయిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్.టి.పి.సి లోని కాకతీయ ఫంక్షన్ హాల్ లో గర్ల్ ఎంపవర్మెంట్ మిషన్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఎన్టిపిసి సంస్థ రామగుండంలో ప్లాంట్ ఏర్పాటుచేయడానికి భూ సేకరణ అంశంలో తన నాన్న గారు సైతం విధులు నిర్వహించారని తెలుపుతూ ఎన్టిపిసి సంస్థతో తనకు ఉన్న అనుభవాలను కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అభివృద్ధి కొలమానాలలో ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యం చేరడం కీలకంగా భావిస్తారని, దీన్ని నిజం చేయడంలో ఎన్టిపిసి సంస్థ, ఉద్యోగులు, సిబ్బంది చేసిన కృషి ప్రశంసనీయమని కలెక్టర్ తెలిపారు. అమ్మాయిల సాధికారత కోసం కృషి చేయడం వల్ల సమాజం గొప్ప మార్పులు వచ్చి అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఒక కుటుంబంలో ఒక అమ్మాయిని గొప్ప చదువులు చదివించడం వల్ల ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని కలెక్టర్ తెలిపారు. తమ కుటుంబంలో అమ్మమ్మ ఆ కాలంలో చిన్నతనంలో చదువు ప్రాముఖ్యత గుర్తించి లా కోర్సు పూర్తి చేసిందని, మా అమ్మ చదివించిందని, ఆమె కారణంగా మా కుటుంబమంతా బాగుపడిందని అన్నారు. మన దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు వృద్ధిలోకి రావాలని, మన సమాజంలో సగ భాగం ఉన్న మహిళలు బయటకు రాకుండా, వర్క్ ఫోర్స్ లో భాగం కాకుండా మనం అభివృద్ధి చెందడం సాధ్యం కాదని కలెక్టర్ పేర్కొన్నారు. మనం సాధికారత సాధించాలంటే ముందుగా ఆర్థిక సాధికారత సాధించాలని, మన ఇంటి వద్ద ఉన్న పిల్లలకు లింగ భేదం లేకుండా ఆర్థికపరమైన అంశాలను చిన్న తనం నుంచే నేర్పాలని, బ్యాంకు లావాదేవీలు, పెట్టుబడులు తదితర అంశాలపై అమ్మాయిలకు సైతం అవగాహన కల్పించాలని, మనం బ్యాంకు వెళ్లేటప్పుడు మన ఇంటి అమ్మాయిలను తప్పనిసరిగా మనతో పాటు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇంటిలో మనం అన్ని అంశాలలో అబ్బాయి లను, అమ్మాయిలను ఒకే రీతిలో చూడటం ప్రారంభించాలని, బాలికలను కొన్ని రంగాలకు మాత్రమే పరిమితం చేయవద్దని, మగవారితో సమానంగా వారికి క్రీడలు, సైన్యం, మొదలగు రంగాలలో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మన ఇంటిలో ఆహారపు అలవాట్లలో సైతం ఎటువంటి భేదం చూపించవద్దని కలెక్టర్ సూచించారు. విద్య, ఆహారం, ఆర్థిక అంశాలలో మహిళలను సమానంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ, గర్ల్ ఎంపవర్మెంట్ మిషన్ (జేమ్) వర్క్ షాప్ ను 2018 లో సిఎండి ఎన్టిపిసి దివ్యాంచల్ లో ప్రారంభించారని, దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 7400 మంది బాలికలకు జెమ్ కార్యక్రమం క్రింద శిక్షణ అందించామని అన్నారు. 2019 లో రామగుండం ఎన్టిపిసి మొదటి సారి జెమ్ వర్క్ షాప్ నిర్వహించిందని తెలిపారు. జెమ్ కార్యక్రమం క్రింద యువ బాలికలు తమ లక్ష్యాలను చేరుకునేలా ఎన్టిపిసి సహకారం అందిస్తుందని, రామగుండంలో దాదాపు 360 బాలికలు జెమ్ కార్యక్రమం క్రింద శిక్షణ పోందారని, ప్రస్తుత సంవత్సరం 120 మంది ప్రభుత్వ పాఠశాలలో చదివే బాలికలను ఎంపిక చేసి వారికి యోగా, ఇంగ్లీష్, మ్యాథ్స్, కరాటే మొదలగు శిక్షణ అందించామని అన్నారు. అనంతరం జెమ్ కార్యక్రమంలో శిక్షణ పొందిన బాలికలకు మెమెంటో, ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. అంతకు ముందు కార్యక్రమంలో బాలికలు చేసిన నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జూన్ 7లోగా బెస్ట్ అవైలబుల్

స్కూల్ ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -17: జూన్ 7 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలో గల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్(రెసిడెన్షియల్ %ఉ% నాన్ రెసిడెన్షియల్) క్రింద పాఠశాలల్లో ఒకటవ తరగతి (నాన్ రెసిడెన్షియల్) లో (70) సీట్లు, 5వ, తరగతి (రెసిడెన్షియల్) లో (73) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రవేశ దరఖాస్తు గడువు జూన్ 7 తో ముగుస్తుందని, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకొని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. లాటరీ పద్ధతిన, రిజర్వేషన్ ప్రకారం విద్యార్థులకు సీట్ల కేటాయింపు ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. దరఖాస్తు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రూమ్ నెం.232 లో లభిస్తుందని, దరఖాస్తులను తగు దృవీకరణ పత్రాలతో కులం, ఆదాయం, నివాసం, రేషన్ కార్డ్, జనన తేదీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్ పత్రాలతో జూన్ 7 సాయంత్రం 5 గంటల లోపు కార్యాలయం లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. జూన్ 11న లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయబడుతుందని, 2018 జూన్ 1వ తేది నుండి 2019 మే 31 తేది మధ్య జన్మించినవారు వారు మాత్రమే అర్హులు ఆని, ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే ప్రవేశ అర్హత ఉంటుందని, మిగిలిన వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము, పెద్దపల్లి నందు ఫోన్ నెంబర్ 9010136407, 9908261045 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వర్షపు నీటిని తొలగించిన మున్సిపల్ అధికారులు

మెట్‌పల్లి ప్రతినిధి మే 17 (ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో గురువారం రాత్రి భారీ వర్షం కురియడం చేత శుక్రవారం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ ఆదేశాలతో రోడ్లపై వర్షం నీరు చేరినందున అట్టి వర్షం నీటిని జెసిపి సహాయంతో కచ్చనాల తీయించి మురికి కాలువలోకి పంపడం జరిగింది. ఇందులో భాగంగా మెయిల్ డ్రైనేజీ లో జెసిబి ద్వారా మురికి కాలువలు శుభ్రం చేయించడం జరిగిందని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజీబ్, నిజాం, నరసయ్యలతో పాటు పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను

పరిశీలించిన ఎంపీపీ భీమేశ్వరి

మెట్‌పల్లి ప్రతినిధి మే 17 (ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూరు గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఇబ్రహీంపట్నం ఎంపీపీ జాజాల భీమేశ్వరి శుక్రవారం పరిశీలించారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించి ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగవద్దని సిబ్బందిని కోరారు. ఈకార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బడిబాట

కథలాపూర్, మే 17(ప్రజాజ్యోతి): ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని కథలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. కథలాపూర్ మండల కేంద్రంలో కథలాపూర్, అంబారీపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అర్జున్, కిషన్ రావు శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బడిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, బడిలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశం, ధరందీప్, ఏడుకొండలు, వెంకటస్వామి, శశిధర్, నజీర్, రాజేష్, లక్ష్మి, స్వప్న, భారతి, ధనలక్ష్మి, చంద్రమౌళి, సీఆర్పిలు రాజేందర్, గణేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బీఎస్పీ నాయకుడు మృతి

రాజన్న సిరిసిల్ల, మే 17, (ప్రజాజ్యోతి): గంభీరావుపేట, నర్మాల గ్రామానికి చెందిన కర్రోళ్ళ రాజు గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం మృతుడు పని నిమిత్తం గొల్లపల్లి కి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో కోరుట్ల పేట మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి పొలం లోకి దూసుకెళ్లింది. కర్రోళ్ల రాజు ప్రమాదం లో అక్కడిక్కడే మరణించాడు. అటుగా వెళ్తున్న గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, కూతురు వైష్ణవి ఉన్నారు.

26వ వార్డు సమస్యలు పరిష్కరించాలి

- కాంగ్రెస్ వార్డు ఇంచార్జి రెడ్డిమల్ల భాను
- మున్సిపల్ కమిషనర్‌కు వినతి

సిరిసిల్ల, మే 17, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 26వ వార్డులో సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రెడ్డిమల్ల భాను మున్సిపల్ కమిషనర్ లావణ్యకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ లావణ్య అతి త్వరలో వార్డు సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

రైతన్నలు ఎవరు అధైర్యపడవద్దు

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 17: అకాల వర్షానికి నష్టపోయిన రైతన్నలు ఎవరు అధైర్య పడవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం ఉదయాన్నే ఓదెల మండలం, కొలనూరు గ్రామంలోనీ ఐకేపీ, పిఎసిఎస్ సెంటర్లను సందర్శించి గురువారం కురిసిన వర్షానికి తడిసిన వడ్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వారం రోజుల్లో పూర్తిస్థాయిలో వడ్లను కొనుగోలు చేయాలని, లారీల కొరత లేకుండా చూడాలని, వడ్లు మ్యాచర్ చూసి ఎలాంటి కటింగ్ లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు, రైతులు ఎవరు అధైర్యపడవద్దనీ, రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,రైతులు,గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన ధాన్యం తరలించాలి

- కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్

రుద్రంగి మే 17, ప్రజా జ్యోతి: కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోని మానాల, సమీపంలోని తండాల వద్ద ఉన్న కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ శుక్రవారం తడిసిన ధాన్యాన్ని, రీజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా తడవకుండా కింద, పైన టార్పలిన్ కప్పాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అలాగే రుద్రంగి మండలకేంద్రంలోని రైస్ మిల్లు, వేములవాడ మండలం మర్రిపల్లి మిల్లులో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తహసీల్దార్లు, అధికారులు, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

స్కూళ్లు ప్రారంభమయ్యేలోగా పనులు పూర్తి కావాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి - అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల తనిఖీ

రాజన్న సిరిసిల్ల, మే 17, (ప్రజాజ్యోతి): వేసవి సెలవులు ముగిసి స్కూళ్లు ప్రారంభమయ్యేలోగా అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మరమ్మతు పనులు పూర్తి కావాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల, అల్మాస్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, వీర్నపల్లి మండలం కంచర్ల మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, గర్జనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేయనున్న మరమ్మతు పనుల ప్రణాళికను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయా స్కూల్ లలో తరగతి గదులు, మరుగు దొడ్లు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మ ఆదర్శ పాఠశాల కింద తరగతి గదులు, మరుగు దొడ్ల లో మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తాగు నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. తరగతి గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలని వివరించారు. ఆయా పనులు త్వరగా మొదలు పెట్టి నాణ్యతా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ టీఎస్ఈ డబ్ల్యూఐడీసీ ఈఈ అనిత సింగనాథన్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీఈఓ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

- రైతులు ఎవరు అధైర్య పడవద్దు - ఫ్యాక్స్ చైర్మన్ సల్మాన్ రెడ్డి

వేములవాడ, మే 17, (ప్రజాజ్యోతి): రైతులు ఎవరు అధైర్య పడవద్దని, చివరి గింజ మనకు ధాన్యం కొనుగోలు చేస్తామని ఫ్యాక్స్ చైర్మన్ సల్మాన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వేములవాడ రూరల్ మండలం అనుపురం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కొనసాగుతుందని అన్నారు.. ఇప్పటికే ఫ్యాక్స్ పరిధిలో దాదాపు కొనుగోలు పూర్తయిందని ఇప్పుడు కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉందన్నారు.. ఇప్పటివరకు సుమారుగా 25 లారీలపైనే ధాన్యం బస్తాలు వెళ్లాయని తెలిపారు. కొందరు వ్యక్తులు కావాలని ధాన్యం కొనుగోలు పై రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటివరకు సుమారుగా 25 లారీలపైనే ధాన్యం బస్తాలు వెళ్లాయని తెలిపారు. కొందరు వ్యక్తులు కావాలని ధాన్యం కొనుగోలు పై రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా కొనడం జరుగుతుందని రైతులెవరు కూడా అధైర్య పడకుండా ఉండాలన్నారు. ప్రతిపక్షాలు కొనుగోలు విషయాల్లో రాజకీయాలు చేస్తున్నారని అవసర రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. డిసిఓ బుద్ధ నాయక్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందకూడదని, ప్రతి గింజ కొంటామన్నారు.

బాలల హక్కులు, సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : కలెక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 17, ప్రజాజ్యోతి

బాలల హక్కులు, సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. బాలల సంరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాలల చట్టాల అమలు వంటి అంశాల్లో తీసుకొంటున్న చర్యలపై జిల్లా సంక్షేమ, మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో బాలల సంరక్షణ కేంద్రాల ద్వారా బాలలకు రక్షణ కల్పించడం జరిగిందన్నారు. వీరికి పూర్తిస్థాయిలో సంరక్షణ అందించి ప్రయోజకులను చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాలల భద్రత శ్రేయస్సుకు సంబంధించి ప్రభావితం చేసే సమస్యలపై కమిటీ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఓపెన్ షెల్టర్స్‌లో ఆశ్రయం పొందుతున్న వీధి బాలల వివరాలను సేకరించి పూర్తిస్థాయి విచారణ జరిపిన అనంతరం తల్లిదండ్రులు, సంరక్షకులకు అప్పగించాలని, ఎవరూ ముందుకురాని అనాథలను బాలల గృహాలలో పూర్తి సంరక్షణ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బాలల గృహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించాలన్నారు. పిల్లల సంరక్షణ, రక్షణ చట్టంలో పొందుపరిచిన బాలల హక్కులను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాలల రక్షణ, సంరక్షణ, బాల్యవివాహాల నిరోధం, బాల కార్మికుల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విద్యాచందన, డిడబ్ల్యూఓ విజేత, ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్, సంక్షేమ సమితిసభ్యులు, మరియు పోలీస్ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అన్నదానం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

సత్తుపల్లి ఆర్ సి, మే 17(ప్రజాజ్యోతి):

పట్టణంలో విరాట్ నగర్ లో శ్రీమద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 331వ ఆరాధన దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి నీ ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ

సందర్భంగా ఆమెను పూర్ణకుంభంతో స్వాగతించారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

పిఎస్ఆర్ యూత్ నాయకులు ముత్యాల సురేష్

కారేపల్లి,మే17, ప్రజా జ్యోతి:

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాదారం

పిఎస్ఆర్ యూత్ అధ్యక్షులు ముత్యాల సురేష్ అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటమే తన ఏజెండాగా తీన్మార్ మల్లన్న ధైర్య సాహసాలు ప్రజాస్వామ్య మనుగడకి అవసరమని,నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తినే గెలిపించాలని అన్నారు.పేద బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని,ఎన్ని అడ్డంకులు అవతారాలు ఎదురైనా... నేనున్నాను అంటూ ప్రజల పక్షాన నిలబడి పోరాడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి,పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్త సైనికులవలే పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చింది

మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్

వైరా, మే 17 (ప్రజా జ్యోతి): ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాబోయే నల్గొండ , ఖమ్మం, వరంగల్ ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయానికి పాటు పడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మోసపూరిత

వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 150 రోజులు గడుస్తున్న నేటికీ సంక్షేమ పథకాలు అమలు జరగటం లేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. రైతులు పేదలు సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. రాబోయే ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల పుట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఓటర్సును టిఆర్ఎస్ అభ్యర్థికి ఓట్లు వేసే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : అదనపు కలెక్టర్ వేణుగోపాల్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 17, ప్రజాజ్యోతి

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆదేశించారు. పరీక్షల

నిర్వహణపై శుక్రవారం ఐడిఓసి లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొత్తగూడెం జిల్లాలో 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు అవుతాయని, నిర్ణీత తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థులు ముందుగానే చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలలోకి సెల్ ఫోన్ లు,స్మార్ట్ వాచ్ లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు తాగునీరు అందుబాటులో వుంచాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్నటువంటి జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆయన ఆదేశించారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 5408 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 2,726 మంది విద్యార్థులు హాజరు కానున్నారని అదనపు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, జిల్లా వైద్య శాఖ అధికారి శిరీష మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కి పూర్వ వైభవం తెస్తా : ఏనుగుల రాకేష్ రెడ్డి

భద్రాచలం, మే 17, ప్రజా జ్యోతి.

మే 27వ తేదీన జరగనున్న ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల

పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డి భద్రాచలం పట్టణంలోని రెడ్డి సత్రం నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రులందరు ఎన్నికల్లో ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అయన కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలలో చారిత్రాత్మక మైన తీర్పు ఇవ్వాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని,పట్టభద్రుల చేతుల్లోనే ఈ బాధ్యత ఉంది.పట్టభద్రుల ఆశీర్వాదం తోనే రెండు పర్యాయాలు ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నిక జరిగింది అని,కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి మోసం చేసింది అని, మంది పెళ్ళిళ్ళలో మంగళ హారతి పట్టి షోలు చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,ప్రశ్నించే గొంతును మాత్రమే మండలి కౌన్సిల్ కి పంపించండి అని , బి. ఆర్.ఎస్ అభ్యర్థి గా తనను గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి సమస్యలు పరిష్కరిస్తానని, సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగిన వ్యక్తి ని అని,ఒక్క అవకాశం ఇచ్చినట్లు అయితే తిరిగి బి.ఆర్.ఎస్ పార్టీ కి పూర్వ వైభవం తీసుకు రావడానికి ఉడతా సహాయం చేస్తాను అని,పట్టభద్రులు తనను గెలిపిస్తే ప్రతి ఒక్కరూ గల్లా ఎగుర వేసుకుని సమాజంలో తలెత్తుకు తిరిగేలా తాను పనిచేస్తాను అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వృద్ధి రాజు రవిచంద్ర,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు,మనే రామకృష్ణ,తాండ్ర వెంకటరమణరావు, బుచ్చయ్య,అన్నే సత్యాలు, పడిసిరి శ్రీనివాస్,ఆకోజు సునీల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులకు ఉద్యోగ ఫలాలు అందాలి : మిమిక్రీ రమేష్

భద్రాచలం, మే 17, ప్రజా జ్యోతి.

చదువుకున్న పట్టభద్రులకు ఉద్యోగ ఉపాధి సౌకర్యాలు కల్పించాలని, ఎమ్మెల్సీగా తనకు ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రులకు ఉద్యోగ ఫలాలు అందేలా తనదైన శైలిలో ప్రయత్నిస్తానని ప్రముఖ అంతర్జాతీయ, సినీ మిమిక్రీ కళాకారులు, ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల స్వతంత్ర అభ్యర్థి మిమిక్రీ రమేష్ వెల్లడించారు. భద్రాచలంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా భద్రాచలం రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాత్రికేయ సమావేశంలో మాట్లాడారు. రాజకీయాలకతీతంగా తాను స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో దిగానని తెలిపారు. ఈ మూడు జిల్లాల పరిధిలో ఉన్న గ్రాడ్యుయేట్స్ తో తనకు చక్కని సంబంధాలు ఉన్నాయని వెల్లడించారు. చదువుకున్న నిరుద్యోగులు ఎంతగానో ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలు తనకు తెలుసని పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో ప్రవేశించడానికి పట్టభద్రులు తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. భద్రాద్రి రాముని దీవెనలతో తాను ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుస్తానన్న నమ్మకం తనకుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, పేదల సంక్షేమం కోసం, యువత బాగు కోసమే తాను ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో దిగానని తెలిపారు. తనకు అందరితో పరిచయాలు ఉన్నాయని, తాను గెలిస్తే తప్పకుండా యువత అభివృద్ధికి పెద్దపీట వేస్తానని తెలిపారు. విద్యారంగంలో ఇంకా చక్కని మార్పులు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. నిరుద్యోగ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనేకమంది యువత డిగ్రీ, పీజీ పట్టా పుచ్చుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక పడరాని పాట్లు

పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతం కంటే చదువుకునే వారి సంఖ్య బాగా పెరిగిందని, కానీ అందుకు తగ్గ ఉద్యోగ ఉపాధి అవకాశాలు మాత్రం పెరగటం లేదని, పెద్ద సంఖ్యలో నోటిఫికేషన్లు విడుదల చేసి యువతను ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని ఆయన డిమాండ్ చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన సీరియల్ నెంబర్ 31 లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో రమేష్ మిత్రులు ఎస్.కె అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో నిధులు చెల్లిస్తాం : ఐటిడిఏ పీఓ ప్రతిక్ జైన్

భద్రాచలం, మే 17, ప్రజా జ్యోతి.

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల ,వసతి గృహాలకు జిసిసి ద్వారా సరఫరా అవుతున్న డైట్ సామాన్లు మరియు కాస్మోటిక్ సంబంధించిన నిధులు సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శుక్రవారం నాడు తన ఛాంబర్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జిసిసి మేనేజర్లతో ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలకు సరఫరా అవుతున్న నిత్యవసర సరుకులు కాస్మోటిక్ సంబంధించిన వస్తువులపై దానికి సంబంధించిన నిధుల గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కొరకు జిసిసి ద్వారా సరఫరా అయ్యే అన్ని వస్తువులకు సంబంధిత ఏటిడివోల ద్వారా మరియు సొసైటీల పర్యవేక్షణలో చేరవేయడం జరిగిందని, వారి ద్వారానే వాటికి

సంబంధించిన బిల్లులన్నీ జిసిసికి చెల్లించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జీసీసీకి పాఠశాలకు సంబంధించిన బకాయిలు ఏమీ లేవని కానీ ఆదివాసి గిరిజన మహిళలు ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా తయారు చేసే షాంపూలు, సబ్బులు సంబంధించిన నిధులు భద్రాచలం జిసిసి ద్వారా పెండింగ్లో ఉన్నందున వెంటనే వాటికి సంబంధించిన పైకమును యూనిట్ మహిళలకు అందించాలని డిఎంజిసిసికి ఆదేశించారు.

ఇకముందు ఎం ఎస్ ఎం ఈ యూనిట్ మహిళలు తయారు చేసే వస్తువులకు సంబంధించి బిల్లులు ఏవి పెండింగ్లో ఉంచకుండా వారికి సకాలంలో డబ్బులు అందించాలని ఆయన అన్నారు. అనంతరం గిరిజన గ్రామాలలోని ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలకు గిరిజన విద్యార్థుల సంక్షేమం కొరకు నవ లిమిటెడ్ సంస్థ ద్వారా డ్యూయల్ డెస్క్ బల్లలు, డైనింగ్ హాల్ ,కంప్యూటర్లు సరఫరా చేయడానికి ముందుకు వచ్చినందున ఆ సంస్థ వారిని అభినందిస్తూ సర్వారం ,రొంపేడ్ , ఉంజుపల్లి,పాల్వంచ, బూర్గంపాడులలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలకు అందించాలని ఆ సంస్థ చీఫ్ మేనేజర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిఎంజిసిసి విజయకుమార్, ఎడి అగ్రికల్చర్ భాస్కరన్, నవ సంస్థ చీఫ్ మేనేజర్ పేద కృష్ణ,ఏటీడీవోలు నరసింహారావు, రూపా దేవి, చంద్రమోహన్, జిసిసి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో నిధులు చెల్లిస్తాం : ఐటిడిఏ పీఓ ప్రతిక్ జైన్

భద్రాచలం, మే 17, ప్రజా జ్యోతి.

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల ,వసతి గృహాలకు జిసిసి ద్వారా సరఫరా అవుతున్న డైట్ సామాన్లు మరియు కాస్మోటిక్ సంబంధించిన నిధులు సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు.

శుక్రవారం నాడు తన ఛాంబర్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జిసిసి మేనేజర్లతో ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలకు సరఫరా అవుతున్న నిత్యవసర సరుకులు కాస్మోటిక్ సంబంధించిన వస్తువులపై



దానికి సంబంధించిన నిధుల గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కొరకు జిసిసి ద్వారా సరఫరా అయ్యే అన్ని వస్తువులకు సంబంధిత ఏటిడివోల ద్వారా మరియు సొసైటీల పర్యవేక్షణలో చేరవేయడం జరిగిందని, వారి ద్వారానే వాటికి సంబంధించిన బిల్లులన్నీ జిసిసికి చెల్లించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జీసీసీకి పాఠశాలకు సంబంధించిన బకాయిలు ఏమీ లేవని కానీ ఆదివాసి గిరిజన మహిళలు ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా తయారు చేసే షాంపూలు, సబ్బులు సంబంధించిన నిధులు భద్రాచలం జిసిసి ద్వారా పెండింగ్లో ఉన్నందున వెంటనే వాటికి సంబంధించిన పైకమును యూనిట్ మహిళలకు అందించాలని డిఎంజిసిసికి ఆదేశించారు. ఇకముందు ఎం ఎస్ ఎం ఈ యూనిట్ మహిళలు తయారు చేసే వస్తువులకు సంబంధించి బిల్లులు ఏవి పెండింగ్లో ఉంచకుండా వారికి సకాలంలో డబ్బులు అందించాలని ఆయన అన్నారు.

అనంతరం గిరిజన గ్రామాలలోని ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలకు గిరిజన విద్యార్థుల సంక్షేమం కొరకు నవ లిమిటెడ్ సంస్థ ద్వారా డ్యూయల్ డెస్క్ బల్లలు, డైనింగ్ హాల్ ,కంప్యూటర్లు సరఫరా చేయడానికి ముందుకు వచ్చినందున ఆ సంస్థ వారిని అభినందిస్తూ సర్వారం ,రొంపేడ్ , ఉంజుపల్లి,పాల్వంచ, బూర్గంపాడులలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలకు అందించాలని ఆ సంస్థ చీఫ్ మేనేజర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిఎంజిసిసి విజయకుమార్, ఎడి అగ్రికల్చర్ భాస్కరన్, నవ సంస్థ చీఫ్ మేనేజర్ పేద కృష్ణ,ఏటీడీవోలు నరసింహారావు, రూపా దేవి, చంద్రమోహన్, జిసిసి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

లక్ష్మీ కుటుంబానికి బియ్యం అందజేస్తున్న గ్రూప్ సభ్యులు.

కారేపల్లి,మే 17,ప్రజాజ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ కు చెందిన గుడ్ మార్నింగ్ గ్రూప్ సభ్యులు శుక్రవారం మృతుల కుటుంబాలకు ఆర్థిక

సాయం అందజేశారు. విశ్వనాధపల్లి గ్రామానికి చెందిన విసనపల్లి వెంకటేష్, సౌజన్య దంపతుల ఏడు నెలల చిన్నారి అన్యన్య ఆకస్మిక మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రూప్ సభ్యులు దహన సంస్కారాల నిమిత్తం కొంత ఆర్థిక సాయం అందజేశారు.అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చింత లక్ష్మి కుటుంబానికి క్వింట బియ్యం అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు వడ్డే వెంకటయ్య, పుచ్చకాయల శ్రీనివాసరావు,చెప్పులపల్లి వెంకన్న,గుజ్జర్లపూడి రాకేష్, హైమద్ పాషా,బాబోజీ,పాముల సురేష్, హట్కర్ నెహ్రూ,భద్రం, నరేష్,బట్టు మోహన్, గంగాధరిని ఉపేంద్ర చారి,నిమ్మల వెంకటేష్, మల్లెకంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

19న సత్తెనపల్లి రామకృష్ణ భవన్ ప్రారంభోత్సవం

-ప్రారంభకులు కేరళ మాజీ ఆరోగ్యశాఖ మంత్రి కెకె శైలజా టీచర్
-ముఖ్య అతిథి సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
-రెడ్ షర్ట్ వాలంటీర్లతో కవాతు - ప్రదర్శన
-ఖమ్మం హవేలీ అభివృద్ధిలో సీపీఐ (ఎం) కీలకపాత్ర
- సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి మే 17 ప్రజా జ్యోతి.

ఖమ్మం ఖానాపురం హవేలీ ప్రాంత అభివృద్ధిలో సీపీఐ (ఎం) కీలక భూమిక పోషించిందని ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో విలీనానికి ముందు దాదాపు 20 ఏళ్ల పాటు హవేలీ సర్పంచ్, ఎంపీటీసి పాలనా బాధ్యతలను నిర్వహించిన సీపీఐ (ఎం) హయాంలో ఆ ప్రాంతం ప్రగతి పథంలో నడిచిందన్నారు. అటువంటి సీపీఐ (ఎం) హవేలీ కమిటీ ఆధ్వర్యంలో ఆ ప్రాంతానికి చెందిన పోరాట యోధుడు సత్తెనపల్లి రామకృష్ణ పేరుతో స్థానిక ఇందిరానగర్ సెంటర్లో నిర్మించిన సీపీఐ (ఎం) ఖానాపురం హవేలీ కమిటీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సుందరయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఈ భవనాన్ని కేరళ రాష్ట్ర శాసనసభ్యులు , ఆ రాష్ట్ర మాజీ ఆరోగ్యశాఖ మంత్రి, సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలు కేకే శైలజ టీచర్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు హాజరవుతారని వివరించారు. ఆఫీస్ పక్కనే ఉన్న వినియోగదారుల ఫోరం స్థలంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సీపీఐ (ఎం) హయాంలో కార్పొరేషన్ కు దీటుగా ఖానాపురం హవేలీ ప్రాంతం అభివృద్ధి చెందిందని తెలిపారు. పార్టీ ప్రస్తుత జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలుగా ఉన్న బుగ్గవీటి సరళ ఆనాడు సర్పంచ్ గా ఈ ప్రాంత అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లారని చెప్పారు. సీపీఐ (ఎం) పోరాటాల ఫలితంగానే ఈ ప్రాంత పేదలకు ఇళ్ల స్థలాలు సమకూరాయని తెలిపారు. ఫ్లోరైడ్ రహిత మంచినీటి సరఫరా ప్రారంభమైందన్నారు. రస్తోగినగర్, వేణుగోపాల్ నగర్ లో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ జరిగిందన్నారు. వైయస్సార్ నగర్ స్థలాలు కూడా నాడు సీపీఐ (ఎం) చేసిన పోరాట ఫలితంగానే సిద్ధించాయని పేర్కొన్నారు. హవేలీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల కాలనీలు కూడా తమ పోరాట ఫలితంగానే ఏర్పడ్డాయని, ఈ పోరులో భాగంగా 250 మందికి పైగా సీపీఐ (ఎం) కార్యకర్తలు అరెస్టై జైలు పాలయ్యారని తెలిపారు. ఖమ్మం నగరానికి తలమానికంగా ఉన్న అపార్ట్మెంట్ నిర్మాణాలు

కూడా హవేలీ ప్రాంతం నుంచే ప్రారంభమయ్యాయని అన్నారు. సిసి రోడ్లు, లింకు రోడ్ లు ఇలా అనేకం హవేలీ ప్రాంతంలో సీపీఐ (ఎం) కృషి ఫలితంగా ఏర్పడ్డాయని అన్నారు. ఖమ్మం నగరానికి తలమానికంగా హవేలీ ప్రాంతం అభివృద్ధి చెందిందంటే దాంట్లో సిపిఎం పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. సీపీఐ (ఎం) హవేలీ కార్యాలయం కేవలం పార్టీ కార్యకలాపాలకే కాకుండా కార్యాలయంలో అకాడమిక్ గ్రంథాలయంతో పాటు ప్రతినెలా ఓ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో జిల్లాలో ఆరు మెడికల్ క్యాంపులు నడుస్తున్నాయని, ఏడో క్యాంపు హవేలీ కార్యాలయంలో ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా రూ.3000 విలువచేసే మందులను రూ.100కు అందిస్తామని తెలిపారు. సత్తెనపల్లి భవన్ నిర్మాణానికి

కృషిచేసిన సీపీఐ (ఎం) జిల్లా నాయకులు బుగ్గ వీటి సరళ, డి. తిరుపతిరావు, మిగిలిన నాయకులను నున్నా ప్రత్యేకంగా అభినందించారు.

సన్న రకం ధాన్యానికే రూ.500 బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం సరికాదన్నారు. దాదాపు 80 శాతం ధాన్యం దొడ్డు రకాలే ఉంటాయని అన్నారు. ఏ రకమైన ధాన్యమైనా బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షానికి దెబ్బతిన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. ఆదాయం పేరుతో రిజిస్ట్రేషన్ ఫీజుల పెంపు

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

తుర్కపల్లి మండలం, మే 17(ప్రజా జ్యోతి)
తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షంతో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని

డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాలకు ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలని అన్నారు. వాతావరణ శాఖ వర్షాభావము ఉందని తెలిపిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనుగోలు వేగవంతం చేయకుండా నిర్లక్ష్యం చేసినట్లు తెలిపారు .వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్ ,గిద్దె కరుణాకర్ ,మాజీ సర్పంచులు సింగం వెంకటేశం, ధర్మారం యాదయ్య, మండల అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని సత్తయ్య, గోనే జహంగీర్, రాసాల ఎల్లేష్ యాదవ్, నాయకులు భూక్య రవీందర్ నాయక్ ,భాస్కర్ నాయక్, మేకల బాలకృష్ణ, గుండా భాస్కర్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మా రైతుల గోస ఎవరు పట్టించుకోరా?

తుర్కపల్లి , మే 17(ప్రజా జ్యోతి) :
కొనుగోలు కేంద్రం లో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని తుర్కపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నల్ల బాలకృష్ణ అన్నారు,ఆయన మాట్లాడుతూ దాన్యాము కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ గా ధ్రువీకరణ చేసిన దాన్యాన్ని మిల్లర్లు ఇష్ట రాజ్యంగా కామన్ గ్రేడ్ గా మార్చి అనేక అక్రమా లకు పాల్పడుతున్నారని రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాలకు దాన్యాన్ని తెచ్చి మూడు వారాలు గడుస్తున్నా ప్రభుత్వం ఒక్క గింజ కూడా కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాలు కారణంగా కేంద్రంలోని దాన్యం పూర్తిగా తడిసి మొలకెత్తిందని ఆవేదన వ్యక్తం

చేశారు, ప్రభుత్వం, అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పూర్తిగా విఫలం అయ్యారని ఆరోపించారు, తడిచిన దాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం గొప్పలు చెప్పడమే తప్ప ఆచరణతో సాధ్యం కావడం లేదు విమర్శించారు, రైతులకు వెంటనే న్యాయం చేయాలి లేకుంటే రైతులు పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరుగుతుందని అయన అన్నారు.

ప్రభుత్వ, ప్రయివేట్ ఐటి ఐ లలో మొదటి విడత అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి,మే 17(ప్రజాజ్యోతి):
ఇందుమూలంగ యాదాద్రి భువనగిరి జిల్లా విద్యార్థి, విద్యార్థినులకు తెలియజే యునది ఏమనగా 2024-25/26 సం.నకు మొదటి విడత ఐటి ఐ అడ్మిషన్లకు 10వ జూన్ 2024 వరకు వెబ్సైట్ %ష్ట్రజూం:- ఙ్అ. ¯వశ్రీఖఅస్ఖుఖ.స్ర్శీజ.ఱఅ% నందు అర్హులైన (8వ, 10వ తరగతులు పాసైన) ఆసక్తిగల అభ్యర్థులు,ఆన్లైన్ లో 100 రూ,ఫీజుతో దరఖాస్తు చేసుకోగలరు దరఖాస్తు చేసుకున్న తదుపరి మీకు అలాట్మెంట్ అయిన ఐటి ఐ ట్రేడ్,కల్గిన అలాట్మెంట్ కాపీ తో పాటు,అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు ఒక జీరాక్స్ సెట్ తో రాగలరని, ఇట్టి,అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సుజయ్ కుమార్,ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రభుత్వ ఐటిఐ వారు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించండి

టీపీసీసీ సెక్రటరీ తంగెల్లపల్లి రవికుమార్

భువనగిరి,మే 17(ప్రజాజ్యోతి):
ఖమ్మం నల్లగొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటి తో గెలిపించాలని టీపీసీసీ సెక్రెటరీ తంగెల్లపల్లి రవికుమార్ ప్రయివేట్ కళాశాల, పాఠశాలల

అధ్యాపకులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో విద్యార్థులను, సామాన్య ప్రజలను ఆర్థికంగా, ఇతర విధాలుగా ఆదుకునే నాయకుడు ప్రభుత్వం తో మాట్లాడి ప్రభుత్వ ఉద్యోగాలు విడుదల చేయిస్తాడని అన్నారు పట్టభద్రుల సమస్యలు తీరాలంటే,విద్యార్థులు ప్రభుత్వ ప్రయివేట్ సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులు, చదువుకున్న మేధావులు, పట్టభద్రులు అందరు కలిసి భారీ మెజారిటీతో తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎడమ ప్రవీణ్, గుమిడెల్లి రమేష్ సలావొద్దీన్, ఎండీ అతహర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయింది...

- రైతుల వడ్లు కొనుగోలు చేయకుండా అన్యాయం చేస్తున్న ప్రభుత్వం
- రైతులకు రుణమాఫీ చేయాలి వడ్లు కొనుగోలు చేసి 500 రూపాయలు బోనస్ గా ఇవ్వాలి
- పది రోజులుగా వర్షంలోనే రైతుల వడ్లు తడిసి ముద్దవుతున్నాయి
- బి ఆర్ ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి

మనోహరాబాద్, మే 17 (ప్రజా జ్యోతి)
ఉమ్మడి మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గమైన మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి వద్ద శుక్రవారం రైతుల కు మద్దతుగా రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమం తెలిపారు.వడ్లు ప్రభుత్వం కొనుగోలు చేయాలని. మాజీ రాష్ట్ర ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు మద్దతుగా నిరసన తెలుపుతూ వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు 500 రూపాయలు బోనస్ వెంటనే ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. మాజీ రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మాట్లాడుతూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పది రోజులుగా కురుస్తున్నా వర్షానికి రైతుల వడ్లు తడిసి ముద్ద అవుతుంటే ప్రభుత్వానికి కళ్ళు కనబడడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఆరుకాలం పండించిన పంటను అకాల వర్షాలకు రైతులు నష్టపోతున్నారని ఐకెపి

సెంటర్ల ద్వారా వడ్లు కొనుగోలు చేయకపోవడంతో ఆరబోసిన వడ్లు తడిసి ముద్ద అవుతున్నాయి. అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి ఐదు నెలలవుతున్న. రైతులకు రుణమాఫీ రైతు భరోసా పేదింటి బిడ్డలకు బంగారు కానుక ఇస్తామని చెప్పి ప్రజల ను మోసం చేసింది. మాజీ రాష్ట్ర ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి వాక్యానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో కనీసం మద్దతు ధర ఇచ్చి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యమును వర్షానికి తడవకుండా లారీలలో గోదాములకు తరలించాలి.రైతుల పట్ల వివక్ష చూపిస్తున్నారని వంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వ హాయంలో రైతే రాజ్యం అన్న విధంగా పరిపాలన చేశామని అన్నారు. రైతులకు రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు అందించిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. వెంటనే రైతులకు వడ్లు కొనుగోలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా రైతు వ్యతిరేక నిరసనలు తప్పవని ఆయన హెచ్చరించారు. 6

గ్యారంటీ ల పేరుతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని రైతులకు అది చేస్తాం ఇది చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏమి చేయలేక పోతుందని ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని మాజీ రాష్ట్ర ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ పురం నవనీత రవి, ఎంపీటీసీ లతా వెంకటేష్ గౌడ్, సతీష్ చారి, నాయకుల బిక్షపతి, మాజీ ఉప సర్పంచ్లు రేణు కుమార్, నూకల వెంకటేష్ యాదవ్, కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, లక్ష్మణ్ యాదవ్,ఆయా గ్రామాల నుంచి రైతులునాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి

ఖమ్మం ప్రతినిధి మే 17 ప్రజా జ్యోతి.
ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి

చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఖమ్మం నూతన కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌళిక సదుపాయ పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌళిక వసతుల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాలలను పునః ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని, ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు పెయింటింగ్ వేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన చోట పెయింటింగ్ పనులు సైతం చేపట్టాలని, మంజూరు చేసి ఇప్పటి వరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్టలు చేరాయని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్టలు చేరతాయని సిఎస్ తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలు కుట్టే ఆర్డర్ అందించాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారం లు అందించే విధంగా సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు.

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం



లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః: ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. డిసెంబర్ 8న ప్రజావాణి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించామని, ఎన్నికల నేపథ్యంలో జూన్ 7 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా సత్వరమే కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కనీస మౌళిక సదుపాయాలైన టాయిలెట్లు, త్రాగు నీరు, చిన్న చిన్న రిపేర్ల పనులు పూర్తి చేస్తున్నామని, చేసిన పనులను నమోదు చేసి సకాలంలో బిల్లులు చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. 753 పాఠశాలల్లో పనులు చేపట్టగా, 701 పాఠశాలల్లో విద్యుద్దీకరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. 217 పాఠశాలల్లో ప్రతిపాదిత పనులన్ని పూర్తి అయ్యాయని, మిగతా చోట్ల పనులు పురోగతి లో ఉన్నాయని తెలిపారు. మంజూరైన రూ. 21 కోట్లలో, ఇప్పటికి రూ. 5.18 కోట్లు ఖర్చుచేసినట్లు ఆయన అన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం లోగా పనులన్నీ పూర్తి అవుతాయని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, సకాలంలో రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నామని తెలిపారు. సీఎంఆర్ రైస్ మిల్లింగ్ ప్రక్రియ జరుగుతుందని, త్వరితగతిన డెలీవరీ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి, డిఇఓ సోమశేఖరశర్మ, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, ఎస్ఇలు చంద్రమౌళి, శ్యామ్ ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అమేఠీ నుంచే రాజకీయ ఓనమాలు

మొదటిపేజీ తరువాయి..

నేర్పారని చెప్పారు. తాను తొలిసారి అమేఠికి వచ్చిన సమయంలో అప్పుడు రోడ్లు కానీ, అభివృద్ధి కానీ లేదన్నారు. తన తండ్రికి, అమేఠీ ప్రజలకు మధ్య ఉన్న ప్రేమానుబంధానికి తానే సాక్షినని చెప్పారు. తాను కూడా ఇదే తరహా రాజకీయాలను పాటిస్తున్నానని తెలిపారు. తాను రాయబరేలి నుంచి పోటీ చేస్తున్నప్పటికీ అమేఠీతో మొదట్నించీ తనకున్న అనుబంధం చెక్కుచెదరదని, ఎప్పటికీ అమేఠీ ప్రజల వెన్నంటి ఉంటానని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికలు చాలా కీలకమని రాహుల్ తెలిపారు. ఒక రాజకీయ పార్టీ, ఆ పార్టీ నేతలు రాజ్యాంగాన్ని తిరగరాస్తామని, రాజ్యాంగాన్ని బుట్టదాఖలా చేస్తామని తొలిసారి చాలా స్పష్టంగా చెబుతున్నారని పరోక్షంగా బీజేపీని ఉద్దేశించి విమర్శించారు. రాజ్యాంగాన్ని చెరిపేద్దామా? రాజ్యాంగాన్ని తుడిచిపెట్టే శక్తి ఈ ప్రపంచంలో ఎవరికైనా ఉందా? అని ప్రజలను ఉద్దేశించి రాహుల్ ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని ప్రజలే పరిరక్షించుకోవాలని, రాజ్యాంగమే ప్రజా వాణి, ప్రజా భవిష్యత్తు అని స్పష్టం చేశారు. ఈ దేశంలో పేద ప్రజలకు ఏది చేసినా, రైతులకు సహాయపడినా, హరిత విప్లవం తెచ్చినా రాజ్యాంగంతోనే సాధించామని చెప్పారు. రాజ్యాంగానికి చరమగీతం పాడాలని నరేంద్ర మోదీ కోరుకుంటున్నారని, రాజ్యాంగం కనుమరుగైతే ఇక ప్రభుత్వ రంగమనేదే ఉండదని, ఉద్యోగాలు ఉండవని, ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుకుందని, రిజర్వేషన్లకు స్వస్తి పలుకుతారని, ప్రజల హక్కులు ఒక్కొక్కటి ఊడలాక్కుంటారని రాహుల్ హెచ్చరించారు. కేవలం ఎంపిక చేసిన 22-25 మంది కుబేరుల కోసం రైతులు, కార్మికులు, యువత, తల్లులు, సోదరీమణుల హక్కులను హరిస్తారని ఆరోపించారు.లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 140 సీట్లు

సాధించడం కూడా కష్టమేనని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ అన్నారు. నాలుగు విడతల ఎన్నికలు పూర్తయ్యే సరికే బీజేపీ ఓటమిదశకు చేరుకుందన్నారు. వారి రథం మునకలేస్తోందని, 400 సీట్లు తమ లక్ష్యమని నినాదాలిచ్చినా ప్రజలు 140 సీట్లకే పరిమితం చేయనున్నారని చెప్పారు. రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను మార్చాలనుకుంటున్న వారిని ప్రజలే మార్చాలనుకుంటున్నారని అన్నారు. అమేఠీలో కాంగ్రెస్ అభ్యర్థిగా గాంధీ కుటుంబం విధేయుడుగా పేరున్న కిషోరి లాల్ శర్మ పోటీ చేస్తుండగా, బీజేపీ అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, బీఎస్‌పీ అభ్యర్థిగా నాన్హే సింగ్ చౌహాన్ పోటీ పడుతున్నారు.తనను గతంలో ఆదరించినట్లుగానే తన తనయుడు రాహుల్‌ను కూడా రాయబరేలి ప్రజలు ఆదరించాలని, అతను మీ వెన్నంటి ఉంటాడని రాయబరేలి ప్రజలకు ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీకీలక అభ్యర్థన చేశారు. నియోజకవర్గం ప్రజలు తనను ఆదరించినట్టే తన కుమారుడు రాహుల్ గాంధీని కూడా అక్కున చేర్చుకోవాలని కోరారు. ప్రజల ఆశలను రాహుల్ ఏమాత్రం వమ్ము చేయరని అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలిసారి సోనియాగాంధీ రాయబరేలిలో శుక్రవారంనాడు ప్రసంగించారు. సోనియాగాంధీతో పాటు ఆయన కుమారుడు, రాయబరేలి కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియాంకగాంధీ కూడా ఈ బహిరంగ సభలో పాల్గొన్నారు.చాలా కాలం తర్వాత మీ మధ్యకు రాగలిగినందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఎంపీగా మీకు సేవలందించే అవకాశం నాకు కలిగించారు. నా జీవితంలో ఎప్పటికీ దీన్ని మరిచిపోలేను. గత వందేళ్లుగా ఈ గడ్డతో మా కుటుంబ అనుబంధం వేళ్లూనుకుని ఉంది. ఈ అనుబంధం గంగాజలంలా స్వచ్ఛమైనది. అవధ్, రాయబరేలిలో రైతుల ఆందోళనతో ఈ అనుబంధం మొదలైందని సోనియాగాంధీ పేర్కొన్నారు. రాయబరేలి ప్రజలు, మాజీ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ ద్వారా తాను నేర్చుకున్న పాఠాలే తన పిల్లలైన రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీకి నేర్పానని చెప్పారు. రాయబరేలి ప్రజలకు ఇందిరాగాంధీ హృదయంలో ప్రత్యేక స్థానం ఉండేదని, ఆమె పనితీరును తాను చాలా దగ్గర నుంచి పరిశీలించానని, ఇక్కడి ప్రజలంటే ఆమెకు ఎనలేని అభిమానం ఉండేదన్నారు. ఇందిరాంగాంధీ నుంచి నేర్చుకున్న పాఠాలనే తాను తన పిల్లలకు చెప్పానని తెలిపారు. అందరినీ గౌరవించడం, బలహీనులను పరిరక్షించడం, ప్రజల హక్కులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి పోరాడటం, ఎలాంటి భయాలకు తావీయకుండటం వంటి పాఠాలు వారికి నేర్పానని చెప్పారు. రాయబరేలి ప్రజల ప్రేమ కారణంగా తనకు ఒంటరిగా ఉన్నాననే భావన ఎప్పుడూ కలగలేదని సోనియాగాంధీ అన్నారు. 'ఈరోజు నా కుమారుడిని మీ చేతుల్లో పెడుతున్నాను. అతన్ని ఆదరించండి. నన్ను ఎలా ఆదరించాలో నా కుమారుడిని కూడా గుండెల్లో పెట్టుకోండి. రాహుల్ మీ ఆశలను వమ్ము చేయడు' అంటూ సోనియాగాంధీ భావోద్వేగానికి గురయ్యారు. రాహుల్ గాంధీ ప్రస్తుతం పోటీ చేస్తున్న రాయబరేలి నియోజకవర్గానికి సోనియాగాంధీ 2004 నుంచి వరుసగా నాలుగు సార్లు ప్రాతినిధ్యం వహించారు. ఈసారి ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఆమె రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఐదో విడత ఎన్నికల్లో భాగంగా మే 20న రాయబరేలిలో పోలింగ్ జరుగనుంది.

ఈ లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' బ్లాక్ అత్యధిక స్థానాలను సొంతం చేసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 'మేము రాయబరేలి, అమేఠీ రెండు స్థానాల్లో గెలుస్తాము. మీరు ఎక్కడికెళ్లినా ప్రజల మూడ్‌ని గమనిస్తే.. 'ఇండియా' బ్లాక్‌కి అనుకూలంగా ఉంది.' అని ఆయన అన్నారు. బిజెపి 150 సీట్లకు మించి గెలవదని రాహుల్ అనడాన్ని మీడియా ప్రతినిధులు వేణుగోపాల్‌ని ప్రశ్నించగా.. 'రాహుల్ దేశవ్యాప్తంగా పర్యటించారు. ఆయనకు ప్రజల పల్స్ తెలుసు. అందుకే బిజెపికి అంతకన్నా ఎక్కువ సీట్లు రావు అని రాహుల్ అంచనా.' అని ఆయన అన్నారు. ÷ూగా, అమేఠీ నుంచి ఇండియా బ్లాక్ అభ్యర్థి కె.ఎల్ శర్మ పోటీ చేస్తున్నారు. ఆయన విజయాన్ని కాంక్షిస్తూ.. సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ప్రచార ర్యాలీ నిర్వహించారు.

కవితపై రాజకీయ దురుద్దేశ్యంతా కేసులు

మొదటిపేజీ తరువాయి..

అర్థం అవుతుంది. రాత్రికి రాత్రి జడ్జిని మార్చారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడానికి ఆ ప్రభుత్వాలు పాలసీలు రూపొందిస్తారు, అందులో ఉన్నవాళ్ళందరిని దోషులుగా చేరుస్తామంటే ఎలా?. రైతు చట్టాలు సహా అనేక పాలసీలు మోడీ తీసుకొచ్చారు. అవి ఎవరి ప్రయోజనాలకోసం తీసుకొచ్చారని అన్నారు. కవిత దగ్గర నుంచి ఒక్క రూపాయి డబ్బు దొరక్కుండా పీఎంఎల్ఏ ఎలా వర్తిస్తుందని ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. లంచం డిమాండ్ చేసినట్లు ఆధారాలు లేవని... అవినీతి నిరోధక చట్టం ప్రకారం సీబీఐ ఎలా అరెస్ట్ చేస్తారని నిలదీశారు. వాళ్ళ పేర్లు, వీళ్లా పేర్లు చెప్పండి అంటూ కవితపై అధికారులు ఒత్తిడి తెస్తున్నట్లుగా కవిత చెప్పారు. ఈడీ దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బీజేపీ లో చేరినవారిపై ఒకలా, చేరనివారిపై మరోలా సెలెక్టీవ్ గా ఈడీ వ్యవహరిస్తోంది. విపక్షాల గొంతు నొక్కేందుకు సీబీఐ, ఈడీ ని బీజేపీ వాడుకుంటుంది. బాల్క సుమన్ మాట్లాడుతూ... 'కవిత మానసికంగా బలంగా ఉన్నారు. విపక్ష నాయకులను అణిచివేయలనే అన్యాయంగా కవితను ఈకేసులో ఇరికించారు. న్యాయస్థానలపై నమ్మకం ఉంది, న్యాయం జరుగుతుందనే ఆశాభావంతో ఉన్నారు. బీజేపీకి ఎవరు ఎదురు ఉ

ండకూడదనే ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేసింది. ఢిల్లీ లిక్కర్ కేసు కేసే కాదు, అదొక పాలసీ... దాన్ని బూచిగా చూపించి తెలంగాణలో బీఆరెస్, ఢిల్లీలో ఆప్ పార్టీని దెబ్బతీసే కుట్ర. లిక్కర్ పాలసీతో ఢిల్లీ ప్రభుత్వానికి లాభమే జరిగింది. బీజేపీ వంటకాన్ని వండి....సీబీఐ, ఈడీని ఆప్, బిఆరెస్ మీదకి వదిలింది. ఇలాంటి కేసులతో మమ్మల్ని భయభ్రాంతులకు గురి అవుతామనే భ్రమలో బీజేపీ నేతలు ఉన్నారు, కానీ భయపడే ప్రసక్తే లేదు. దేశంలో పాసిస్ట్ పాలన నడుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘోరంగా దెబ్బతిన్నది. బీజేపీ 220 సీట్లు దాటదు. వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే. ప్రతిపక్షాల నేతలను జైల్లో పెట్టి ప్రజాతీర్పును వారికి అనుకూలంగా మార్చుకున